ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
4-12-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 304, పేజీలు : 10+2 వెల : 6.50

**12 రాష్ట్రాల్లో బిజెపి, మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్** 5లో

**సిఎం పదవికి అశోక్ గెహ్లాట్ రాజీనామా**

# తెలంగాణ 'హస్త'గతం



ఆదివారం ర్యాలీగా గాంధీభవన్‌కు వస్తున్న తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి

## 64 సీట్లతో అధికారంలోకి కాంగ్రెస్

## బిఆర్ఎస్ 39 స్థానాలకే పరిమితం

## బిజెపి-8, ఎంఐఎం-7, సిపిఐ-1

### పిసిసి చీఫ్ రేవంత్ కొడంగల్‌లో భారీ ఆధిక్యతతో విజయం

### భట్టి విక్రమార్క, ఉత్తమ్, కోమటిరెడ్డి సోదరులు, సీతక్క, మరికొందరు సీనియర్ నేతలు గెలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 3:** తెలంగాణ గడ్డపై కాంగ్రెస్ పతాకం తొలిసారి రెపరెపలాడింది. ఉద్యమ పార్టీ బిఆర్ఎస్‌ను ఓడించి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ మెరుపు వ్యూహంతో ఇక్కడ అధికారాన్ని హస్తగతం చేసుకుంది. 119 స్థానాల్లో (సర్కార్ ఏర్పాటుకు 60 సీట్లు అవసరం)64 సీట్లు సాధించి మ్యాజిక్ ఫిగర్‌ను దాటింది. ఇప్పటి వరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ 39 స్థానాలను సాధించింది. బిజెపి 8స్థానాలను సాధించి సామర్థ్యాన్ని నిరూపించుకుంది. ఎంఐఎం ఎప్పటిలానే 7 స్థానాలు సాధించింది. చాలా రోజుల తర్వాత కమ్యూనిస్టు పార్టీ అసెంబ్లీలో అడుగు పెట్టనుంది. ఈసారి కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న ఒక్క స్థానంలో సిపిఐ గెలుపు సాధించింది. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి 32,532 మెజారిటీతో గెలిచారు. సిఎల్పీ నేత భట్టి విక్రమార్క 35 వేల 452పైగా మెజారిటీతో గెలిచారు. కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి 54వేల 332మెజారిటీతో గెలిపారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు 31వేల 380 మెజారిటీతో గెలిచారు. సీతక్క 33వేల 700 మెజారిటీతో గెలిచారు.తెలంగాణ 'హస్త' గతమైంది. తెలంగాణలో ప్రజల నాడిని తెలుసుకోవడంలో కాంగ్రెస్ విజయవంతమైంది. గతంలో ప్రభుత్వం ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు,దళితులకు మూడెకరాల భూమి వంటి కీలక హామీల అమలుపై ప్రజలు పెదవి విరుస్తున్న సమయంలో హస్తం పార్టీ సరికొత్త వాగ్దానాలతో ప్రజల ముందుకు వచ్చింది. ఈ విషయంలో కర్ణాటకంలో విజయవంతమైన ఫార్ములానేతెలంగాణలో పునరావృతం చేసింది. అన్ని వర్గాలను ఆకట్టుకునేలా ≫2

**గవర్నర్‌కు రాజీనామా లేఖ పంపిన కెసిఆర్** 2లో



తుఫాన్ ప్రభావంతో సముద్రం తీరంలో ఈదురుగాలులతో కల్లోలదృశ్యం

## బలపడుతున్న మిచౌంగ్ తుపాను

### అధికారులు అప్రమత్తం

### మచిలీపట్నం వద్ద తుపాను తీరందాటే అవకాశం

### 144 రైళ్లు నాలుగు రోజులు రద్దు

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్రవాయుగుండం ఆదివారానికి తుఫాన్(మిచౌంగ్)గా బలపడుతుందని వాతావరణశాఖ స్పష్టం చేసింది.ఇది ప్రస్తుతం పశ్చిమ వాయవ్యదిశగా గంటకు 17 కిలో మీటర్ల వేగంతో కదులుతుంది. వాయుగండం తుఫానుగా మారాక పశ్చిమ మధ్య బంగాళా ఖాతంలో మరింత శక్తిని పుంజుకునే అవకాశముంది.ఈ తుఫాను పుదుచ్చేరికి 440 కిలో మీటర్లు, చెన్నయికి 420 కిలో మీటర్లు, నెల్లూరుకు 520 కిలో మీటర్లు,బాపట్లకు 620 కిలో మీటర్లు,మచిలీ పట్టణానికి 620 కిలో మీటర్లు దూరంలో కేంద్రీకృతమై ఉంది.ఈ రోజు రాత్రికి తుఫాను మారే అవకాశాలు బలీయంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తెలిపింది.4వ తేదికి అంటే సోమవారానికి ఇది దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు తీర ప్రాంతాలకు విస్తరించనుంది. తరువాత దక్షిణాంధ్ర తీర ప్రాంతానికి సమాంతరంగా ప్రయాణిస్తూ మంగళవారం ఉదయం బాపట్ల- మచిలీపట్టణం మధ్య తీరం దాటేందుకు అవకాశాలు ఉన్నట్లు వాతావరణశాఖ ఇప్పటి పరిస్థితిని బట్టి ≫2

## సర్కారీ బడుల్లో చదువుతోపాటు పౌష్టికాహారం



### ప్రత్యేక యాప్ ద్వారా టీచర్లకు పునశ్చరణ సదుపాయం

### ప్రమాణాలతో కూడిన విద్య ప్రభుత్వ లక్ష్యం: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతోపాటు, పౌష్టికాహారం అందిస్తున్నామని సిఎం జగన్ పునరుద్ఘాటించారు. విద్యార్థి ఆరోగ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న అన్ని అంశాలపై క్షేత్రస్థాయి నుంచి కలెక్టర్లు వరకు పర్యవేక్షణ ఉండాలన్నారు. పూర్వప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీలతో సహా అన్ని స్థాయిల విద్యాసంస్థల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల పూర్తి దృష్టి పెట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విద్యార్థులకు ప్రమాణాలతో కూడిన విద్యతోపాటుగా నాణ్యమైన ఆహారాన్ని, ఆరోగ్యాన్ని అందించాలన్నది ప్రభుత్వం లక్ష్యమన్నారు. పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతోనే విద్యారంగంలో అనేక విప్లవాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చామని స్పష్టం చేసారు. ప్రభుత్వం తీసుకుని వస్తున్న ప్రతి సంస్కరణలోను ఉపాధ్యాయుల భాగస్వామ్యం తప్పని సరిగా ఉండాలన్నారు.ఆర్థిక కారణాల వలనే ఉన్నత విద్యను అందుకోలేక పోయాననే మాట ఏ విద్యార్థి నోట రాకూడదన్నారు. ఇంగ్లీషు మాధ్యమం అమలులోకి వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉపాధ్యాయులకు పునశ్చరణకు అవకాశం కల్పించామన్నారు.ఈ విధానం మంచి ఫలితాలను సాధించడం జరిగిందన్నారు. తద్వారా ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. బోధనాంశాలకు సంబంధించి ఉపాధ్యాయ విద్యార్థులు శిక్షణలో నూతనంశాలు ఉండాలన్నారు.ఈ సంస్థలకు అవసరమైన ప్రాథమిక వసతులను అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. టీచర్లకు జరుగుతున్న శిక్షణ తదితరంశాలపై తనకు వచ్చే సమావేశంలో నివేదికలు అందించాలన్నారు. విద్యాసంస్కరణలు, మౌలికంగా చేపడుతున్న మార్పులకు సంబంధించి ఉపాధ్యాయుల సూచనలు, సలహాలు అవసరమన్నారు. వారుఇచ్చే ప్రతి సలహా, సూచనలు, మార్గదర్శకాలను కీలకంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులతో నిత్యం ఇంటారాక్ట్ అయ్యేది ఉపాధ్యాయులన్నారు. వారికి అన్ని అంశాలపై అవగాహన ఉంటుందన్నారు,వారిని సమన్వయ పర్చుకుంటునే నూతన విద్యా విధానం అమలులో ముందుకు వెళ్ళాలన్నారు. స్కూళ్ళో సదుపాయాలపై ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే వెంటనే కాల్ చేసే విధంగా ఒక నెంబరు పెట్టాలన్నారు.

ప్రతి స్కూల్లో అందరికి కనిపించే విధంగా ఈ నెంబరును ప్రదర్శించాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. ప్రతి పాఠశాల్లోను అందరికి కన్పించే విధంగా నెంబరును పెట్టాలన్నారు.ఈ కాల్‌సెంటరును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తద్వారావచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అందుకు అనుగుణంగ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంగ్లీషు బోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకునే విధంగా ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేయాలన్నారు.ఇంగ్లీషు ఉచ్ఛారణ,భాష, వ్యాకరణాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.దీని కోసం పాఠ్య ప్రణాళికపై దృష్టి పెట్టాలన్నారు.

పిల్లలకు ఇది వరకే డిక్షనరీలు ఇచ్చామని,వాటిని వినియోగించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు విద్యార్థులతో మూడుఇంగ్లీషు పదాలపై అర్ధవంతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈపదాల ఉచ్ఛరణతోపాటుగా విద్యార్థులకు ఏయే సందర్భంలో వీటిని ఉపయోగించాలో, ఉపయోగించ ≫2

### ఉప్పాడ - కాకినాడ బీచ్ రోడ్డు రాకపోకలకు బ్రేక్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 3, ప్రభాతవార్త :** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను కారణంగా సముద్ర కెరటాలు ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. దీంతో మండలంలోని తీర ప్రాంతం, మత్స్యకారుల గృహాలు కోతకు గురవుతున్నాయి. ఉవ్వెత్తిన ఎగసిపడే అలల కారణంగా తీరంలో లభించే బంగారం కోసం మత్స్యకారులు వెతుకుతున్నారు. తుఫాను కారణంగా ఉప్పాడ-కాకినాడ బీచ్ రోడ్‌లో రాకపోకలను పోలీసులు నిలిపివేశారు.

## ఆహార ధాన్యాలకు గట్టి రక్షణ

### వ్యవసాయ ఉత్పత్తులను సురక్షిత ప్రదేశాల్లో నిల్వచేయండి

### తుపాను ప్రభావిత ప్రాంతాలపై సిఎం జగన్ సమీక్ష

**విజయవాడ,డిసెంబరు3, ప్రభాతవార్త ప్రతినిధి:** మిచౌంగ్ తుఫాను దృష్ట్యా ధాన్యంకు నష్టంలేకుండా,ఎక్కడికక్కడ ప్రత్యేక గిడ్డంగుల్లో, మిల్లుల్లో భద్ర పరిచే చర్యలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. బంగాళాఖాతంలో నెలకొన్న తీవ్రవాయుగుండం తుఫానుగా మారుతున్నట్లు వాతావరణశాఖ ఇచ్చిన సూచనలను అధికారులు సీరియస్ తీసుకోవాలన్నారు.ధాన్యంతో పాటు ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకొవాలన్నారు.తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో బాధిత ప్రజలను పునారావాస కేంద్రాలకు చేర్చాలన్నారు. అక్కడ వారికి ఆహరం, పాలు, వైద్యం అందుబాటులో ఉంచాలన్నారు.విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగితే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలన్నారు.తుఫాను సహాయక చర్యల విషయంలో అధికారులు పూర్తిస్థాయి అప్రమత్తంగాఉండాలని తుఫాను పరిస్థితులపై అధికారులనుంచి ఆదివారం వరుసగా రెండవ రోజున వర్చువల్ విధానంలో సమాచారం సిఎం జగన్ తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన తుఫాను సహాయక చర్యల్లో లోటుపాటులు ఉండకూడదన్నారు.తీర ప్రాంతాలతో పాటు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రకృతివిపత్తుల రక్షణ దళాలు, ఇతర సహాయక సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.ఈ నెల4వ తేదిన ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, మచిలీపట్టణం మధ్య తీరం దాటే అవకాశం మీచౌంగ్ తుఫానుకు ఉన్నట్లు,అది ఉత్తర దిశగా ప్రయాణించే అవకాశం ఉందని అధికారులు సిఎం జగన్‌కు సమాచారం అందించారు.

సహాయ పునరావాస కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభావిత జిల్లాల కలెక్టర్లు సర్వసన్నద్ధంగా ఉండాలన్నారు. కరెంటు, రవాణా వ్యవస్థలకు అంతరాయాలు ఏర్ప డితే వెంటనే వాటిని పునరుద్ధరించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు సరఫరా పరిస్థితులు, అంతరాయాలకు సంబంధించి రెడ్ అలెర్ట్ చేస్తున్నట్లు ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిఎం జగన్‌కు వివరించారు. తుఫాను ప్రభావం అధికంగా ఉన్న తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆరోగ్య శిబిరాలను కుడా ఏర్పాటుచేసుకోవాలన్నారు. సిఎం ఆదేశాల మేరకు 8 జిల్లాలకు ముందస్తుగా ప్రభుత్వం నిధులు విడుదల చేసింది.తిరుపతి జిల్లాకు రూ.రెండు కోట్లు,ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా, పశ్చిమగోదావరి,డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ,కాకినాడ జిల్లాలకు రూ.1కోటి చొప్పున నిధులు విడుదల చేసారు.ఇక తుఫాను ప్రభావిత అంశాలపై తనకు అప్డేట్ సమాచారం పంపించాలని అధికారులను ఆదేశించారు.

### తెలంగాణ డిజిపి అంజనీ కుమార్‌పై

## సస్పెన్షన్ వేటు

### అదనపు డిజిలు సంజయ్ జైన్, మహేష్ భగవత్‌లకు నోటీసులు, ఇన్‌ఛార్జి డిజిపిగా రవి గుప్తా

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన వేళ ఆదివారం నాడు పోలీసు శాఖకు ఎన్నికల కమిషన్ పెద్ద ఝులక్ ఇచ్చింది. ఎన్నికల కోడ్ అమల్లో వుండగా పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని ఆయన ఇంటికి వెళ్లి కలిసినందుకు డిజిపి అంజనీ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. డిజిపిపై సస్పెన్షన్ వెంటనే అమల్లోకి వస్తుందని ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం వెలువడిన ఈ ఆదేశాలు పోలీసు శాఖలో తీవ్ర కలకలం రేపాయి. ఓవైపు రాష్ట్రంలో కొత్త సర్కారు ఏర్పాటుకు సంబంధించి భద్రతాపరమైన ఏర్పాట్లలో డిజిపి అంజనీ కుమార్ ఆధ్వర్యంలో ఉన్నతాధికారులు నిమగ్న మై వున్న తరుణంలో ఎన్నికల కమిషన్ డిజిపిని సస్పెండ్ చేస్తూ జారీచేసిన ఆదేశాలు ఉన్నతాధికారులను షాక్‌కు గురిచేశాయి.

రాష్ట్ర చరిత్రలో ఎన్నికల సంఘం పోలీ సు శాఖకు బాస్‌గా వున్న డిజిపిని సస్పెండ్ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా డిజిపిని సస్పెండ్ చేసిన ఎన్నికల సంఘం ఇదే సమయంలో డిజిపితో పాటు రేవంత్ రెడ్డిని కలిసిన శాంతి భద్రతల అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్, సిఐడి చీఫ్ మహేష్ భగవత్‌లకు తాఖీదులు జారీ చేసింది. దీనిపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆదేశించింది.


రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు పలువురు పోలీసు అధికారులను ఎన్నికల సంఘం బదిలీ చేయడం, కొందరి ని సస్పెండ్ చేయడం తెలిసిందే. ఇక ఉన్న పళంగా విధుల నుంచి తప్పించిన వారిలో నాటి సిటీ కొత్వాల్ ఆనంద్ వున్నారు.

ఆయనతో పాటు పలు జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లువున్నారు. ఇలా బదిలీఅయినవారిలో ఆనంద్‌కు ఇప్పటి వరకు పోస్టింగ్ లభించలేదు. ఇక పోలింగ్‌కు ఒక్క రోజు ముందు హైదరాబాద్‌లోని సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు నాయక్‌తో పాటు చిక్కడ పల్లి ఎసిపి యాదగిరి, ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్‌లను ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడం సంచలనం రేపింది. ≫2

## మూడు రాష్ట్రాల్లో బిజెపి హవా

### ● ఎంపిలో పట్టు నిలుపుకున్న బిజెపి ● రాజస్థాన్, చత్తీస్‌గఢ్ కాషాయపూరితం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఐదురాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క మిజోరమ్ మినహాయించి నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఓట్లలెక్కింపులో కాషాయ పార్టీ తన పట్టును పెంచుకుంది. కాంగ్రెస్ పట్టులో ఉన్న రాజస్థాన్‌ను తిరిగి గెలుచుకోగలిగింది. అదేవిధంగా మధ్యభారత్‌లోని మధ్యప్రదేశ్‌లో ఐదో సారి ముఖ్యమంత్రిగా శివరాజ్‌సింగ్ చౌహాన్ పగ్గాలు చేపట్టనున్నారు. మొత్తం నాలుగు రాష్ట్రాల్లో ఒక్క తెలంగాణ మినహా మిగిలిన మూడు రాష్ట్రాల్లోను భారతీయ జనతాపార్టీ అభ్యర్థులే గెలుపొందారు. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో కాంగ్రెస్ పార్టీ ఓటమికి అంతర్గత కలహాలేనని స్పష్టంగా తెలుస్తోంది.రాజస్థాన్‌లోముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్‌కు సొంతపార్టీలోనే నిరసన సెగలు పెరిగాయి. డిప్యూటిగా పని చేసిన సచిన్‌పైలట్‌తో ఉన్న విభేదాలు ముదిరిపాకానపడటంతో అవికాస్తా ఎన్నికలపై ప్రభావంచూపించాయి. అదేవిధంగా ఛత్తీస్‌గఢ్‌లో సిఎం భూపేష్ భాగెల్ తనదైనశైలిలోనెట్టుకొచ్చారు. అక్కడకూడా తన డిప్యూటి సిఎం సింగ్‌దేవ్‌తో ఉన్న అంతర్గత విభేదాలు ఈ ఎన్నికల్లో బయటపడినట్లు తెలుస్తోంది. మొత్తం నాలుగు రాష్ట్రాల్లోను వచ్చిన ఎన్నికల ఫలితాలను చూస్తే తెలంగాణలో కాంగ్రెస్ తన జోరును చూపిస్తే, బిజెపి మాత్రం తన పట్టుకోసం విఫలయత్నంచేసింది. మధ్యప్రదేశ్‌లో మొత్తం 163 స్థానాలు బిజెపికిరాగా కాంగ్రెస్ పార్టీకి 66 వచ్చాయి. బిఎస్‌పికి అసలు లేనేలేవు. ఇతరులు ఒకస్థానంలో నిలిచారు. అలాగే రాజస్థాన్‌లో మొత్తం 199 స్థానాలకుగాను బిజెపికి 115 స్థానాలు లభించి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. కాంగ్రెస్ పార్టీకి 70స్థానాలు రాగా బిఎస్‌పికి రెండుస్థానాలు వచానచయి. ఇతరులు 12స్థానాల్లో గెలిచారు. ఇక ఛత్తీస్‌ఘర్‌లో మొత్తం 90స్థానాలకు జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీకి 54స్థానాలు దక్కాయి.కాంగ్రెస్‌పార్టీకి 35స్థానాలురాగా బిఎస్‌పి అభ్యర్థికూడా ఒకరు గెలిచారు. రాజస్థాన్‌లో ప్రభుత్వ వ్యతిరేకతకంటే ఎక్కువగా అంతర్గత కుమ్ములాటలే పార్టీకి చేటుతెచ్చాయి.



### వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోనూ కాంగ్రెస్ విజయం: గిడుగు

**విజయవాడ, డిసెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడంతో ఏపి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయవాడ ఆంధ్రరత్న భవన్లో సంబరాలు చేసుకున్నాయి. ఆదివారం ఏపిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు శ్రేణులు భారీ ఎత్తున విజయోత్స వాలు జరుపుకుని బాణాసంచాకాల్చారు. ఏఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కర్ణాటకలో ప్రదర్శించిన సమన్వయం సమైక్యతను తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆదర్శంగా తీసుకుని పార్టీ గెలుపుకు కృషి చేశారని వారిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో తాము ఏపిలో 2024 ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరపద్మశ్రీ, జంగా గౌతం, విజయవాడ పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహారావు, ఏపిసిసి నేత షేక్ కాజా మొహిదిన్, మహిళా నేత కుషిద, తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం సింహాచలంలో చంద్రబాబు

## దుష్టపాలన పోవాలి ధర్మరక్షణ జరగాలి

### అప్పన్న సన్నిధిలో చంద్రబాబు

**సింహాచలం, డిసెంబరు 3,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదివారం శ్రీ వరహలక్ష్మి నృసింహస్వామి వారిని సతీసమేతంగా దర్శించుకొన్నారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త ట్రస్టుబోర్డు చైర్మన్ పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఇఒ శ్రీనివాసమూర్తి స్వాగతం పలికారు. నాదస్వర వాయిద్యాలు ,వేదపండితులు మంత్రోచ్ఛరణల నడుమ ధ్వజస్తంభం నుంచి పూర్ణ కలశకు నమస్కారం చేసుకోని చంద్రబాబునాయుడు దంపతుల ఆలయంలో కి ప్రవేశించారు.కప్పస్థంబం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం అర్చకులు చంద్రబాబు దంపతుల పేరున అష్టోత్తర శతనామర్చన చేశారు. శిరస్సుకు పట్టు వస్త్రంతో పరివేష్టం చుట్టారు. గోదా దేవి సన్నిధిలోమంగళహరతలు ఇచ్చారు. అనంతరం పండితులు అర్చకులు వేదాశీ ≫2



తొలి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ జయంతి సందర్భంగా పాట్నాలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

# బలపడుతున్న మిచౌంగ్ తుపాను

అంచనా వేస్తోంది. తుఫాను మచిలీపట్నం సమీపంలో తీరం దాటేందుకు అవకాశం ఉన్నా, మళ్లీ సముద్రంలోనే దిశ మార్చుకునే అవకాశం లేకపోలేదని వాతావరణ శాఖ అనుమానిస్తుంది.తుఫాను ప్రభావంతో నేటి నుంచి నాలుగురోజుల పాటు కోస్తాంధ్ర,రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వివరించింది. గంటకు 75 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశాలు ఉన్నాయి.తుఫాను తీరాన్ని దాటే సమయంలో గంటకు 80-90,గరిష్టంగా 100కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తాయి.ఈ నెల ఆరవ తేదీ వరకు కోస్తాంధ్ర,రాయలసీమలో మోస్తరు వానలు కురిసే అవకాశాలున్నట్లు అధికారులు చెబుతున్నారు.ఇప్పటికే తిరుపతి,కోనసీమ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన వానలు కురుస్తున్నాయి.

తుపాను హెచ్చరిక నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ అప్రమత్తమైంది.విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో స్టేట్ ఎమర్జెన్సీ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసారు.తుపాను ప్రభావిత జిల్లా కలెక్టర్లు,ఆయా రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసారు.బాపట్ల జిల్లా నిజాంపట్నం హర్బర్‌లో 1వ నంబర్‌లో ప్రమాద హెచ్చరిక జారీ చేసినట్లు పోర్టు కన్జర్వేటర్ మోకా వెంకటరామారావు తెలిపారు. మిచౌంగ్ తుఫాను ప్రభావంతో కోస్తా ప్రాంతాల్లో ముప్పుపొంచి ఉండటంతో రైల్వే అధికారులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.రైల్వే కార్యకలాపాలు,ట్రాక్‌ల పటిష్టత,ప్రయాణికుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలను వేగవంతంగా చేయాలని డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్ అధికారులను ఆదేశించారు.ఆదివారం నుంచి ఈ నెల 6వ తేది వరకు ఏపి,తమిళనాడు రాష్ట్రాల మీదుగా నడిచే 144 ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేసారు.అన్ని ముఖ్యమైన రైల్వే స్టేషన్లు హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేసారు.



ఆదివారం కాంగ్రెస్ ఘనవిజయం సాధించడంతో హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌వద్ద పార్టీ కార్యకర్తల కోలాహలం

# పౌష్టికాహారం

కూడదో తెలపాలన్నారు. నూతన విద్యావిధానానికి అనుగుణంగా స్కూళ్ల మ్యాపింగ్ చేయాలన్నారు. మన రాష్ట్రంలో 1092 పాఠశాలలకు సిబిఎస్ఇ అఫిలియేషన్ ఇవ్వడం ఒక చరిత్రాత్మకంగా సిఎం జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు.టీచర్లకు శిక్షణ ఇస్తున్న డైట్ సంస్థల సమర్థత పెంచాలన్నారు. గోరుముద్ద (మధ్యాహ్న భోజనం) పథకంపై జిల్లా కలెక్టర్లు, విద్యాశాఖాధికారులు నిత్యపర్యవేక్షణ కలిగి ఉండాలన్నారు. అవసరమైతే వారు ఆయా పాఠశాలలకు ఆకస్మికంగా వెళ్లి విద్యార్థుల మధ్య కూర్చుని భోజనం చేయాలన్నారు..రాష్ట్రంలో నూతన విద్యావిధానం అమలు,ఆటిలెట్ ఫౌండేషనల్ స్కూళ్లు, ఫౌండేషన్ స్కూళ్లు,పా దేషనల్ ప్లస్ స్కూళ్లు, హైస్కూళ్లు, హైస్కూళ్ళ ప్లస్ తదితర పాఠశాలలపై సిఎం జగన్ బుధవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడంతో పాటుగా,పేద విద్యార్థుల్ని సృజనాత్మక, నైపుణ్యాభివృద్ధి రంగంలో రాణించే దిశగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.పూర్వ ప్రాథమిక విద్యాలయం నుంచే చిన్నారులు నేటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా విజ్ఞానాన్ని కలిగించే దిశలో తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.

విద్యార్థుల సంఖ్యకు తగినట్లుగా ఉపాధ్యాయులను నియమించడం జరుగుతున్నారు.నూతన విద్యావిధానాన్ని రాష్ట్రంలో మూడు దశలుగా అమలు చేస్తామన్నారు.ఇందుకు2022-23,2023-24 విద్యాసంవత్సరాలను ప్రామాణికంగా తీసుకుని పూర్తి స్థాయిలో నూతన విద్యావిధానాన్ని అమలు చేస్తామన్నారు.మొత్తంగా నూతన విద్యావిధానంలో విద్యాసంస్థల విలీనం ప్రక్రియలో 9.5లక్షల మంది విద్యార్థులకు నూతన విద్యావిధాన ప్రయోజనం నడుస్తున్న విద్యాసంవత్సరంలోనే అందుబాటులోకి వచ్చిందన్నారు.

# ధర్మరక్షణ జరగాలి

ర్యాదం చేసి స్వామివారిని చిత్రపటం ,ప్రసాదాలను అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లడుతూ ముందుగా వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని,శనివారము దుర్గమ్మను దర్శించుకోని ధర్మసంస్థాపన, న్యాయ పరిరక్షణ జరగాలి. అమ్మ వారిని కోరుకున్నాను అని, ఆదివారము వరహలక్ష్మినృసింహ స్వామివారిని దర్శించుకుని దృష్టపాలన పోవాలి అని, ప్రజలు ఇబ్బందులు తొలగాలి అని, ప్రజాసేవ చేయడానికి నాకు శక్తి ఇవ్వమని కోరుకున్నారు అని అన్నారు. చంద్రబాబునాయుడు వెంట ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మాజి మంత్రి అయ్యన్నపాత్రుడు ,శైలజానాధ్ ,కళావెంకటరావు, పతివాడ. నారాయణస్వామి, బండారు.సత్యనారాయణ, ప్రదిప్ చంద్రదేవ్, 98వార్డు కార్పోరేటర్ పి.వి. నరసింహం, విశాఖపార్లమెంటరి ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, కోరాడ. రాజుబాబు, స్థానిక నాయకులు తదతరులు పాల్గొన్నారు.

# తెలంగాణ 'హస్త'గతం

ఇచ్చిన ఆరు వాగ్దానాలను అమలు చేస్తామని ప్రజలను మెప్పించడంలో విజయం సాధించింది. వీటిల్లో మహిళలకు ప్రతినెలా 2.500... రూ.500కే వంట గ్యాస్... ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం ముఖ్యమైనవి. రైతు భరోసా పెంపుతో పాటు... కౌలు రైతులకు భూమిలేని నిరుపేదలకు రూ.12వేలు ప్రకటించారు. గతంలో తమకు రైతు బంధు అందేది కాదని అసంతృప్తితో ఉన్న ఈ వర్గాలను కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఆకట్టుకుంది.దీనికి తోడు ఏకరాలంలో రూ.2లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని కీలక హామీ ఇచ్చింది. ఇక చేయూత పింఛన్లు రూ.4000కు పెంపు, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10లక్షల వైద్యం, గృహజ్యోతితో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రూ.5లక్షల విలువైన విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూళ్ల ఏర్పాటు వంటివి యువత నుంచి సాధారణ ప్రజల వరకూ వలువైనవి ఆకట్టుకున్నాయి.

తెలంగాణ ఉద్యమానికి మూలం నీళ్లు, నిధులు, నియామకాలు, ఎంతో ప్రాముఖ్యం ఉన్న నియామకాల అంశంలో బిఆర్ఎస్ ప్రభుత్వం భారీ విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తాయి. తాము అధికారంలోకి వచ్చాక ఏడాదిలో రెండు లక్షల పోస్టుల భర్తీ చేస్తామని... గ్రూప్ 1,2,3,4 నియామక ప్రక్రియ వివరాలను తేదీలతో సహా ప్రకటించింది. అభ్యర్థుల ఎంపికలోనే సగం విజయం దాగి ఉంటుంది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ మరిస్తే... కాంగ్రెస్ మాత్రం తూ.చ. తప్పకుండా పాటించింది. తెలంగాణలో పలువురు బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత ఉందని సర్వేలు ఘోషిస్తున్నాయి. కానీ, వీరిని తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తే అంతర్గత కుమ్ములాటలకు బీజం పడుతుందని ఆ పార్టీ అధినాయకత్వం భావించింది. ఈ వ్యతిరేకతను కేసీఆర్ పరిష్కా అధిగమిస్తుందనుకొంది. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందుగానే దాదాపు 115 మంది సిట్టింగ్‌లకు టికెట్లను ఖరారు చేశారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం అభ్యర్థుల ఎంపికలో చాలా జాగ్రత్తలు తీసుకొంది. అన్ని రకాల సర్వేలు పరిగణలోకి తీసుకొని... పలు దశల్లో అభ్యర్థుల పేర్లను వడగొట్టి ఢిల్లీలో తుది జాబితాను ఖరారు చేయడం ఇప్పుడు ఫలితాన్ని ఇచ్చింది. రేవంత్‌రెడ్డి సహా ఎవరూ తామే ముఖ్యమంత్రి అభ్యర్థి అని చెప్పి వివాదాలకు కారణం కాలేదు. పద్ధతి ప్రకారమే నాయకుడి ఎంపిక ఉంటుందని సీనియర్లతో కూడా చెప్పించగలిగారు. ఈ పరిణామం పార్టీ ఐకమత్యాన్ని బలంగా తెలియజేసింది. ఈ క్రమంలోనే బిఆర్ఎస్‌కు బలమైన ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్‌ని ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో రేవంత్‌రెడ్డి విజయం సాధించారనే చెప్పాలి. ఇది తాడే పేడో తేల్చుకోవాల్సిన సమయమని.. సర్వశక్తులు ఒడ్డి పోరాడాలని పార్టీ నాయకులు కార్యకర్తలకు సమాయత్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అడిగి... ఒప్పించగలిగారు. మొత్తంగా ఈసారి అసెంబ్లీలోకి కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం,సిపిఐ(ఐదు)పార్టీలు అడుగు పెట్టనున్నాయి.

# గవర్నర్‌కు రాజీనామా సమర్పించిన కెసిఆర్

## కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఆపధర్మ సిఎంగా కొనసాగాలని సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, డిసెంబర్3:** తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్‌కు అవసరమైన మేజిక్ ఫిగర్‌ను సాధించడంతో మూడోసారి అధికారంలోకి రావాలన్న బిఆర్ఎస్ ఆశలు ఆవిరైపోయాయి. మంత్రులు కూడా బిఆర్ఎస్ ఓటమిని అంగీకరించారు. మరో వైపు ఎన్నికల్లో ఓటమి నేపథ్యంలో ముఖ్యమంత్రి పదవికి కెసిఆర్ రాజీనామా చేశారు. దీనికి సంబంధించి తన రాజీనామా లేఖను తన ఓఎస్‌తో లేఖను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు పంపినట్లు సమాచారం.

ఆ తర్వాత ఆ సొంతవాహనంలో ఫామ్ హౌజ్‌కు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. కెసిఆర్ రాజీనామాను గవర్నర్ ఆమోదించినప్పటికీ కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఆపధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆమె సూచించినట్లు సమాచారం.

# సస్పెన్షన్ వేటు

**ఇంఛార్జ్ డిజిగా రవి గుప్తా బాధ్యతల స్వీకరణ**

ఐదిలావుండగా రాష్ట్ర ఇంఛార్జి డిజిపిగా విజిలెన్స్, ఎసిబి విభాగాల డిజిగా ఉన్న రవి గుప్తా ఆదివారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు డిజిపిగా ఉన్న అంజనీ కుమార్‌ను ఎన్నికల ప్రధాన కమిషనర్ వికాస్ రాజ్ సస్పెండ్ చేయడం తెలిసిందే. ఆదివారం సాయంత్రం డిజిపిగా ఉన్న అంజని కుమార్‌ను ఎన్నికల ప్రధాన కమిషనర్ సస్పెండ్ చేయడం సంచలనంరేపిగా ఆయన స్థానంలో సీనియర్లుగా వున్న వారి పేర్లను సూచించాలని ఎన్నికలసంఘం రాష్ట్ర సర్కారును కోరింది. ఎన్నిక ల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర సర్కా రు 1990 బ్యాచ్‌కుచెందిన విజిలెన్స్, ఎసిబి విభాగాల డిజి రవి గుప్తా, 1991 బ్యాచ్‌కు చెందిన పోలీసు హౌసింగ్ బోర్డు ఎండి రాజీవ్ రతన్, 1992 బ్యాచ్‌కు చెందిన హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్‌ల పేర్లను సూచిస్తూ ఎన్నికల సంఘానికి సిఫార్సు చేసింది. వీరిలో అందరికంటే సీనియర్‌గా వున్న రవిగుప్తాను నియమించాలని ఎన్నికల సంఘం సూచించడంతో ఆ మేరకు చీఫ్ సెక్రెటరీ శాంతికుమారి వెంటనే ఆదేశాలుజారీచేశారు. ఇంఛార్జ్ డిజిపి నియమిస్తూ ప్రభుత్వంనుంచి ఆదేశాలురాగానే రవిగుప్తా డిజిపి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర సర్కారు కొత్త డిజిపిని ఎంపిక చేసే వరకు రవి గుప్తా ఇంఛార్జి డిజిపిగా వుంటారు.

# 20 యేళ్ల క్రితం కూడా ఇదే జరిగింది : జైరాం రమేష్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన కాంగ్రెస్ పార్టీ 20 యేళ్ల క్రితం కూడా ఇదే జరిగిందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ గుర్తుచేసు కున్నారు. అప్పట్లో కేవలం ఢిల్లీలో మాత్రమే గెలిచామని తెలిపారు. కానీ కొన్ని నెలల్లో జరిగిన 2004 లోక్‌సభ ఎన్నికల్లో అతిపెద్ద పార్టీగా నిలిచి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని పేర్కొ న్నారు. ఈసారి కూడా అదే జరుగుతుందని ధీమా వ్యక్తంచేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు దృఢ సంకల్పంతో సన్నద్ధమవుతామని తెలిపారు. ఫలితాలు లోక్‌సభ ఎన్నికలపై ఉండబోవనే అభిప్రాయం కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:03/12/23

DAY - SINGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 592264
2nd Prize Rs.7000/- 61372
3rd Prize Rs.3500/-
11013 12534 15194 16991 38488
48032 64810 65059 67230 86585
4th Prize Rs.200/-
0218 2838 4345 4369 6709 7512 7703
8039 9160 9237
5th Prize Rs.100/-
1008 3487 4363 4822 4973 5186 5402
6046 6519 8806
6th Prize Rs.50/-
0062 1266 2936 4696 6008 6988 8928
0302 1697 3320 4733 6019 7036 9155
0484 1866 3432 4781 6067 7395 9361
0576 1918 3536 4905 6101 7481 9546
0620 1959 3564 5049 6108 7719 9547
0640 1992 3582 5110 6146 7773 9656
0687 2081 3606 5115 6355 7782 9769
0690 2170 3833 5480 6451 8037 9842
0854 2274 4065 5646 6550 8091 9858
0859 2317 4079 5676 6626 8156 9900
0880 2551 4213 5716 6631 8212
1000 2563 4321 5759 6657 8234
1040 2623 4324 5868 6721 8331
1095 2695 4355 5903 6908 8373
1243 2890 4489 5938 6964 8852

DAY - KUIL SERIES Dr No:215
1st Prize Rs.100000/- 247150
2nd Prize Rs.7000/- 83730
3rd Prize Rs.3500/-
01574 15300 18775 21121 47480
48583 64280 65940 74474 92113
4th Prize Rs.200/-
0683 4084 4092 5262 6080 7648 8081
8244 9079 9749
5th Prize Rs.100/-
1438 2093 3016 3043 3288 4397 5385
7662 7929 9329
6th Prize Rs.50/-
0139 1535 3004 4807 6271 7365 8947
0140 1664 3214 4868 6298 7421 8971
0392 1692 3316 4942 6313 7457 9094
0394 1787 3382 4984 6395 7760 9135
0616 1808 3427 5053 6478 7779 9380
0619 1836 3504 5250 6573 7842 9478
0791 1970 3581 5449 6693 7900 9623
0970 1991 3651 5460 6731 7935 9631
1007 2344 3740 5789 6736 8069 9644
1056 2484 3911 5961 6954 8074 9863
1147 2574 3930 5998 7017 8130
1262 2604 4077 6011 7033 8435
1319 2819 4133 6102 7108 8465
1346 2885 4432 6204 7277 8603
1431 2952 4602 6268 7350 8766

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:03/12/23

DAY - ROSA SERIES Dr No:215
1st Prize Rs.100000/- 982521
2nd Prize Rs.7000/- 90084
3rd Prize Rs.3500/-
18653 29215 44862 68150 68964
73595 80160 85217 92677 98595
4th Prize Rs.200/-
0211 0868 1713 2165 3890 3961 6235
6556 6623 7326
5th Prize Rs.100/-
0479 0841 1167 2574 3679 6671 7179
8233 8236 9478
6th Prize Rs.50/-
0163 1910 3582 4802 6358 7782 9393
0284 1919 3677 4841 6551 7875 9450
1003 1968 3706 4900 6582 7901 9632
1149 1974 3708 5007 6709 7910 9634
1175 2197 3741 5046 6724 7955 9680
1559 2524 3807 5074 6959 8015 9697
1666 2530 3812 5098 6962 8133 9761
1689 2550 3833 5171 7135 8388 9834
1709 2576 3883 5296 7219 8405 9842
1819 2626 4001 5459 7243 8940 9990
1829 2896 4107 5607 7457 8942
1830 2916 4166 5959 7555 8994
1854 3062 4321 5998 7558 9216
1906 3246 4399 6253 7723 9258
1907 3296 4701 6254 7772 9282

DAY - DEAR SERIES Dr No:215
1st Prize Rs.100000/- 757208
2nd Prize Rs.7000/- 60534
3rd Prize Rs.3500/-
10218 27364 30733 35315 46541
57461 57844 72232 77076 81515
4th Prize Rs.200/-
0242 3037 3160 3360 5159 5858 6487
8199 8363 9411
5th Prize Rs.100/-
0810 0835 1991 2640 3171 5104 6920
7958 8228 9096
6th Prize Rs.50/-
0001 1406 2869 4620 6188 7460 8684
0022 1428 2904 4705 6225 7598 8719
0043 1613 2968 4711 6266 7765 8755
0060 1736 2988 4745 6323 7802 9329
0118 1828 3042 4867 6324 8018 9420
0388 1972 3183 4919 6350 8066 9610
0693 2015 3196 5127 6391 8143 9735
0726 2060 3241 5139 6449 8221 9771
0765 2129 3297 5149 6535 8247 9781
0800 2136 3557 5267 6553 8344 9844
1067 2609 3842 5439 6837 8382
1101 2615 4022 5539 7034 8465
1172 2618 4325 5892 7118 8617
1266 2744 4407 6152 7290 8644
1303 2780 4411 6173 7380 8654

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:03/12/23

DAY - THANGAM SERIES Dr No:215
1st Prize Rs.100000/- 162785
2nd Prize Rs.7000/- 57077
3rd Prize Rs.3500/-
21802 23200 40217 41945 50376
58197 58437 58792 62353 95175
4th Prize Rs.200/-
1123 2834 3487 4370 5864 7444 8040
8164 9341 9800
5th Prize Rs.100/-
0001 0159 0191 1514 3056 5531 6664
7941 9546 9869
6th Prize Rs.50/-
0014 1161 3185 5018 6522 7435 8862
0174 1218 3277 5120 6542 7526 8924
0180 1517 3282 5228 6590 7567 8994
0279 1915 3297 5388 6598 7733 9000
0505 1993 3369 5461 6718 7773 9156
0539 2048 3422 5517 6760 7857 9366
0547 2070 3443 5841 6778 8367 9450
0583 2156 3614 5926 6803 8426 9796
0826 2261 4049 5927 6882 8480 9873
1008 2629 4072 5966 6943 8499 9989
1020 2812 4208 6189 7133 8535
1033 2869 4273 6221 7184 8601
1112 2907 4365 6234 7209 8665
1118 3004 4572 6245 7338 8812
1125 3061 4942 6393 7368 8844

DAY - VAIRAM SERIES Dr No:74
1st Prize Rs.50000/- 719892
2nd Prize Rs.7000/- 42197
3rd Prize Rs.3500/-
02462 29722 33275 37121 49615
53003 70516 80797 90591 93085
4th Prize Rs.200/-
0807 1820 2764 5167 5229 5761 6402
6969 7441 7716
5th Prize Rs.100/-
1849 1986 3877 5088 5097 5403 6608
7667 8698 8905
6th Prize Rs.50/-
0287 1776 3203 4497 6352 8490 9354
0373 1874 3294 4533 6363 8645 9431
0494 2035 3344 4668 6466 8820 9483
0499 2161 3456 4855 7333 8890 9533
0746 2221 3658 5193 7347 8937 9653
1180 2406 3669 5289 7567 8969 9744
1322 2427 3809 5392 7603 8973 9755
1333 2458 4046 5409 7757 8976 9897
1398 2521 4069 5498 7772 9019 9906
1406 2531 4073 5508 7803 9037 9938
1425 2546 4183 5539 7924 9100
1474 2684 4243 5645 7932 9115
1486 3095 4356 5978 8174 9155
1488 3119 4445 6109 8415 9239
1613 3145 4462 6168 8445 9243

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:03/12/23

DAY - NALLANERAM SERIES Dr No:215
1st Prize Rs.50000/- 428677
2nd Prize Rs.7000/- 38058
3rd Prize Rs.3500/-
01438 32364 55985 66463 76037
76488 77165 80459 91149 95266
4th Prize Rs.200/-
0242 0263 1139 1710 2873 4755 4906
6442 6858 8907
5th Prize Rs.100/-
2720 3487 3997 5188 6594 7511 7670
7933 8849 9476
6th Prize Rs.50/-
0033 1976 3620 5485 6730 7829 9258
0060 2242 3664 5627 6842 7830 9263
0110 2581 3716 5670 6854 8074 9317
0320 2627 4181 5732 6952 8155 9530
0811 2722 4610 5850 6959 8490 9592
0922 2771 4686 5872 7000 8517 9654
0959 2820 4697 6035 7144 8671 9730
1148 2848 4727 6102 7158 8683 9785
1152 2872 4928 6172 7446 8687 9897
1316 2925 4954 6180 7535 8711 9988
1416 3237 5128 6306 7563 8767
1602 3258 5155 6356 7596 8825
1615 3338 5191 6401 7739 9054
1764 3394 5354 6422 7794 9110
1814 3444 5408 6541 7820 9174

DAY - MANI SERIES Dr No:74
1st Prize Rs.50000/- 657935
2nd Prize Rs.7000/- 31354
3rd Prize Rs.3500/-
03954 10470 13244 24842 42902
53677 73905 84709 85194 98936
4th Prize Rs.200/-
0888 3878 5288 7204 7647 8012 8075
8571 9135 9911
5th Prize Rs.100/-
0929 1931 4133 5634 6113 7573 7698
8747 9001 9085
6th Prize Rs.50/-
0039 1464 3075 5160 6372 7710 8890
0048 1491 3232 5175 6456 7716 8914
0069 1528 3272 5180 6460 7752 9073
0073 1718 3630 5223 6838 7775 9196
0138 1822 3672 5426 6880 7846 9553
0266 1830 3675 5452 6883 7905 9568
0432 1893 3741 5466 6987 7997 9606
0479 2058 3910 5604 7045 8047 9625
0512 2115 3937 5964 7131 8185 9836
0586 2299 3992 5971 7133 8233 9962
0605 2730 4385 6153 7356 8293
0819 2749 4545 6207 7385 8335
1155 2919 4552 6219 7437 8407
1176 2967 4855 6253 7674 8533
1245 3026 5067 6344 7706 8634

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:03/12/23

DAY - KUMARAN SERIES Dr No:215
1st Prize Rs.50000/- 364703
2nd Prize Rs.7000/- 55950
3rd Prize Rs.3500/-
02587 30411 67968 71418 71959
76517 77273 90259 92776 94973
4th Prize Rs.200/-
1742 1945 3006 4052 6533 6550 7792
8835 8888 9361
5th Prize Rs.100/-
0242 1365 2352 3418 4133 6357 6433
6470 8354 9996
6th Prize Rs.50/-
0073 1741 3610 5459 6729 7960 9302
0205 1892 3622 5480 6868 8021 9488
0394 1906 3632 5517 6984 8054 9553
0401 2126 3732 5521 7087 8335 9581
0493 2147 3785 5570 7134 8506 9624
0707 2149 4537 5576 7151 8536 9682
0842 2359 4652 5590 7462 8570 9924
1064 2475 4663 5806 7513 8654 9952
1079 2535 4682 5934 7661 8844 9973
1219 2545 4716 6199 7669 8865 9990
1287 2605 4788 6299 7701 8894
1458 2936 4867 6363 7730 9063
1523 3101 4964 6424 7762 9085
1575 3212 5010 6572 7766 9233
1694 3216 5215 6618 7934 9237

DAY - VISHNU SERIES Dr No:215
1st Prize Rs.50000/- 878449
2nd Prize Rs.7000/- 85709
3rd Prize Rs.3500/-
10586 13811 18029 24632 61820
63565 73278 80583 87326 97915
4th Prize Rs.200/-
0622 1381 2957 4091 4107 4125 4966
7113 8180 9235
5th Prize Rs.100/-
0018 0371 1207 1526 1544 3158 3529
5704 5707 7980
6th Prize Rs.50/-
0240 1262 2699 4288 5749 7064 8272
0370 1338 2827 4380 5832 7128 8367
0401 1339 2886 4426 5848 7206 8371
0500 1562 2959 4439 5940 7286 8443
0595 1577 3045 4602 6105 7287 8972
0690 1657 3324 4607 6261 7295 9503
0779 1663 3362 4681 6303 7381 9822
0862 1880 3404 4941 6432 7400 9826
0938 1947 3643 5096 6600 7598 9959
0972 2276 3680 5488 6707 7680 9980
1014 2355 3729 5489 6732 7701
1170 2387 3755 5529 6797 7794
1187 2444 4033 5537 6928 7821
1206 2506 4034 5632 6947 7931
1254 2689 4280 5681 7017 8164

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:03/12/23

SWARNALAXMI SERIES Dr No:215
1st Prize Rs.50000/- 735317
2nd Prize Rs.7000/- 68686
3rd Prize Rs.3500/-
13942 24606 35879 46644 57426
68114 79676 81266 92245 93418
4th Prize Rs.200/-
1086 1233 1903 2024 3931 6809 7430
8136 9084 9259
5th Prize Rs.100/-
0065 0700 2240 5933 5973 6166 7046
7387 8491 9950
6th Prize Rs.50/-
0142 1590 2989 4261 5532 7009 8700
0154 1846 2993 4285 5556 7131 8843
0179 2038 2997 4367 5595 7235 9109
0252 2047 3087 4410 5732 7301 9187
0317 2050 3128 4447 5811 7361 9303
0349 2065 3207 4523 5900 7446 9435
0401 2155 3221 4684 5909 7482 9511
0570 2282 3249 4815 6097 7558 9542
0592 2394 3435 4833 6253 7745 9750
0656 2481 3541 4870 6256 7908 9755
0677 2557 3672 4949 6316 7916
0871 2743 3830 5047 6756 7967
1115 2810 3871 5098 6876 8314
1221 2887 4043 5118 6987 8668
1510 2958 4129 5390 6991 8695

DAY - LION SERIES Dr No:74
1st Prize Rs.50000/- 178246
2nd Prize Rs.7000/- 91243
3rd Prize Rs.3500/-
12243 23566 34336 45413 45882
56480 67652 78677 89885 91904
4th Prize Rs.200/-
0500 0586 2981 3572 3842 4023 4937
8039 9612 9652
5th Prize Rs.100/-
0309 2019 2650 2697 3765 5679 6179
7308 8001 8812
6th Prize Rs.50/-
0019 2772 4562 5785 6900 7648 9025
0060 2898 4612 5967 6935 7767 9036
0296 2949 4641 5977 6981 7969 9100
0396 3001 4671 6007 7034 7990 9346
0405 3056 4719 6068 7078 8238 9511
0474 3235 4921 6114 7123 8250 9582
0492 3439 5007 6126 7170 8271 9621
0604 3531 5238 6162 7231 8348 9803
0605 3661 5292 6168 7313 8553 9833
0837 4316 5294 6209 7415 8634 9900
1471 4343 5313 6261 7481 8667
1739 4365 5487 6323 7505 8712
1897 4377 5488 6451 7531 8811
2078 4443 5540 6688 7610 8856
2103 4557 5546 6710 7636 8934

# యేళ్లుగా సాగుతున్న 'పరంపర' సంప్రదాయానికే కట్టుబడిన రాజస్థాన్!

**జైపూర్, డిసెంబర్ 3:** రాజస్థాన్ ఎన్నికల పరంగా సాగుతున్న సంప్రదాయాన్ని మార్చి చరిత్ర తిరగరాయాలనుకున్న కాంగ్రెస్ మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకోలేకపోయింది. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో బిజెపి అనూహ్యంగా ఆధిక్యం చూపింది. కాంగ్రెస్ నమ్ముకున్న గ్యారంటీ హామీ గేమ్ కంటే బిజెపి స్ట్రాటజీనే గెలిచిందన్నట్లుగా ఓట్ల ఆధిక్యం చూపిస్తోంది. రాజస్థాన్ కాంగ్రెస్ సాగించిన పాలనపై విమర్శలు కురిపిస్తూ అవి ప్రజల్లోకి వెళ్లే దిశగా చేసిన ప్రచార స్ట్రాటజీ ఫలించింది. ఈ ఎన్నికల్లో మహిళల అంశమే కీలక పాత్ర పోషించిందని అన్నారు ముఖ్యమంత్రి అభ్యర్థి దియా కుమారి. బిజెపి రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో మహిళలకే పెద్ద పీట వేస్తూ లడో ప్రోత్సాహన్ యోజన కింద ఆడపిల్ల పుట్టినప్పుడు రూ.2 లక్షల పొదుపు బాండ్, లక్షపతి దీదీ పథకం కింద దాదాపు ఆరు లక్షల మంది గ్రామీణ మహిళలకు నైపుణ్య శిక్షణ, 12వ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన ప్రతిభావంతులైన బాలికలకు స్కూటర్లు, కేజీ నుంచి ఉచిత విద్య కల్పిస్తామని కూడా బిజెపి వాగ్ధానం చేసిన సంగతి తెలిసిందే. ఇక బిజెపి నుంచి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే ప్రశ్నకు అధిష్టానం నిర్ణయానికే వదిలేశామని చెప్పారు. కాగా, రాజస్థాన్‌లో మూడు దశాబ్దాలుగా ఒకసారి కాంగ్రెస్ మరోసారి బిజెపి అంటూనే సాగినప్పటికీ 2018లో ఏ పార్టీకి మెజారిటీ రాకుండా ఆశ్చర్యపరిచింది. దాదాపు 200 మంది సభ్యులుండే సభలో 101 మందికి ఒక్కటి తక్కువ ఉన్న కాంగ్రెస్, మాయావతి బహుజన్ సమాజ్ పార్టీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

# సైద్ధాంతిక యుద్ధం కొనసాగుతుంది : రాహుల్

**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** సైద్ధాంతిక యుద్ధం కొనసాగుతుందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తెలిపారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమిపై ఆయన స్పందించారు. ప్రజల ఆదేశాన్ని వినయంగా అంగీకరించాం. సైద్ధాంతిక యుద్ధం కొనసాగుతుంది అని ఎక్స్‌లో పేర్కొన్నారు.

అలాగే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించిన తెలంగాణ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజా తెలంగాణ చేసా _మన్న హామీనితప్పకుండా నెరవేరుస్తామని అన్నారు. కాగా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో బిజెపి విసయం సాధించింది. రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌లో అధికారాన్ని కాంగ్రెస్ కోల్పోయింది. అయితే తెలంగాణలో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మిజోరంలో సోమవారం ఓట్ల లెక్కింపు జరగనున్నది.

# మరో 12గంటల్లో తుపానుగా మారనున్న వాయుగుండం..

## ఆ జిల్లాల్లో అతి భారీ వర్షాల హెచ్చరిక

## కంట్రోల్ రూమ్ నెం.ను 1070, 112, 18004250101

**విశాఖపట్నం, డిసెంబరు 3, ప్రభాతవార్త:** ఐఎండీ అంచనాల ప్రకారం నైరుతి బంగాళాఖాతంలోని తీవ్రవాయిగుండం పశ్చిమ వాయువ్య దిశగా పయనిస్తూ ఇవాళ తుఫానుగా బలపడనుందిని అంచనా ఇది రేపటికి తెల్లవారుజామునకు దక్షిణ కోస్తా ఉత్తర తమిళనాడు తీరాలకు చురుకుంటుందని ఆ తర్వాత దక్షిణకోస్తా తీరానికి సమాంతరంగా పయనిస్తూ మంగళవారం మధ్యాహ్నము నెల్లూరు మచిలీపట్నం, మధ్య తీరం దాటే అవకాశం ఉంది దీని ప్రభావంతో ఇవాళ్టి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఇవాళ్టి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. రేపు దక్షిణ కోస్తాలో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు పడే అవకాశం పడే ఉందన్నారు. సోమ, మంగళ వారాల్లో అక్కడక్కడ భారీ నుంచి తీవ్రభారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. రాయలసీమ లో మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలకు పడతా యన్నారు ఉత్తరాంధ్రలో అక్కడక్కడ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తుల సంస్థ వెల్లడించింది ఇవాళ తీరం వెంబడి గంటకు 55-75కిమీ రేపు సాయంత్రం నుంచి గంటకు 80-100కిమీ వేగంతో గాలులు వీస్తాయన్నారు. మత్స్యకారులు బుధవారం వరకు వేటకు వెళ్ళరాదన్నారు. రైతులు వ్యవసాయపనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**రాగల 4రోజుల వాతావరణ సమాచారం:**

ఆదివారం వాతావరణ నివేదిక శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం విశాఖ అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి కృష్ణా, నెల్లూరు తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. పార్వతీపురం మన్యం అల్లూరి సీతారామ రాజు, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో చాలాచోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది అని తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 04-12-2023, సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
సప్తమి రా.9.59, మఖ రా.12.35
వ.రా.11.05-12.53,
దు.మ.12.19-1.04, 2) మ.2.33-3.16
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** క్రమశిక్షణ లేని అత్యంత సన్నిహితుల వల్ల ఇబ్బందులు వస్తాయి. రహస్య ఋణం చేస్తారు.

**వృషభం :** మనో నిగ్రహంతో, కఠినమైన క్రమశిక్షణతో ఆరోగ్యాన్ని గాడిలో పెట్టగలుగుతారు.

**మిథునం :** మోకాళ్ళ నొప్పులు, వెన్నునొప్పి మొదలైన కీళ్ళ రోగాలు ఇబ్బంది పెట్టవచ్చు.

**కర్కాటకం :** ఆధ్యాత్మికంగాను, వ్యాపార పరంగాను మనసుకు తోచినట్లు చేస్తారు. ధనలాభం,

**సింహం :** ప్రతి విషయానికీ ఆందోళన పడడం, భయపడడం మానుకుంటారు. వస్తులాభం,

**కన్య :** అమ్మకాలు, కొనుగోలుకు సంబంధించిన వ్యవహారాలు ముడి పడతాయి. దైవదర్శనం.

**తుల :** విదేశీ సంబంధిత విషయ వ్యవహారాలు రెండవ ప్రయత్నంలో ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలు.

**వృశ్చికం :** సంతాన పురోగతికి మీరు చేసే కృషి సక్రమమైన ఫలితాలనిస్తుంది. వాహన యోగం.

**ధనుస్సు :** ఆర్థికంగా పెట్టుబడి పెట్టి లాభాలు గడించడానికి మంచి అవకాశం వస్తుంది. ధనలాభం.

**మకరం :** రాజకీయ రంగంలో మీ ద్వారా సహాయం పొందిన వారు, కీలక సమయంలో తప్పుకుంటారు.

**కుంభం :** కుటుంబ సభ్యులను పట్టించుకోకుండా పొదుపు చేస్తారు. ఆర్థిక పురోగతిని సాధిస్తారు.

**మీనం :** జీవితంలో నెరవేరవనుకున్న కొన్ని ముఖ్యకార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# శ్రీకాళహస్తిలో భారీ వర్షం

## కాళంగి రిజర్వాయర్ గేట్లు ఎత్తివేత

## గోడకూలి చిన్నారి మృతి



కాళంగి రిజర్వాయర్ గేట్లు నీటి విడుదల, గోడకూలి మృతిచెందిన చిన్నారి

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త** తుఫాను ప్రభావంతో గత వారం రోజులుగా రోజులుగా కురుస్తున్న వర్షానికి శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలంలోని వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో సహా పలుదళిత, గిరిజనవాడలు నీటితో నిండిపోయాయి. ఎక్కడ చూసినా రోడ్లపై నీటిప్రవాహం కనపడుతూ పంటపొలాలు చెరువులను తలపిస్తున్నాయి. డిసెంబర్ నెల సాధారణ వర్షపాతం తొట్టంబేడు మండలంలో 176.0 ఉండగా శ్రీకాళహస్తి మండలంలో డిసెంబర్ నెల సాధారణ వర్షపాతం 174.0 మి.మీ ఉండగా వర్షపాతం నమోదు కాలేదు. అయితే శనివారం సాయంత్రం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలో భారీ వర్షం కురవడంతో శ్రీకాళహస్తి పట్టణంలో శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6గంటల వరకు 128.6 మి.మీ, తొట్టంబేడు మండలంలో 121.4మి.మీ వర్షపాతం నమోదైంది. మండలంలో మధ్యాహ్నం 2గంటల వరకు 39.6 మి.మీ వర్షపాతం నమోదైంది. రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు గ్రామాల్లో ప్రజల జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. ఓవైపు స్వర్ణమ్మకు నీరు నెమ్మదిగా చేరుతోంది.

మూడు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో అందరు అప్రమత్తం అవు తున్నారు. వర్షాలు ఎక్కువైతే ఓవైపు లోతట్టు ప్రాంతాల్లో ఇండ్లు నీటిలో ముగిపోవడంతో పాటు తొట్టంబేడు మండలంలోని చిట్టత్తూరు పంచాయతీ కొత్తకండ్రిగ గ్రామంలో రోడ్డుపైనే నీటిప్రవాహం రావడంతో లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇండ్లలోకి నీరు చేరడంతో వారు బిక్కుబిక్కుమంటూ ఉన్నారు. ఇక బోనుపల్లికి వెళ్లే మార్గంలో ఉన్న ఏరు పొంగి ప్రవహించడంతో బోనుపల్లి, కంచనపల్లి, అంజూరు, శ్రీకృష్ణాపురం గ్రామాలకు రాకపోకలు స్తంభిస్తాయి. ఇక అన్నదాతల వేసిన వరినాట్లు, మరోవైపు వరినార్లు నీట మునిగిపోయాయి. ఇప్పటికే అన్నదాతలు వేసిన వరినాట్లకు తెల్లతెగుళ్ళు సోకడంతో తీవ్రంగా నష్టపోయారు. ఇక పలు గ్రామాల్లో అన్నదాతలు వేసిన వరినార్లు, పైర్లు నీటితో నిండిపోయాయి. ఇక దళితవాడల్లో రోడ్లు బురదమయంగా మారడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు.

కాళంగి రిజర్వాయర్ ఆరు గేట్లు ఎత్తివేత..

తిరుపతి జిల్లా కెవిబిపురం మండలంలోని కాళంగి రిజర్వాయర్‌లో నీటిమట్టం పెరుగుతుండడంతో ముందస్తు చర్యల్లో భాగంగా రిజర్వాయర్‌కి చెందిన మినీ గేట్లులో ఆరు గేట్లు ఐదు అడుగుల ఎత్తున ఎత్తి దిగువకు 4200క్యూసెక్కుల నీటిని అధికారులు విడుదల చేశారు.కాళంగి రిజర్వాయర్ 0.24టిఎంసిలు నిండగా ప్రస్తుతం 0.130టిఎంసిలు కెపాసిటీ ఉంది. ఏర్పేడు మండలంలో గోడకూలి చిన్నారి మృతి.. తుఫాను ప్రభావం నేపథ్యంలో శనివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకు దళితవాడల్లో పూరిగుడిసెల్లో నివాసం ఉంటున్న ఇండ్లు పూర్తిగా నానిపోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. కూలిపనిచేసుకుని పొట్టనింపుకునేవారికి రెక్కాడితే కాని డొక్కాని జీవనాలు గడుపుతున్నారు. ఈనేపథ్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలంలోని చిందేపల్లి ఎస్టీ కాలనీలో నివాసం ఉంటునన శ్రీను, కావేరి దంపతులుకు ముగ్గురు పిల్లలు. వీరిలో యశ్వంత్(4) ఇంటిలో ఆడుకుంటుండగా వారు నివాసం ఉంటున్న పూరిగుడిసె వర్షాలకు నానిపోయి గోడ కూలి చిన్నారిపై మట్టిపెళ్ళలు పడడంతో అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయాడు. తల్లిదండ్రులు, బంధువులు మట్టిపెళ్ళలు తొలగించి చిన్నారిని ఆస్పత్రికి తీసుకెళ్ళేలోపు మృతిచెందాడు. చిన్నారి తలపై బలమైన గాయకం కావడం వల్లే మృతిచెందినట్లు తెలిసింది. చిందేపల్లి ఎస్టీకాలనీలో సుమారు 14 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వీరందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలిరావాల్సి ఉందిగా రెవెన్యూ అధికారులు, సర్పంచ్ పెంచలయ్య తెలిపినా వారు రాకపోవడంతోనే ప్రమాదం జరిగిందని తెలిపారు.

## రాష్ట్రంలో కాంగ్రెస్ సంబరాలు

**విజయవాడ,డిసెంబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాలో కాంగ్రెస్ ఘన విజయం సాధించడంతో ఏపీలో ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవాలు జరిపారు. విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మిఠాయిలు పంచారు. ఈ విజయం రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీల విజయంగా పీసీసీ నేతలు అభివర్ణించారు.పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహరావు ఈ విజయంలో ఏపీలో కాంగ్రెస్ క్యాడరుకు మంచి ఉత్సహన్నిస్తుంది.ఎన్నికల నాటికి తమ పార్టీ నిర్ణయాత్మకంగా రూపొందు తుందన్నారు.నార్త్‌లోని మూడు రాష్ట్రాల్లోను అన్ని ప్రలోభాలను,కుట్రలను.అవకతవకలను తట్టుకుని తమ పార్టీ మంచి ఫలితాలు సాధించిందన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రజలకు అందించిన విజయం సోనియాగాంధీ పుట్టిన రోజు కానుకగానే వారు అభివర్ణించారు. శ్రీకాకుళం, విశాఖ,మచిలీపట్టణం,.గుంటూరునగరాల్లో పట్టణాల్లో కాంగ్రెస్ సంబరాలు జరిపింది.

## ప్రధాని మోడీ అభివృద్ధికి ఎన్నికల ఫలితాలు నిదర్శనం

**తిరుపతి,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథం ఆదివారం వెలువడిన ఎన్నికల ఫలితాలు బిజెపిని గెలిపించాయని తిరుపతిలో బిజెపి నాయకులు విశ్వాసం వెలిబుచ్చారు.

మూడురాష్ట్రాల్లో ప్రజలు మోదీపై విశ్వాసంతో బిజెపికి పట్టం కట్టారని ఆయన పాలనకు సంపూర్ణమద్దతు తెలియ జేస్తు న్నారని, రానున్న సాధారణ ఎన్నికల్లో అన్ని రాష్ట్రాల్లో బిజెపి అఖండవిజయం సాధిస్తుందన్నారు.

## తిరుమల సమాచారం

### వైభవోత్సవమండపంలో వేడుకగా కార్తీక స్నపనతిరుమంజనం



**తిరుమల,డిసెంబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో పవిత్రమైన కార్తీకమాసంలో వనభోజనాలు పురస్కరించుకుని ఆదివారం ఉదయం వైభవోత్సవమండపంలో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పకు స్నపనతిరుమంజనం జరిపించారు. ఆలయానికి సమీపంలోని ఈ మండపం వద్దకు ఉదయం ఆలయంనుండి ఉభయదేవేరులతో మలయప్పస్వామిని ఊరేగింపుగా మంగళవాయిద్యాల నడుమ తీసుకువచ్చారు. అక్కడ వేదికపై వేంచేపుచేసి ఆలయ అర్చకులు, వేదపండితులు వేదమంత్రాల నడుమ...పాలు,పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరిజలంతో కలగలిపిన సుగంధద్రవ్యాలతో స్నపనం నిర్వహించారు. స్వామివారిని స్పృశించే అవకాశం చందనం, పూలమాలలకు దక్కింది. టిటిడి వేదపారాయణదారులు పారాయణం చేస్తుండగా ఆలయ అర్చకులు స్నపనతిరుమంజనం జరిపించారు. సాధారణంగా కార్తీకమాస వనభోజనాలు పార్వేటమండపంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తుండటంతో వైభవోత్సవమండపంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకులు వేణు గోపాలదీక్షితులు, ఆలయ పేష్కార్ శ్రీహరి,పోటు పేష్కార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

### వెంకన్న ఆశీస్సులతో ప్రజలకు మంచి జరగాలి



**తిరుమల,డిసెంబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచిజరగాలని స్వామి వారిని ప్రార్థించినట్లుసినీనటుడు వేణు, దర్శకుడు సురేంద్రరెడ్డి, తెలంగాణా ఎమ్మెల్యే అభ్యర్థి సుభాష్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం వీళ్ళు వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వేద పండితులువేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తడపై మిచౌంగ్ తుపాను భీభత్సం

**తడ, డిసెంబర్ 3 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా తడ ప్రాంతంలో మిచౌంగ్ తుపాను ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. పులికాట్ సరస్సు తీరప్రాంత గ్రామాలు ఎక్కువగా ఉన్న కారణంగా మండలంలో వరద ముంచుకొస్తోంది. గత ఐదు రోజులుగా ఎడతెరిపి లేని భారీ వర్షాలతో పాటు ఆదివారం తుపాను గాలులు వీచడం వల్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పారిశ్రామికవాడల చుట్టుపక్కల జలంతో పంట పొలాలు నిండి కనిపిస్తున్నాయి. దీనికితోడు పలు పల్లె రోడ్లు ధ్వంసం కావడంతో సహాయ కార్యక్రమాల కోసం వెళ్లే సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఇక్కడి ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు తడ మండలంలోని తీరప్రాంతాల పరిస్థితిని తెలుసుకుంటున్నారు. అధికారులు కూడా ఏమాత్రం ఏమరపాటు లేకుండా పల్లె జనాలను సచివాలయ సిబ్బంది ద్వారా అప్రమత్తం చేస్తున్నారు. మండల పరిధిలోని పులికాట్ జాలర్ల కుప్పాలు ఇప్పటికే వర్షంతో తడిసిముద్దయ్యాయి. పులికాట్‌లో వేట వద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేయడంతో మత్స్యకారులంతా ఇళ్ల వద్దనే ఉంటున్నారు. ఇరకం, వేనాడు దీవులలో తుపాను నష్టం ఎదుర్కొనేందుకు అక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించారు. పులికాట్‌లో పడవ ప్రయాణాలు కూడా మరో మూడురోజుల పాటు వద్దని అధికారులు తేల్చిచెప్పారు.



## 'బంగారం మాయం'పై కొనసాగుతున్న దర్యాప్తు

### ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్‌కుమార్

**శ్రీకాకుళం, డిసెంబర్ 3 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా ఎస్‌బిఐ గార శాఖలో కుదువ పెట్టిన బంగారం మాయమైన సంఘటనపై ఎస్‌బిఐ ఉన్నతాధికారులు స్పందించారు. ఈ మేరకు విశాఖపట్నంలోని ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేసూ్త వివరణ ఇచ్చారు. ఈ సంఘటనపై లోతుగా దర్యాప్తు జరుగుతోందని,దీనికి సంబంధించి ఇప్పటికే ఖాతాదారులకు సరైన సమాచారం ఇచ్చామని ఆయన తెలిపారు. ఖాతాదారుల ప్రయోజనాలను బ్యాంకు చూసుకుంటుందని, ఖాతాదారులు ఇబ్బంది పడకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు.మాయమైన 86 బ్యాగులలో ఇప్పటికే 26 బ్యాగులు రికవరీ అయ్యాయని, వాటిలోని వస్తువులన్నీ సక్రమంగానే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. మిగిలిన బ్యాగుల రికవరీ ప్రక్రియ కూడా సరైన సమయంలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ 60 బ్యాగులు మినహా గార శాఖలో తాకట్టు పెట్టిన మిగిలిన బంగారమంతా సురక్షితంగా ఉందని ఆయన స్పష్టంగా పేర్కొన్నారు. బంగారు రుణాలు తిరిగి చెల్లించే వారందరికీ వారి వస్తువులను డెలివరీ చేస్తామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. ఏ కస్టమరుకూ నష్టం జరగదని స్పష్టం చేశారు.

## కీలక పదవులు రెడ్లకు - విలువ లేని పదవులు బిసీలకా?

### డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా బిసి సెల్ కార్యదర్శిగంగాధరరావు



అంబాజీపేటలో టీడీపీ రూపొందించిన బుక్‌లెట్‌ను విడుదల చేస్తున్న బీసీ నాయకులు

**అంబాజీపేట,డిసెంబరు 3, ప్రభాతవార్త** బీసీలకు పార్టీలోనూ.ప్రభుత్వంలోనూ అగ్రబాగం కల్పించామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం,బీసీలను వర్గాల వారీగా విడదీసి కుర్చీలు,విలువలు లేని పదవులు కేటాయించి,ప్రాధాన్యత కలిగిన కీలక పదవులు రెడ్లకు కేటాయించి బీసీల వెన్ను విరుస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు బీసీలు సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బొంతు గంగాధరరావు, శెట్టిబలిజ సాధికార జిల్లా కన్వీనర్ దాసరి వీర వెంకట సత్యనారాయణలు అన్నారు.వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దౌర్జన్యాయాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ రూపొందించిన బుక్‌లెట్‌ను ఆదివారం విడుదల చేసారు.అంబాజీపేటలో వెంకట్రాజు ఆయిల్ మిల్ ఆవరణలో నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు మట్టపర్తి రాజేశ్వరరావు అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి బీసీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ 2019లో ఏర్పడిన వైసీపీ ప్రభుత్వం టీడీపీకి చందిన బీసీ నాయకులపై అక్రమ కేసులు పట్టి వేధించడమే కాకుండా, ఆస్తులను ధ్వంసం చేసి బీసీలను అణగద్రొక్కాలని చూసిందని ఆరపించారు.బీసీ కులాలలో విబిన్న కుల వృత్తులు, చేతి వృత్తుల పనివారు ఉన్నారని,తెలుగుదేశం ప్రభుత్వంలో ఆదరణ పథకం ద్వారా పనిముట్లను, కార్పోరేషన్‌ల ద్వారా ఆర్థిక బరోసాను అందించేదని, వైసీపీ ప్రభుత్వంలో కుల వృత్తులను నీరుగార్చి,కార్పొరేషన్‌లను లటకెక్కించిందని విమర్శించారు.రాష్ట్ర రాజకీయాలలో బీసీల ఉనికి లేకుండా చేయాలని వైసీపీ ప్రయత్నిస్తోందని,దీనిలో బాగంగా బీసీలకు 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24కు తగ్గించి 16,800 రాజ్యాంగబద్ధ పదవులను దూరం చేసిందన్నారు.రూ.75,760 కోట్ల బీసీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్ళించి, ఆదరణ లాంటి 30 సంక్షేమ పథకాలను బీసీకు దూరం చేసిందన్నారు.రాజకీయంగా,వ్యక్తిగతంగా బీసీలకు అణగద్రొక్కుతున్న వైసీపీని రాబోయే ఎన్నికల్లో సాగనంపేందుకు బీసీలు సిద్ధం కావాలని,టీడీపీ, జనసేన పార్టీలు ఉమ్మడిగా ఏర్పాటు చేసే ప్రభుత్వం బీసీలు కీలకం కావాలని పిలుపునిచ్చారు.

ఆ కార్యక్రమంలో గూడాల ఫణి, సంసాని పద్దిరాజు,పెంద్ర రమేష్,పితాని కేశవ,కేతా అర్జునరావు, కాగితాపల్లి సాయిబాబు, దైవపు నందయ్య,దొమ్మేటి రామారావు,అందే సుబ్రహ్మణ్యం, శేరు శ్రీను,మట్టపర్తి రామకృష్ణ, యనమదల రాజబాబు, యడ్లపల్లి తుక్కియ్య, ఉప్పలగుప్తం సురేష్,మట్టపర్తి అచ్చుత్,యాగన రాము,మట్టపర్తి శ్రీనివాస్,మట్టా నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయంలో సూర్యారాధన

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 3, ప్రభాతువార్త' :** బెజవాడ దుర్గమ్మ ను రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ సతీ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అధికారులు అనంతరం శ్రీ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ఆలయంలో అర్చకస్వాములు లోకంసంక్షేమంగా వుండాలని ప్రార్ధిస్తూ సహస్ర లింగార్చనను ఆదివారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో ప్రారంభించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో సహస్ర లింగాలను అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు. ఆదివారం సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో అర్చకులు సూర్యారాధనను నిర్వహించారు. ఆదిత్య హృదయం, అరుణ పారాయణలు పఠిస్తూ సూర్యనమస్కారాలు చేశారు. పూజల అనంతరం స్వామివారికి ధూప, దీప నివేదనలను సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.



## కాంగ్రెస్‌పార్టీ ప్రజల విశ్వాసాన్ని చూరగొంది

### దొరలపాలనకు మంగళంపాడారు

**తిరుపతి,డిసెంబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణాప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం గట్టి ప్రజాపాలన సాగించేందుకు అవకాశం ఇచ్చారని, దొరలపాలనకు మంగళం పాడారని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి అన్నారు. తెలంగాణా ఎన్నికల్లో రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డి చాంపియన్‌లుగా నిలిచి నాయకులను, కార్యకర్తలను ఒకేతాటిపైకి తీసుకవచ్చి కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించడం శుభపరిణామమన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్న నమ్మకంతో తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అభినందనలు తెలిపారు. అధికారం అశాశ్వతమని, ప్రజలకు అందుబాటులో ఉండి చేసే మంచిపనులు శాశ్వతమని నిరూపణఅయిందన్నారు.

## కురుస్తున్న వర్షం - శివభక్తుల తిప్పలు

### - భారీ వర్షంలోను రాహుకేతు పూజలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 ప్రభాతవార్త** భక్తి శ్రద్దలతో భోళాశంకరుని దర్శనానికి వస్తే ఇక్కడ వర్షాలేమిటని భక్తులు వాపోతున్నారు. మిచెంగ్ తుఫానుతో ముసార పట్టుకుంది.అయినా లెక్క చేయక భక్తులు తరలి వస్తున్నారు. ఆదివారం ఉదయం నుంచి ఆలయంలో భక్తులు ఓ మోస్తరుగా ఉన్నారు.ఇటు తమిళనాడు, అటు కర్నాటకల నుంచి భారీ ఎత్తున భక్తులు తరలి వస్తున్నారు. రోజులతో సంబంధం లేకుండా తండోపతండాలుగా భక్తులు కదలి వస్తున్నారు.ఆలయంలోని పలు చోట్ల పైకప్పు లీకేజి అవుతుండటంతో భక్తులు జారుతున్నారు. పారిశుద్ధ్యం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ద తీసుకుంటున్నప్పటికి చినుకు పడితే జారుతుంది. రాహుకేతు దోష నివారణ పూజల్ని మృత్యుంజయ ఆలయం వద్ద పాతాళగంగ ఎదురుగా నిర్వహిస్తున్నారు.అక్కడ ప్రతి స్థంభం మీద నుంచి నీరు కారుతుంది.దాంతో ఆ స్థంభాలకు ఆనుకునే భక్తుల దుస్తులు తడిపి ముద్దయ్యాయి.ఇక ఆలయంలో ఎక్కడ కాలుమోపిన జారుడు బండలా జారుతుంది.ఆలయంలో ఎక్కడ బడితే అక్కడ ఫైబర్ పందిళ్ళు వేయించారు.కానీ వాటి వల్ల వర్షాకాలం భక్తులకు ఏ మాత్రం ప్రయోజనం చేకూర్చుటం లేదు. వర్షపు నీరు కారుతుండటంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఆలయంలోని అమ్మవారి ఆలయం వద్ద పై నుంచి వర్షపునీరు కురవడంతో పాటు, పలు చోట్ల వర్షపునీరు వస్తుండడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.




ఆలయంలో గోడలపై వర్షపునీరు

**పరిశీలనలు,ప్రతిపాదనలే తప్ప...**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో లీకేజీలకు సంబంధించి ఏ పార్టీ అధికారంలో ఉన్నా పరిశీలనలు, ప్రతిపాదనలు తప్ప ఆచరణకు నోచుకోవటం లేదు. ప్రస్తుత పాలకులు లీకేజిల అరెస్టుకు సంబందించి ఐఐటి నిపుణులను రంగంలో దించారు. అయితే వారు గతంలో కప్పు వేసిన శ్లాబు తీసివేయాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితిపై పాలకులు ఆందోళన చెందుతున్నారు. ఓవైపు చైర్మెన్,మరో వైపు శాసనసభ్యుడు, ఇంకొక వైపు తిరుపతి పార్లమెంటు సభ్యులు లీకేజిల అరెస్టుకు సతమతమౌతున్నారు. కానీ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు మారింది.

**ఇంజనీరింగ్ విభాగం చొరవ అవసరం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇంజనీరింగ్ విభాగం పని తీరు సర్వత్రా విమర్శలకు అవకాశం కల్గిస్తుంది. గత కొంత కాలంగా ఆలయ పై భాగం మరమ్మత్తులకు సంబంధించి పరిశీలనలకే పరిమితం అవుతుంది. ప్రతి సారి మరమ్మత్తుల పేరుటో లక్షలకు లక్షలు వెచ్చిస్తున్నారు కానీ సమస్య పరిష్కారం కావటం లేదు ఆలయం పై భాగాగం నుంచి నీరు కారుతుంది. వర్షాకాలం ఆలయంలో అడుగుపెట్టె పరిస్థితి లేదు.ఎక్కడ బడితే అక్కడ జారుడు బండలా మారింది. ఈ ఆలయ మరమ్మత్తులకు సంబంధించి వేల సంవత్సరాల నాటి పైభాగాన్ని కొంత తొలగించి ప్లాస్టింగ్ చేయటానికి సాహసించారు. ఒక సారి హైదరాబాదు మరో సారి.బెంగుళూరు నుంచి నిపుణుల్ని రప్పించి మరమ్మత్తులు చేపట్టారు. ప్రయోగాత్మకంగా కొంత భాగాన్ని మరమ్మత్తులు చేశారు. ఇది విజయవంతం అయ్యిందని ఇంజనీరింగ్ విభాగం ప్రకటించారు. ఆర్థిక సంస్కరణలతో ఆలయ ఆదాయాల్ని గణనీయంగా పెంచుతున్నా కోట్ల రూపాయలు డిపాజిట్లు చేస్తున్నా పనుల నిర్వహణకు సంబంధించి ఇంజనీరింగ్ విభాగం చొరవ చూపక పోవటంతో చిన్నపాటి వర్షం వచ్చినా భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

భక్తుల ఇక్కట్టును పరిగణలోకి తీసుకోవాలి:

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వస్తున్న భక్తులకు సదుపాయాల కల్పనలో అధికారులు చొరవ చూపాల్సి ఉంది.ఇప్పటికే పలు సదుపాయాల్ని కల్పించిన దేవస్థానం అధికారులు బస, లగేజిల్ని భద్రపరచు అంశాల్ని పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది.సమాచార కేంద్రం వద్ద దిగిన భక్తుల లగేజ భద్రపరచుకొనుటకు అవకాశం ఉంది కానీ స్థుపద మండపం నుంచి వచ్చిన భక్తుల లగేజిని ఎక్కడ భద్రపరచుకోవాలనే మీమాంశలో తల్లడిల్లుతున్నారు. దక్షిణ గోపురం వద్ద చెప్పులు వదలిని భక్తులు మళ్ళీ ఉంటాయనే నమ్మకం లేకుండా ఉన్నారు.వర్షాకాలం భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.

**బంగారు వాహనాలకు రక్షణ కరువు:**

ఇటీవల కురుస్తున్నా వర్షాలతో భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో తయారు చేయించిన బంగారు ఉత్సవ వాహనాలకు ఇబ్బంది కల్గుతుంది. ఇక్కడి అధికారులు వాటినిఎలాంటి రక్షణ లేకుండా వదలిపెట్టారు. అయితే వర్షాలతో తడుస్తుండటంతో గమనించిన ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికారులతో కలసి పరిశీలించారు. వాహనాలకు ముసుగులు తగిలించారు. కానీ అది కూడా ప్రయోజనం లేనట్లు ఉంది. భారీ వర్షంలోను శివయ్య భక్తులు దర్శనానికి తరలివచ్చారు. దీంతో సుమారు 3655మంది రాహుకేతు పూజలు చేసుకున్నట్లు ఆలయాధికారులు ప్రకటించారు.

## రైల్వే సివిల్, నిర్మాణ విభాగాలకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 3 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల్లో రైల్వే శాఖ గత ఆర్థిక సంవత్సరంలో నిర్ణీత గడువులో పూర్తి చేసిన వివిధ భారీ ప్రాజెక్టులకు గుర్తింపుగా జాతీయ స్థాయిలో దక్షిణ మధ్య రైల్వే రెండు కీలక విభాగాలకు ఉత్తమ జాతీయ ఉత్తమ ప్రతిభ పురస్కారాలను కైవసం చేసుకుంది. న్యూ ఢిల్లీలోని ప్రగతి మైదానంలో ఈ నెల 15న, జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రైల్వే శాఖ మ ంత్రి అశ్విని వైష్ణవ్, రైల్వే శాఖ సహాయ మంత్రులు రావుసాహెబ్ దాన్వే, దర్శన జర్దోష్‌లు వీటిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణకుమార్ జైన్, ప్రిన్సిపాల్ చీఫ్ ఇంజినీర్ కె.రామకృష్ణ, నిర్మాణాల విభాగం ముఖ్య పరిపాలన అధికారి నీరజ్ అగర్వాల్‌లకు అందజేస్తారు. సివిల్ ఇంజినీరింగ్ షీల్డ్ రంగంలో (దక్షిణ మధ్య రైల్వే, ఉత్తర రైల్వేతో సంయుక్తంగా రెండు ఆల్ ఇండియా పెర్ఫార్మెన్స్ ఎఫిషియెన్సీ షీల్డ్స్‌ను కైవసం చేసుకున్నందున 50:50 నిష్పత్తి ప్రాతిపదికన ఈ షీల్డును ఈ రెండు జోన్‌లు పంచుకోవాల్సి ఉ ంటుంది. ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే కీలకమైన రెండు విభాగాలలో జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ సామర్థ్యాలను కనబరిచి ఈ పురస్కారాలను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జీఎం జైన్ మాట్లాడుతూ.. ఈ పురస్కారాలు తమ తమ సిబ్బందికి వృత్తిపట్ల గల నిబద్ధతను, బాధ్యతలను పెంచామని చెబుతూ ఆయన తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. వీటిని పొందడంలో నిబద్ధతతో, చిత్తశుద్ధితో అహర్నిశలు శ్రమించిన, అధికారులు, సిబ్బంది, కార్మిక వర్గాన్ని ఆయన అభినందించారు. జోన్ వ్యాప్తంగా పనితీరును మరింతగా పెంపొందించేందుకు మరింత బాధ్యతగా, నిబద్ధత సేవలు అందించాలని ఆయన సిబ్బందిని కోరారు. బృందానికి సూచించారు. సివిల్ ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ షీల్డ్‌ను దక్షిణ మ ధ్య రైల్వే జోన్ మాత్రమే కైవసం చేసుకుంది. తమ జోన్ రైల్వే నెట్‌వర్క్‌కు అదనంగా మౌలిక సదుపాయాలకు అధిక ప్రాముఖ్యత నిచ్చిందని వాస్తవానికి, గత ఆర్థిక సంవత్సరంలో తమ జోన్ 2022-23లో రైల్వే నెట్‌వర్క్‌కు 383 కిమీలను అదనంగా జోడించడం ద్వారా కొత్తి సవాళ్లను సాధించిందన్నారు. ఇందులో 50 కిలోమీటర్ల వేర నూతన రైలు మార్గాలు, మరో 151 కిలోమీటర్ల డబుల్ లైన్, 182 కిలోమీటర్ల మేర మూడో రైల్వే లైన్‌లు ఉన్నాయి. ముఖ్యంగా, చివరి మైలు కనెక్టివిటికి ఊతం ఇవ్వడం ద్వారా భద్రాచలం-సత్తుపల్లి కొత్త లైన్, దేవరకద్ర-కృష్ణా కొత్తలైన్, గుత్తి-ధర్మవరం డబుల్ లైన్, విజయవాడ-గుడిబండ-భీమవరం-నర్సాపూర్ వంటి అనేక ముఖ్యమైన ప్రాజెక్టులు పూర్తిగా పూర్తయ్యాయి. గుడిబండ-మచిలీపట్నం, నిడదవోలు-భీమవరం డబుల్ లైన్ మొదలైనవి. రైల్ల రాకపోకల నిర్వహణలో భద్రతను మరింతగా మెరుగుపర్చడంతోపాటు దక్షిణ మధ్య రైల్వే అనేక కార్యక్రమాలు చేపట్టింది.

వార్త

మంచి మాటలకు అధిక యోగ్యత, స్వల్ప వ్యయం ఉంటుంది.

-డెని

-జార్జి హెర్బర్ట్

# హెచ్చరిస్తున్న వైట్‌లంగ్ సిండ్రోమ్

వైద్యశాస్త్రపరంగా పరిశోధనలు ఎంతో పెరిగాయి. మరెన్నో విస్తృత స్థాయిలో పరిశీలనలు సర్వేలుచేసి ప్రపంచ వ్యాప్తంగా అరుదైన వ్యాధులకు సైతం పరిష్కారాలు చూపించాయి. వాటిలో ఇటీవలికాలంలో ప్రపంచాన్ని భయపెట్టిన కరోనా మహమ్మారి ఒకటి. ఛాతిరుగ్మతలకు సంబంధించి ఇన్‌ఫ్లుయేంజా వైరస్ దీనినే స్వైన్‌ఫ్లూ అని కూడా నామకరణంచేసారు. ఆనాడు ఈవైరస్ ప్రపంచదేశాలను భయపెట్టింది. ముఖ్యంగా భారత్‌లోను ఈ వైరస్ కారణంగా అనేకమంది చనిపోయారు. ఇందుకోసం ఓసాల్టామావీర్ అనే వ్యాక్సిన్‌ను అందుబాటులోకి తెచ్చారు. వీటికి జనరిక్ వెర్షన్లు కూడా వచ్చాయి. ఈ వైరస్ అదుపులోకి వచ్చిందనుకుంటున్న తరుణంలోనే చైనా పుణ్యమా అని మనకు కరోనాసోకింది.. వూహాన్ ల్యాబ్‌నుంచే ఈ వైరస్ వ్యాప్తి చెందిందని, బయోవార్ సృష్టించేందుకే చైనా ఈ వైరస్‌ను తెచ్చిందని ప్రపంచ దేశాల ఆరోపణల నడుమ చైనా పాలకులు ఒకదశలో వణికిన సంగతి కూడా మనందరికీ గుర్తుండే ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా 60 కోట్లమందికి పైగా ఈ వైరస్‌సోకి అందరినీ ఆసుపత్రి పాలుచేసింది. ప్రతి పదిలక్షల జనాభాలో 100 నుంచి వెయ్యికి తగ్గని కేసులు నమోదయ్యాయి. ఆసుపత్రుల్లో ఖాళీలు లేక బయటనే రోగులకు చికిత్సలుచేసిన సందర్భాలున్నాయి. కొన్ని సందర్భాల్లో అయితే ఆసుపత్రులకు రావద్దని పడకలు లేవని ఆసుపత్రులుచేసిన ప్రకటనలు ఇప్పటికీ మనం మరిచిపోలేం. కరోనానుంచి బయటపడుతున్నామనుకుంటున్న తరుణంలోనే ఆఫ్రికాదేశాలనుంచి జికావైరస్‌ను మోసుకొచ్చాం. ఇపుడు తాజాగా వైట్‌లంగ్ వైరస్ సిండ్రోమ్ వచ్చిపడింది. ఎక్కువగా యూరోప్ దేశాల్లోనే ఈ వైరస్ బయటపడింది. నెదర్లాండ్స్, ఆస్ట్రియా వంటి యూరోప్ దేశాలతోపాటు అమెరికాలోని ఓహాయొఓ దేశాల్లో కూడా ఈ వైరస్ ఎక్కువ కనిపిస్తోంది. యాంటీబయాటిక్‌లకు సైతం లొంగని విధంగా ఈ వైరస్ సోకుతున్నదని, ముఖ్యంగా మూడునుంచి ఎనిమిదేళ్లలోపు చిన్నారులకే ఈవైరస్ ముప్పు ఎక్కువని అమెరికా అంటువ్యాధుల విభాగం ఇప్పటికే హెచ్చరికలుచేసింది. స్కానింగ్ తీసిన సమయంలో తెల్లటి మచ్చలు కనిపిస్తుండటంతో ఈ బ్యాక్టీరియా నిమోనియాకు వైట్‌లంగ్ సిండ్రోమ్ అన్న పేరుపెట్టారు. చైనాలో తొంగిచూసిన ఈ వైరస్ ఇపుడు అమెరికాతోపాటు శీతల దేశాలు అధికంగా ఉన్న ఐరోపా ఖండానికి సైతం విస్తరించింది. జలుబు, తుమ్ములు, నోటి నుంచి వచ్చే తుంపర్లు, జ్వరం, మనిషిలో అసహనం పెరిగిపోవడం వంటివి ఇక్కడ కనిపిస్తాయి. ఇవన్నీ సహజసిద్ధమైన రుగ్మతలేనని పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రపంచ ఆరోగ్యసంస్థ, ఎన్సీడిసీ వంటిసంస్థలు బుజ్జగిస్తున్నా ప్రజల్లో నమ్మకం కలగడంలేదు. అందుకు తగినట్లుగానే అమెరికాలోని ఒహాయో, నెదర్లాండ్స్ ఇతర చిన్న దేశాల్లో ఈ వైరస్ కేసులు చిన్నపిల్లల్లోనే ఎక్కువ కనిపిస్తున్నాయి. ఒక్క ఓహియోలోనే 150 కేసులవరకూ నమోదు అయ్యాయి. కరోనా తరహాలోనే జాగ్రత్తలుకూడా సూచిస్తున్నారు. ఈ శ్వాసకోస రుగ్మతలకు సంబంధించిన ఈ కొత్త వైరస్‌కు కారణం కరోనా ఆంక్షలను సడలించడమేనని చెపుతున్నారు. ఆంక్షలు సడలించిన వెంటనేమాస్క్‌లు తీసివేయడం, జనసమూహాల్లో సంచారం, తరచూ చేతులు శుభ్రంచేసుకోకపోవడం వంటివే ఈ వైరస్‌కు మూలం అని చెపుతున్నారు. మైకోప్లాస్మాన్యుమోనియే అనే బ్యాక్టీరియా ఇన్‌ఫెక్షన్ ముందు చిన్న పిల్లల్లోనే ఎక్కువ వ్యాప్తిచెందుతుంది. ఈ ఏడాది మే నెలనుంచి ఈ వైరస్ అత్యంత ఉధృతంగా విస్తరిస్తున్నప్పటికీ ప్రజల్లో అంతగా అవగాహన పెరగలేదు. వీటన్నింటికీ ప్రధాన కేంద్రంచైనా అనే వినిపిస్తోంది. ఇటీవలి కాలంలోప్రపంచానికి కొత్త వైరస్‌లు చైనా నుంచే పరిచయం అవుతున్నాయనడంలో కూడా ఎలాంటి అనుమానం లేదు. ఊపిరితిత్తులను నిర్వీర్యంచేసి తెల్లటి మచ్చలతో నిత్యం సతమతం అయ్యేవిధంగా మనిషిని క్షీణింపచేస్తుంది. మందులకు సైతం అంత సత్వరమే స్పందించదని చెపుతున్న ఈవైరస్‌ను ముట్టడించకపోతే మానవాళికి మరో మహమ్మారి ముప్పు పొంచి ఉందనిచెప్పడంలో ఎలాంటి సందేహంలేదు. పరిశోధనల్లో ఈ వైరస్ కొత్తరకం కానేకాదని, బహుళ వైరస్‌లు చుట్టుముట్టిన నేపథ్యంలో వస్తున్న కొత్త బ్యాక్టీరియల్ నిమోనియా అని చెప్పుకొస్తున్నారు. చాలవరకూ ఈ కేసులు హోంక్వారంటైన్ ద్వారానే తగ్గిపోతాయని చెపుతున్నారు. మైకోప్లాస్మా నిమోనియా, స్ట్రెప్టోకోకస్ న్యుమోనియా, అడెనోవైరస్ వంటివి వ్యాప్తిచెందిన కేసుల్లో ఈ కొత్త తరహా మ్యూకస్‌ను కూడా గుర్తించినట్లు అమెరికా సిడిసి వంటి కేంద్రాలు పేర్కొంటున్నాయి. కొత్తవైరస్ కాదని, ఉపకారకం కూడా కానేకాదని చెపుతున్నా కొవిడ్ తెచ్చిన ఆరోగ్యప్రళయంతో ప్రపంచ దేశాల ప్రజలు భయపడిపోతున్నారు. గతంలో వ్యాప్తిచెందిన వివిధ వైరస్‌ల కలయిక మాత్రమేనని చైనా కొట్టివేస్తోంది. కొవిడ్‌ఆంక్షలు తొలగింపు, ఇన్‌ఫ్లుయేంజా, రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్, సార్స్ కోవ్-2 వంటి వైరస్‌ల కలయిక వల్లనే వస్తోందని, ప్రత్యేకించి తీవ్రస్థాయి చలికాలం కావడం వల్లకూడా ఈవైరస్ పెరుగుతుందని, ఆందోళన వద్దని చెపుతున్నా ప్రత్యేకించి యూరోప్ దేశాల్లో ఈ వైరస్ విలయం ఎటువైపు మళ్లుతుందో, ఎంతటి ప్రళయం సృష్టిస్తుందోనని భీతిల్లిపోతున్నారు. ఇలాంటి ప్రాణాంతక సిండ్రోమ్‌లను కట్టడిచేయాలంటే ఏ ఒక్క సంస్థ, వ్యక్తి వల్ల సాధ్యం కాదు. సమిష్టిగా ఉమ్మడి కార్యాచరణ అవసరం. కరోనాకట్టడికి అగ్రరాజ్యాలన్నీ ఏకమైఎలా కృషిచేసాయో అదే తరహా కృషిజరగాలి. ప్రభుత్వాలు ముందే మేలుకోకుంటే మానవాళికి భవిష్యత్తులో మరో ముప్పు తప్పదని ఈ వైట్‌లంగ్ సిండ్రోమ్ హెచ్చరిస్తోంది.

ఆశ ఉత్తర ధృవం, విధి దక్షిణ ధృవం. ఈ రెండింటి మధ్య ఎగిరిపడే ప్రహసనమే మానవుడు.




బాలగంగాధర్ తిలక్

మాట్లాడటం కంటే అధికంగా వినాలని, అధికంగా చూడాలని భగవంతుడు మనకు రెండుకళ్లు, రెండు చెవులు ఇచ్చి, నోరు మాత్రం ఒకటే ఇచ్చాడు.



సోక్రటీస్

## ప్రజావాక్కు



### శాశ్వత షెడ్లను నిర్మించాలి

హైదరాబాద్ మహానగరంలో బోయినపల్లి కూరగాయల మార్కెట్ దేశంలోనే అత్యంత పెద్దదిగా ఉన్నది. ఈ మార్కెట్‌కు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి కూరగాయలు ప్రతిరోజూ వస్తుంటాయి. ఈ మార్కెట్‌కు ఆనుకొని పక్కనే ఉన్న దాదాపు వంద మంది వ్యాపారులు కొంత స్థలాల్లో తాత్కాలిక షెడ్లు నిర్మించుకొని చిల్లరగా కూరగాయల క్రయవిక్రయాలు నిర్వహిస్తుంటారు. ఇవన్నీ కూడా ఒక క్రమపద్ధతిలో నిర్వహించడం లేదు. కొందరు వ్యాపారస్తులు గద్దెలనుఎత్తుగా నిర్మించుకొన్నారు. మరికొందరు గద్దెలను తక్కువఎత్తులో నిర్మించుకొని కూరగాయల వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఒక దుకాణం ముందుకు మరొక దుకాణం వెనుకకు సరైన క్రమపద్ధతిలో లేకపోవడం వలన కొనుగోలుదారులకు అమ్మకం దారులకు చాలా ఇబ్బంది కలుగుతున్నది. ఇంతేకాక ప్రతిరోజు ఉదయం పక్కనే ఉన్న పెద్ద మార్కెట్ నుండి ఈ షెడ్లకు ట్రాలీల సైకిల్ రిక్షాల ద్వారా కూరగాయాలు సరఫరా చేస్తుంటారు. ఇరుక్కురోడ్డు ఉండడం వల్ల అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

-డి. రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

### జీతాలు సకాలంలో చెల్లించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పదమూడు లక్షలమంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు, పెన్షన్లు అందక నెలసరి జీతాల కోసం, పెన్షన్ల కోసం రోజుల తరబడి ప్రతినెల ఎదురు చూడవలసి వస్తోంది. దీంతో ఉపాధ్యాయులు, ఉద్యోగులు వారి నెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకు పెనాల్టీలు చెల్లించవలసి వస్తోంది. గత నాలుగు సంవత్సరాలుగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు, కార్మికులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు ప్రతినెలజీతాల కోసం ఎదురుచూడడం నెలసరి వాయిదాలు చెల్లించలేక బ్యాంకులకు పెనాల్టీ కట్టడం సాధారణ ప్రక్రియ అయిపోయింది. ఈ పరిస్థితులు ఎప్పుడు మారుతాయా అని అందరూ ఎదురుచూస్తున్నారు.

-వి.సురేష్, నెల్లూరుజిల్లా

### నినాదంగానే మిగిలిన నిరుద్యోగం

పేదరికం నిరుద్యోగం పరస్పర ప్రభావిత అంశాలు. పేదరికం, నిరుద్యోగానికి దారితీస్తే నిరుద్యోగం పేదరికాన్ని విస్తృత పరుస్తుంది. నిరుద్యోగ సమస్య సామాజిక సమస్యగా పరిణమించింది. నిరుద్యోగ యువత సామాజిక అశాంతికి దారితీయడం శోచనీయం. దేశ యువత నిరాశ నిస్పృహల్లో చిక్కుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు యువతకు ఉపాధి కల్పించే మార్గాలు అన్వేషించాలి.

-ఎన్. కనకయ్య, హైదరాబాద్

### ధరల పట్ల అప్రమత్తత అవసరం

దేశీయంగా పంచదార ధరలు పెరుగుతుండడం పట్ల ప్రభుత్వం అప్రమత్తం కావాలి. అతివృష్టి, అనావృష్టిల కారణంగా ఇసారి చెరకు ఉత్పత్తి తగ్గిందని, ఈ ప్రభావం రాబోయే రోజులలో పంచదార ధరలపై గణనీయంగా పడుతుందని క్రిసిల్ రిపోర్టు ప్రకటించింది. ఇప్పటికే కిలో ఒక్కింటికి గత రెండు నెలలో 10-15శాతం దాకా ధరలు పెరిగాయి. అదను చూసుకొని కొందరు దళారులు పంచదార అక్రమ నిల్వలకు పాల్పడుతూ సరఫరా తగ్గినప్పుడు ధరలు పెంచే యోచనలో ఉన్నారు. ఇటీవల బియ్యం, గోధుమలు, టమోటా, ఉల్లి పంటల విషయంలో ఇదే జరిగింది. కాబట్టి ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసి పంచదార ధరలకు రెక్కలు రాకుండా జాగ్రత్త పడాలి. ఇప్పటి నుండే పంచదార ఎగుమతులను నిషేధిస్తే దేశీయంగా కొరత ఏర్పడదు. అంతేకాకుండా కల్తీ పంచదార తయారీదారులపై కూడా ప్రభుత్వం కొరడా ఝుళిపించాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజాధనం వృధా!

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటిల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటుచేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలనసాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు. కనీసం ఆవ్యర్థాలను కూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యంచుకుంటున్నారు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చేనేతకు పూర్వవైభవం కల్పించాలి

ఒకనాటి మన జాతిపిత మహాత్ముడి పిలుపుతో అప్పటి ప్రజానీకంఖాదీ ధరించడాన్ని ఒకహుందాగా, రాజసంగా భావించడమే కాక అది అంచెలంచెల దేశభక్తికి ఒక చిహ్నంగా భావించేవారు. కానీ కాలక్రమేణా అనేక రకాల ఫ్యాషన్ దుస్తులు రంగప్రవేశం చేయడంతో ఖాదీబట్టలకు ఉన్నప్రాధాన్యత క్రమక్రమంగా తగ్గుతూ వచ్చింది. దీంతో ఒక్కసారిగా చేనేత కార్మికుల జీవితాలు అస్తవ్యస్తంగా తయారై చివరకు వారి ఉనికే ప్రశ్నార్థకంగా మారే దౌర్భాగ్య పరిస్థితి దాపురించింది.

-బి. మధు, నంద్యాలజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విద్యారంగంలో కృత్రిమ మేథ పాత్ర

**ఇప్పటికే కొన్ని కార్పొరేట్ పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు తమ సంస్థలలో బోధనలో అడ్మినిస్ట్రేషన్‌లో కృత్రిమ మేధస్సును విజయవంతంగా అమలు చేస్తున్నాయి. కరోనా తర్వాత భారత ప్రభుత్వం సైతం డిజిటల్ విద్యకు ప్రాముఖ్యత ఇస్తున్నది. అందులో భాగంగా స్వయం ప్రభ, నేషనల్ డిజిటల్ లైబ్రరి సాంకేతిక ఆధారిత అభ్యసన, ఇతర డిజిటల్ బోధన సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. యూజిసి కూడా కృత్రిమ మేధస్సును ఉన్నత విద్యతో అనుసంధానం చేయడంపై దృష్టి పెట్టింది.**

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

దేశాభివృద్ధికి దోహదపడే ప్రకృతి సిద్ధమైన భౌతిక వనరులతోపాటు మానవ వనరుల లభ్యత కూడా కీలకమైనది. ప్రస్తుతం ప్రపంచ దేశాలతో పోలిస్తే మనదేశంలో అరుదైన యువశక్తి విలువైన వనరుగా మనకు లభిం చింది. ఆ యువతను అన్నివిధాల సమర్థవంతంగా తీర్చిదిద్దే శక్తి నాణ్యమైన విద్యారంగానికి మాత్రమే ఉంది. గడిచిన దశాబ్దకాలం లో మనదేశ యువతను కూడా ప్రపంచవ్యాప్తంగా శాస్త్ర, సాంకే తిక రంగాలలో వస్తున్న పరిణామాలకు తగినట్టు తీర్చిదిద్దే అవశ్య కత ఏర్పడింది. దీనికోసం నూతన విద్యావిధానం 2020పెద్దపీట వేసింది. ఇటీవల కాలంలో శాస్త్రసాంకేతిక విజ్ఞాన రంగంలోకి 'కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) అనేది వేగంగా దూసుకొస్తుంది. గడిచిన రెండేళ్లలో దీన్ని ఇతర రంగాలతోపాటు విద్యారంగంలోకూడా ఉపయోగిస్తున్నారు. సాధారణభాషలో సామాన్యులకు అర్థం అయ్యేలా చెప్పాలంటే కృత్రిమ మేధస్సు అనేది ఒక రకమైన కంప్యూటర్ బ్రేయిన్ కలిగిన మర మనిషిగా చెప్పుకోవాలి. ఎలాగైతే వ్యక్తులు బయట ప్రపంచాన్ని చూసి అనేక విషయాలను స్వయంగా నేర్చుకుంటారో అదే తరహాలో కంప్యూటర్ కూడా తనకుతానుగా అనేక భాషలను విషయాలను వేగంగా నేర్చుకొని, స్వయంగా ఆలోచించి పని చేయగలగడాన్నే కృత్రిమ మేథ అంటున్నారు. ఇప్పటివరకు మనకు తెలిసింది ఏమిటంటే కంప్యూటర్‌కు ప్రోగ్రామర్ ప్రోగ్రామ్‌ను క్రియేట్ చేసి ఇస్తే దాన్ని మాత్రమే అది సమర్థవంతంగా ఎగ్జిక్యూట్ చేస్తుంది. కానీ ఇప్పుడు కృత్రిమమేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)అనేది అలాంటిది మాత్రమే కాదు. ఒక పనిని రిపీటెడ్‌గా చేయడం ద్వారా అన్ని ఇంకా మెరుగైన విధంగా, మంచిగా చేసేందుకు అది స్వయంగా ఆలోచిస్తుంది. తన తప్పులను తానే సరిచేసుకుంటూ ఆపనిని మరింత సమర్థవంతంగా ఎలా పని చేయాలో అదేస్వయంగా నిర్ణయాలను తీసుకుని అమలు చేసింది. వ్యక్తి మెదడు మాదిరిగానే కృత్రిమ మేధస్సు కూడా స్వయంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకొని పనిచేసే యంత్రం. వ్యక్తి మెదడులో కొన్ని లక్షల న్యూ రాలతో సంబంధం కలిగి ఉన్నట్లు అది కూడా ప్రపంచ నెట్‌వర్క్‌తో కనెక్ట్ అయి ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలి అంటే అది 'మనిషిలాగా ఆలోచించి పనిచేయగలిగిన ఒక యంత్రం. దీన్ని మొదట 1956వ సంవత్సరంలో జాయిన్ మెకార్తి అనే అమె రికన్ శాస్త్రవేత్త రూపొందించాడు. ఇటీవల అమెరికా, చైనా, జపాన్, ఇజ్రాయెల్ మొదలైన దేశాలలో బాగా విస్తరిస్తుంది. ఈ రంగంలో గూగుల్, మైక్రోసాఫ్ట్, యక్స్ మొదలైన సంస్థలు అనేక పరిశోధనలు చేస్తూలోపాలు సవరించుకుం టూ ఒక దానితో మరొకటి పోటీపడుతూ ముందంజలో దూసుకుపోతున్నాయి. గ్లోబల్ ఎ.ఐ నివేదిక 2023 ప్రకారం ప్రపంచ దేశాలలో కృత్రిమ మేథ సాంకేతికత నైపుణ్యఅభివృద్ధిలో ఇండియా ప్రథమ స్థానంలో ఉండగా అమెరికా, జర్మనీలు తర్వాతస్థానాల్లో ఉన్నాయి. 2025 నాటికి మన దేశంలో మేధస్సు మార్కెట్ విలువ సుమారు 7.8 బిలియన్ డాలర్లకు చేరుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. కృత్రిమ మేధస్సును మనదేశంలో ఆరోగ్యం, వ్యవసాయం, సైబర్ సెక్యూరిటీ, ఎలక్ట్రానిక్ మీడి యా, ఆటోమొబైల్స్, ఈ కామర్స్, బ్యాంకిం గ్ భారీ పారిశ్రామిక రంగాలవంటి రంగాల్లో ఎక్కువగా వాడు తున్నారు. ఇటీవల విద్యారంగంలో బోధన, అభ్యాసన రంగంలో ఎ.ఐ సాంకేతికతను జోడించడం



కీలకమైన పరిణామం. విద్యారంగంలో విషయం (సబ్జెక్ట్), ఉపాధ్యాయుడు, విద్యార్థిమధ్య ప్రత్యక్ష సంబంధం ఉంటుంది. కనుక విద్యారంగం లో (ఎ.ఐ)కితావులేదు అని ఇటీవల కొందరు సంప్రదాయ వాదుల నుండి భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. కానీ ఆ వాదనలో ఎంతమాత్రం పసలేదు. హేతుబద్ధత లేదు. 'అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేం' అలాగే ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగా లలో వేగంగా విస్తరిస్తున్న కృత్రిమ మేథ అనే సాంకేతిక విజ్ఞానవిప్లవాన్ని అడ్డుకోవడం ఎవరితరంకూడా కాదు. పైగా వాంఛనీయం అంతకన్నా కాదు. దీనిద్వారా విద్యార్థికి అనేక ప్రయోజనాలున్నాయి. చిన్నతనం నుంచి సాంకేతికతను అభివృద్ధి పరుచుకుంటూ వస్తున్నటువంటి నేటి తరానికి కృత్రిమ మేధస్సు ద్వారా అభ్యసించడం మరింత సులువు అవుతుంది. విద్యార్థికి ఈ పరిజ్ఞానం ద్వారా పర్సనల్ లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్, అడాప్టీవ్ లర్నింగ్ ఎక్స్‌పీరియన్స్ పొందుతాడు. విద్యార్థులలో లెర్నింగ్ క్యూరియాసిటీని పెంచుతుంది. 'ఎ.ఐ' ద్వారా నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇస్తుంది. ఈ అర్టిఫీ షియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో ఒకే సమయంలో అనేకమంది విద్యార్థుల ఆలోచన శైలిని, అభ్యాసనా రీతులను, ప్రతిభావిశేషాలను అంచనా వేయడానికి టీచర్‌కు తోడ్పడుతుంది. విద్యార్థుల అభ్యాసనా ప్రక్రియలను గ్రాఫ్లు, చార్టులు మల్టీ డైమెన్షల్‌లో రూపొందించడానికి అధ్యాపకుడికి ఉపకరిస్తుంది. రియల్ టైం ఫీడ్బ్యాక్ పరిజ్ఞానం ద్వారా ఇది సాధ్యపడుతుంది. అంతేకాకుండా వివిధరకాల విద్యాసంబంధ సమస్యలపై కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడానికి అధ్యాపకుడికి, స్కూల్ మేనేజ్‌మెంట్‌కు కూడా తోడ్పడుతుంది. తక్కువ సమయంలో తక్కువఖర్చుతో, తక్కువ శ్రమతో అనేక విషయాలపై అవగాహన పెరుగుతుంది. పరిశోధనా రంగంలో రీసర్చ్ స్కాలర్లకు బాగా ఉపయోగపడుతుంది. విషయసేకరణ, సమస్యల విశ్లేషణ దోహదం చేస్తుంది. పరిశోధనా సమయం కలిసివస్తుంది. కృత్రిమ మేధస్సుతో కూడుకున్న కొన్ని సాంకేతికతలను ఇప్పటికే కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విరివిగా ఉపయోగిం చుకుంటున్నాయి. వాటిల్లో ముఖ్యమైనవి చాట్‌బాట్, వర్చువల్‌రియాల్టీ మొదలైనవి కృత్రిమ మేధస్సు అధ్యాపకునికి, విద్యార్థికి, పరిశోధకులకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది. ముఖ్యంగా విద్యార్థుల అభ్యాసనా సమస్యలను, రీతులను మూల్యాంకనం చేయడం, గ్రేడింగ్‌చేయడంలో, విద్యార్థుల ఫీడ్‌బ్యాక్‌ను అంచనా వేయడం వంటి విషయాలను సులభతరం చేస్తుంది. విద్యార్థి అభ్యసనా తీరును గమనించి తన బోధనను మెరుగుపరచుకోవడానికి అధ్యా పకునికి ఈ పరిజ్ఞానం చాలా కీలకమైనది. లెర్నింగ్ మేనేజ్‌మెంట్‌సిస్టం ద్వారా పాఠశాల నిర్వాహణలో అన్ని విభాగాలనూ ఆన్‌లైన్‌కార్యకలాపాల ద్వారా తక్కువ సమయంలో సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చు. తల్లిదండ్రులకు వేలమంది విద్యార్థుల పురోగతిని తెలియచేయడం, వివిధ విద్యా సంబంధిత నివేదికలను రూపొందించడం వంటివి వేగంగా కచ్చిత ఫలితాలతో రూపొందిం చవచ్చు. విద్యార్థులలో అధ్యాపకులలో గల కవులు, కళాకారులు, చిత్రలేఖకులకు మొదలైనవారి క్రియేటివిటీకి ఈ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బాగా తోడ్పడుతుంది. బిగ్ డేటా లోతైన విశ్లేషణకు, గణిత సమస్య పరిష్కారానికి, గణాంకాల సంక్లిష్టతల పరిష్కారాలకు, అంతరిక్ష, పరిశోధనలకు, రక్షణరంగాలకు వివిధ పరిశ్రమలలో లోపరహిత నాణ్యమైన వస్తుఉత్పత్తికి ఎ.ఐ.విరివిగా ఉపయో గపడుతుంది. ముఖ్యంగా విద్యారంగంలో కీలకమైన బోధన, అభ్యాసన, మూల్యాంకన, పరిశోధనా రంగాలలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రోబోటిక్స్‌సాంకేతికత ప్రస్తుత తరానికి అనివార్యం. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇద్దరికి నేర్చుకునేందుకు రోబోలు అద్భుతమైన వనరులుగా ఉపయోగపడతాయి. ●

# శబ్దకాలుష్యం జీవమనుగడకు ప్రమాదం

దుంగ జయరాం

ప్రపంచ ఆరోగ్య సంస్థ జీవులకు ప్రమాదం కలిగించే ఎటువంటి శబ్దాన్నయినా శబ్దకాలుష్యం అంటారని, 65 డెసిబెల్స్ కంటే ఎక్కువ శబ్దాన్ని శబ్దకాలుష్యంగా పరిగణించాలని తెలిపింది. శబ్దం తీవ్రతను డెసిబెల్స్ అనే ప్రమాణాలతో కొలుస్తారు. డబ్ల్యుహెచ్ఓ ఈ శబ్దతీవ్రత నివాస ప్రాంతాలలో 55 డిబి వరకు ట్రాఫిక్‌లో 70 డిబి వరకుఉండొచ్చని తెలిపింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ కాలుష్యం పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి ముప్పును కలిగించడమే కాక వారి విద్యాభ్యాసం పైనా, ప్రవర్తనపైనా ప్రతికూల ప్రభావాలను చూపుతుందని, బిగ్గర శబ్దం మానవులలో శాశ్వత వినికిడి లోపాన్ని, అల్జీమర్స్, అధిక రక్తపోటు, హృదయ సంబంధ వ్యాధులు, జీర్ణకోశ వ్యాధులు, ఒత్తిడి, చిరాకు, కోపం వంటి మానసికమైన సమస్యలు కలుగచేస్తాయని తెలిపింది. దీనివలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉంది. ఎక్కువ శబ్దాలు కలిగించే కారకాల చుట్టుపక్కల పరిసరాలలో వివిధ రకాల పనులు చేసేవారు ఏకాగ్రతను కోల్పోవడం వలన చేసేపనిలో నాణ్యత తగ్గుతుందని, పాఠశాలలో విద్యార్థులు చదువుపై దృష్టిపెట్టలేరని, రాత్రివేళల్లో జనావాసాలలో ప్రజలకు నిద్రాభంగం కలుగునని, పెద్ద శబ్దానికి గురికావడం వల్ల అధికరక్తపోటు, గుండెజబ్బులు, నిద్ర భంగం, ఒత్తిడి వంటివి కలుగుతాయని, ఈ కాలుష్యం ప్రజలలో ఎనిమిది శాతం మందికి గుండెపోటు, రెండు శాతం మందికి రక్తపోటు కలిగిస్తాయని, శబ్ద తీవ్రత ఒక డెసిబెల్ పెరిగితే గుండె, మెదడు వ్యాధుల ప్రభావాన్ని 0.17 నుండి 0.66 శాతం పెంచుతుందని అంతర్జాతీయ అధ్యయనాలు తెలుపుతున్నాయి. జంతువులు ఆహార అన్వేషణ కొరకు, తోటి జాతులను ఆకర్షించడం కోసం, ప్రమాదం ఎదురైనప్పుడు జంతువులు రకరకాల శబ్దాలు చేస్తాయి. శబ్ద కాలుష్యం ఇటువంటి పనులకు అంతరాయం కలిగిస్తుంది. ఇది వాటి మనుగడ మీద ప్రభావితం చేసి జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తుంది. సముద్రాలలో నావికా సోనార్ పరికరాలు 235 డిబి వరకు ఉండడం వలన తిమింగలాలకు హాని కలిగిస్తుంది. భూకంప సర్వేలు, చమురు లేదా గ్యాస్ నిక్షేపాల కోసం వెతుకుతున్న ఓడలు, చమురు లేదా గ్యాస్ నిక్షేపాల కోసం వెతుకుతున్న ఓడలు, సముద్ర జంతువుల చెవులను దెబ్బతీస్తున్నాయి. రవాణా వాహనాలైన బైకులు, కార్లు, బస్సులు, లారీలు, ట్రాక్టర్లు మన పరిసరాల్లో ఉండే గాడ్జెట్‌లు, గృహోపకరణాలు, సంగీత వాయిద్యాలు, లౌడ్‌స్పీకర్ పారిశ్రామిక ప్రాంతాలలో యంత్రాల వలన కలిగే అధిక తీవ్రత శబ్దాలు, డి.జె స్పీకర్లు నుండి తీవ్రమైన శబ్దం, బుల్లెట్ బైక్‌ల నుండి వచ్చే శబ్దం, జనరేటర్లు, మైనింగ్, భవననిర్మాణాలు, బాణాసంచాలు, రైళ్లు, విమానాల నుండి వచ్చే శబ్దాలు ఈ కాలుష్యానికి కారకాలుగా నిలుస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం యు.ఎన్.ఈ.పి విడుదల చేసిన ఫ్రాంటియర్ 2022 నివేదిక దక్షిణాసియాలో 13శబ్దకాలుష్య నగరాలను గుర్తించింది. ఇందులో ఐదు నగరాలు మనదేశంలోనే ఉన్నాయి. మనదేశంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మొరాదాబాద్ అత్యధికంగా 114 డిబిలతో మొదటిస్థానంలో, కోల్‌కతా 89 డిబి, ఆసన్సోల్ 89డిబి, జైపూర్ 84 డిబి, ఢిల్లీ 83 డిబిలతో తరువాత నాలుగుస్థానాల్లో ఉన్నాయి. ముందుగా డి.జె బాక్సు వినియోగించేవారిపై చర్యలు తీసుకోవాలి. వాహనాలలో అధిక తీవ్రత కలిగిన హార్మోన్లు, ఆటోలు, ట్రాక్టర్లలో లౌడ్ స్పీకర్ల వినియోగం నిషేధించాలి. బోధనాసంస్థలు, ఆస్పత్రులు మొదలైన బహిరంగ ప్రదేశాల్లో హారన్ మోగించడాన్ని నిషేధించాలి. వాణిజ్య, ఆస్పత్రి, పారిశ్రామిక భవనాలలో, తగినంత ధ్వని నిరోధక వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సంగీత వాయిద్యాల ధ్వనిని కావాల్సిన పరిమితులకు నియంత్రించాలి. దట్టమైన చెట్లు శబ్దకాలుష్య నివారణలో ఉపయోగపడతాయి. కావున వీటినిరోడ్లు, పరిశ్రమల ఆవరణంలో పెంచాలి. అటవీ, పర్వత, మైనింగ్ ప్రాంతాల్లో పేలుడు పదార్థాలను ఉపయోగించరాదు. చట్టాలను అతిక్రమించినవారిపై కఠినచర్యలుతీసుకోవాలి. ప్రజలు సామాజిక బాధ్యతతో శబ్ద కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేపట్టాలి. ●

# పాలమూరు ప్రాజెక్టులో లక్ష్మీదేవిపల్లికి అన్యాయం చేయొద్దు!

మన్నారం నాగరాజు

కాలం మనకు గొప్పఅవకాశాన్ని ఇచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని సీమాంధ్ర పెట్టుబడిదారుల పాలనలో మగ్గిపోతున్న మన తెలంగాణ నేల విముక్తి కోసం పోరాడే అవకాశం పొందాం. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాం. కృష్ణా నదిలో అందుబాటులో ఉన్న 811 టిఎంసిల జలాల్లో తెలంగాణకు 69శాతం దక్కాలి. కానీ అనాలోచితంగా చేసిన సంతకంతో 37శాతం అంటే 299 టిఎంసిలు మాత్రమే పొందగలిగాం. ఎపి 63 శాతం అంటే 512 టిఎంసిలు దక్కించుకుంది. మరోవైపు 299 టిఎంసిలను కూడా ఈ తొమ్మిదేళ్లలో ఏ సంవత్సరం పూర్తిగా వినియోగించుకోలేకపోయాం. అదే ఎపిలో నీటి వినియోగం కేటాయింపు మించి 647 టిఎంసిలుగా ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టుతో పోలిస్తే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధుల కేటాయింపులోనూ వివక్ష స్పష్టంగా కనిపిస్తున్నది. ఈ ప్రాజెక్టు నీటి లిఫ్టింగ్ సామర్థ్యాన్ని కూడా రెండు టిఎంసిల నుంచి ఒక టిఎంసికి తగ్గించారు. ప్రాజెక్టులో 1,2 పంపులను మాత్రమే పూర్తి చేశారు. నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ నివారణకు చేపట్టిన డిండి ప్రాజెక్టుది సైతం ఇదే పరిస్థితి. తుమ్మిళ్ల, గట్టు, తదితర ఎత్తిపోతల పథకాలు పూర్తి చేయడంపై కూడా శ్రద్ధ చూపలేదు. ఆర్డీఎస్‌ను పూర్తిగా వినియోగానికి తేలేదు. కల్వకుర్తి ప్రాజెక్టు కింద ఆయకట్టుకు నీళ్లు ఇవ్వకుండా చెరువులు, కుంటలు, ఇతర రిజర్వాయర్లకు నీటిని వదిలి నీళ్లు చూపిస్తూ జనాన్ని భ్రమల్లో ముంచుతున్నారు. ఎస్ఎల్ బిసి టన్నెల్ పనులు ఎక్కడివక్కడే ఉన్నాయి. తెలంగాణ రాకముందు చేపట్టిన కల్వకుర్తి (40 టిఎంసిలు), ఎస్ఎల్‌బిసి (40 టిఎంసిలు), నెట్టెంపాడు (25 టిఎంసిలు) ప్రాజెక్టులు పూర్తిచేయడంలో వినియోగించుకోలేకపోయింది. పాలమూరు-రంగారెడ్డి (90 టిఎంసిలు) డిండి (30 టిఎంసిలు) ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా పనులు చేయకపోయింది. పోతిరెడ్డిపాడు, ఇతర ప్రాజెక్టుల ద్వారా కేటాయించిన నీటిని మించి బేసిన్ ఆవల ఉన్న రాయలసీమకు అక్రమంగా తరలించుకునే ప్రయత్నంలో ఉందిఏపి. రాయలసీమలో 364 టిఎంసిల స్టోరేజీతో పలు రిజర్వాయర్లను నిర్మించుకుంది. పోతిరెడ్డిపాడు విస్తరణ (14 గేట్ల నుంచి 24 గేట్లుకు 40వేల నుండి 80వేల క్యూసెక్‌కు) రాయలసీమ లిఫ్ట్ (రోజుకు 3.0 టిఎంసిలు) ద్వారా రోజుకు 1100 టిఇఎంసిల కృష్ణాజలాలను తరలించే ప్రణాళికలు వేగంగా అమలవుతున్నాయి. ఈ తొమ్మిదేళ్లలో మన రాష్ట్రంలో కృష్ణానది ఒడ్డునున్న అన్ని ప్రాజెక్టులు కలిపి కూడా రోజుకు ఒక్క టిఎంసి మించి నీటిని తరలించే ఏర్పాట్లు చేసుకోలేదు. నీటి వినియోగంలో తెలంగాణ ఎంత వెనుకబడి ఉందో దీన్ని పరిశీలిస్తే అర్థమవుతుంది. ఇదే నిర్లక్ష్యం కొనసాగితే దక్షిణ తెలంగాణ త్వరలోనే ఎడారిగా మారే ప్రమాదం ఉంది. హైదరాబాద్ తాగునీటికి కూడా నీటి కొరత ఏర్పడే ముప్పు ఉంది. షాద్‌నగర్ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతున్నది. ఈ ప్రాజెక్టు 2015 జూన్ 11న మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూర్ మండలం కరివెన గ్రామంలో శంకుస్థాపన జరిగింది. ప్రాజెక్టును పూర్తిస్థాయిలో రీ-డిజైన్‌చేసిన సంగతి తెలిసిందే. జూరాలముందు భాగం నుంచి కాకుండా శ్రీశైలం ప్రాజెక్టు ముందుభాగం నుంచి నీటిని ఎత్తిపోయడానికి (లిఫ్ట్) చేయడానికి ఉద్దేశించారు. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టు ముందుభాగంలో రేగుమానుగడ్డ వద్ద కల్వకుర్తి ఎత్తిపోతల పథకప్రాంతానికి ఉత్తరం వైపున పాలమూరు ఎత్తిపోతలకు సర్కారు శ్రీకారం చుట్టిన విషయమూ విదితమే. అక్కడి నుంచే కొయిల్ సాగర్‌కు మూడు టిఎంసిల నీళ్లు ఇవ్వాలి. జూరాలకు మొదట పంచెదిన్నెలపాడు లిఫ్ట్ ద్వారా కొయిల్‌సాగర్‌కు నీళ్లు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించారు. దీంతో ఈలిఫ్ట్ మూలంగా ఏడులక్షల నుంచి 12.30 లక్షల ఎకరాలకు ఆయకట్టు పెరిగిందని అధికారిక అంచనా. మహబూబ్‌నగర్‌లో 4,13,167ఎకరాలు, వికారాబాద్‌లో 3,22,375, నాగర్‌కర్నూల్‌లో 1,00,014, రంగారెడ్డిలో 3,63,900, నల్గొండలో 30వేలు, వనపర్తిలో 44వేలఎకరాలు ఉంది. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం 26,851 ఎకరాల భూమిని సేకరించాలి. ఇందులో పట్టాభూమి 21375 ఎకరాలకు గాను 15,571 ఎకరాలు, ప్రభుత్వ భూమి 5,475 ఎకరాలకు 4,646 ఎకరాలను సేకరించారు. అధికారిక లెక్కల ప్రకారం ఇప్ప టివరకు 40వేల కోట్లు ఖర్చుపెట్టారు. సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ప్రకారం రూ. 49,595 కోట్ల నిధులు అవసరమని ప్రభుత్వ లెక్క. గత 2019 మార్చి నాటికి రూ.4,872 కోట్లు ఖర్చయింది. 2020-21లో రూ.800 కోట్లు వ్యయంచేశారు. మొత్తం ఇప్పటి దాకా రూ.5,672కోట్లు వ్యయంచేశారు. 2021-22లో రూ.960 కోట్లుఇచ్చారు. కాగా ఈ ప్రాజెక్టు నిర్మాణం సాధ్యంకాదని అంటున్న వారు లేకపోలేదు. కాగా ప్రస్తుతం ఖర్చు రూ.60వేల కోట్లఅంచనా వ్యయం ఎక్కువ కావడంతోపాటు 2,800 మెగావాట్ల విద్యుత్ అవసరమని చెబుతున్నారు. మొదటి ప్రాజెక్టును రీడిజైన్‌తో 165 అడుగులఎత్తుకు అదనంగా నీటిని తోడాల్సివస్తున్నది. 75 మీటర్లు ఉండాల్సిన ఆయ కట్టుకాలువ 103కిలోమీటర్ల దూరం పెరిగింది. పైగా శ్రీశైలంలో 840 అడుగుల నీరు ఉన్నప్పుడే ఈ పథకంతో ఉపయోగం. ప్రస్తుతం శ్రీశైలం నుంచి అన్ని అవసరాలకు గాను రోజుకు ఎనిమిది టిఎంసిలు వాడుకుంటున్నారు. యేడాదిలోరెండు, మూడు నెలలు మాత్రమే ఈ పథకానికి నీటిలభ్యత ఉంటుంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు నీరు రావడానికి జూరాలద్వారానే సాధ్యం. అక్కడి నుంచి 70నుంచి 80 టిఎంసిల నీటిని తోడడానికి అవకాశాలున్నా యి. ఈ ప్రాజెక్టు చిన్నదేకానీ ఎగువ నుంచి నీరు వస్తుంది. పైగా వరదలు వచ్చినప్పుడు జూరాల ద్వారా ఇతర ప్రాజెక్టులనూ నింపు కోవచ్చు. అంచనావ్యయం కూడారూ. 40వేల కోట్లల్లో రూ. 10వేల కోట్లు తగ్గుతుంది కూడా. గతంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను రీ-డిజైన్ చేయడం మూలనా రాష్ట్ర ప్రజలపై వేలకోట్లు అదనపు భారంపడే అవకాశముందని సాగునీటి రంగ నిపుణులు చెబుతున్నారు. సాంకేతిక విషయాలు పట్టించుకోకుండా ప్రభుత్వాలు ఏ విధంగా కావాలని కోరితే ఆ విధంగా ఇంజినీర్లు డిపిఆర్లను తయారు చేయడం మూలంగా నష్టం జరుగుతున్నది. వ్యాప్‌కోస్ ఇచ్చిన నివేదికే ఇందుకు సాక్ష్యం. ఆ రిపోర్టుల్లో శాస్త్రీయత లేదని ప్రస్తుత ప్రభుత్వం వాదిస్తున్నది. కానీ దీనిపై సాగునీటిరంగ నిపుణులతో ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ ప్రభుత్వం చేపట్టలేదు. బడ్జెట్‌లో కేటాయింపులే గాక ఆయా సంస్థల ద్వారా ప్రాజెక్టుల కోసంతెచ్చిన అప్పును లెక్కవేస్తే రూ.80వేలకోట్లు. మహబూబ్‌నగర్ జిల్లాలో కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పథకాల కింద కాలువల పనులను చేపట్టకపోవడం, ప్రాజెక్టులను పూర్తిచేయకపోవడం మూలంగా జిల్లా ప్రజలకు సాగునీరు ఇస్తామన్న ప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. నిర్మాణంలోనున్న ప్రాజెక్టుల కాలాన్ని పొడిగించకుండా నిర్దిష్ట సమయంలోగా పూర్తిచేసి రైతులు, ప్రభు త్వానికి ఆదాయం రాబట్టాల్సి ఉంది. 2003లో కృష్ణామిగులు జలాల పంపిణీ కోసం బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ నియమించిన సంగతి తెలిసిందే. 2010లో ఆ ట్రిబ్యునల్ మధ్యంతర తీర్పును వెలువరించింది. ఇది న్యాయసమ్మతంగా లేదని అప్పుడే తెలంగాణ ప్రభుత్వం చెప్పింది. 2010లో ఎపి సుప్రీంకోర్టుకు వెళ్లింది. 2014లో తెలంగాణ ఆవిర్భావం జరిగింది. తెలుగు రాష్ట్రాల మధ్య సమస్యలు పరిష్కారం కావాల్సి ఉంది. సుప్రీంకోర్టులో కేసు ఉపసంహరించుకుంటే సమస్యను పరిష్కరిస్తామని చెప్పిన కేంద్రం, ఆ సంగతిని విస్మరిస్తున్నది. కృష్ణాజలాల పంపిణీ కోసం కొత్త ట్రిబ్యునల్ నూ ఏర్పాటు చేయలేదు. ఇది పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘించడమే అవుతుంది. ఈ ప్రాజెక్టు లక్ష్యం 12.50 లక్షల ఎకరాలకు ఆయకట్టుగా స్థిరీకరించడం అనివార్యం. నిజాం నియంతృత్వ కబంధ హస్తాల నుంచి బయటపడ్డ తర్వాత హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు షాద్‌నగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అటువంటి నియోజకవర్గానికి అన్యాయం జరుగుతుంటే అందరూ మౌనంగా తిలకించడం కడుశోచనీయం. ఈ నియోజకవర్గంలోని షార్మా కంపెనీల నుంచివెలువడే కాలుష్యంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. దానికితోడు ఈనీటి విషయంలోనూ అన్యాయం జరిగితే వారి ఇబ్బందులు అరణ్యరోదన అవ్వాల్సిందేనా? గత ప్రభుత్వాలు రూపొందించిన ప్రాణహిత, చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులు పూర్తయితే షాద్‌నగర్ నియోజకవర్గం సస్యశ్యామలంగా మారేది. ఇప్పటికైనా వచ్చే ప్రభుత్వాలు షాద్‌నగర్ ప్రజలు, రైతాంగం కోసం ఈ ప్రాజెక్టు పనులు అక్కడ కూడా చేపట్టాలి. ●

## ప్రభుత్వానికి ముందుంది మొసళ్ల పండగ : 'ప్రత్తిపాటి'

**పిఠాపురం నియోజకవర్గంలో 'యువగళం' ఏర్పాట్లను పర్యవేక్షించిన జోన్2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి**

చిలకలూరిపేట,డిసెంబర్3,ప్రభాతవార్త: నాలుగున్నర సంవత్సరాలుగా ఇష్టారాజ్యంగా చెలరేగుతున్న సిఎం జగన్‌కు ముందుంది మొసళ్ల పండుగ అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు, జోన్2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం పిఠాపురం నియోజకవర్గంలో యువగళం ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. అనంతరం పిఠాపురం యండపల్లి జంక్షన్‌లోని శిబిరం నుంచి 216వరోజు జరుగుతున్న పాదయాత్రలో టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌తో కలిసి పాల్గొన్నారు. యాత్ర రూట్ ఏర్పాట్లను ప్రత్తిపాటి దగ్గరుండి పర్యవేక్షించారు. కొత్తపల్లి నంది విగ్రహం



వద్ద నాయి బ్రాహ్మణులు, ఉప్పాడ ప్రధాన సెంటర్‌లో చేనేత కార్మికులతో లోకేష్ సమావేశ ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగానే అమీనాబాద్ సెంటర్, మూలపేట సెంటర్‌లో మత్స్యకారులతో లోకేష్ సమావేశమయ్యారు. మధ్యాహ్న భోజన విరామం అనంతరం పొన్నాడ పంచాయతీ శీలంవారిపాకలు జంక్షన్‌లో జరిగిన దళితగళం సభ ఏర్పాట్లను ప్రత్తిపాటి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన కూటమి ప్రకటన, లోకేష్ యువగళం పాదయాత్రతోనే మతిస్థిమితం కోల్పోయిన జగన్‌కు క్రమంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు మింగుడు పడటంలేదన్నారు. ఇప్పటికే జగన్ ఓటమి ఖాయమైందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. ఇంతకాలంగా తెలుగుదేశం పార్టీ, టిడిపి నాయకులను, చంద్రబాబును ఎంత వేధించారో అంతకు అంత మూల్యం చెల్లించుకోవాడానికి సిద్ధంగా ఉండాలని ఆయన వైసిపి ప్రభుత్వాన్ని ప్రత్తిపాటి తీవ్రంగా హెచ్చరించారు. విధ్వంసక అరాచక పాలనతో రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన సిఎం జగన్ పని అయిపోయిందని, వచ్చే ఎన్నికల్లో ఆయన ఇంటికి పోవడమే మిగిలిందని ప్రత్తిపాటి తెలిపారు. రాష్ట్ర ప్రజలంతా ముక్తకంఠంతో నిన్ను భరించలేం జగన్, బై బై జగన్ అంటున్నారని ప్రత్తిపాటి అన్నారు. శిశుపాలుడు వంద తప్పులు చేస్తే జగన్ వేల తప్పులు చేశారని ప్రత్తిపాటి మండిపడ్డారు. టిడిపి, జనసేన ఐక్య పోరాటంతో జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడతామని ప్రత్తిపాటి ప్రకటించారు.

### 'తుఫాన్ ప్రభావం కారణంగా అధికారులు అందుబాటులో ఉండాలి'



యడ్లపాడు, డిసెంబర్ 3, ప్రభాతవార్త : మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని రెవెన్యూ అధికారులు అందరూ తుఫాన్ తీవ్రత దృష్ట్యా జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలమేరకు గ్రామాలలో అందుబాటులో ఉండాలని ఆదేశించటం జరిగిందని తహశీల్దార్ వైవిబి కుటుంబరావు తెలిపారు. రాబోయే రెండు మూడు రోజులు తుఫాన్ తీవ్రత ఉండే కారణంగా అధిక వర్షాలు పడేఅవకాశం ఉందని, కావున గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉండే వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని, తుఫాన్ తీవ్రతపై ఎప్పటి కప్పుడు సంబంధిత రెవెన్యూ అధికారులు అప్రమత్తతతో ఉండి మైకుల ద్వారా గ్రామస్తులకు అవగాహన కలుగజేయాలని తెలపటం జరిగిందన్నారు. ఏవైనా అనూహ్యమైన సంఘటనలు జరిగితే వెంటనే తహశీల్దార్ కార్యాలయంకు తెలియజేయాలన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

గుంటూరు విద్య,డిసెంబర్ 3,ప్రభాతవార్త : స్థానిక విద్యానగర్‌లోని సర్వెస్ స్కూల్లో తాళ్ళచెరువు గ్రామస్తులు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.గత 11సంవత్సరాల నుంచి ఈ తరహాలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఈ గ్రామస్తులు జరుపుకుంటున్నారు.గుంటూరు సిటీలో వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న తాళ్ళచెరువు గ్రామస్తులు అందరూ కూడా ఒకచోట చేరి సెమీక్రిస్మస్ వేడుకలు




జరుపుకోవడం ఆనవాయితీగా ఉంది.ఫాదర్ ఏరువ అయాన్‌రెడ్డి,ఫాదర్ చిన్నపరెడ్డి ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ అయ్యోన్‌రెడ్డి దైవ సందేశాన్ని అందిస్తూ బాల యేసు జననం లోకానికే వెలుగులను నింపిందని,ఏసుక్రీస్తు బోధనలు అనునిత్యం అనుసరించదగిన మార్గదర్శాలని పేర్కొన్నారు.ఫాదర్ చిన్నపరెడ్డి మాట్లాడుతూ పవిత్ర గ్రంథంలోని ప్రతి వాక్యం కూడా దేవుని మాటలని ప్రతి విశ్వాసి ఆచరించి ఇరుగుపొరుగు వారికి సహాయ పడాలని కోరారు.కార్యక్రమానికి ప్రధానంగా వై రాజారెడ్డి,జి.బాలశౌరిరెడ్డి, పి.సుధాకర్‌రెడ్డి, సంజీవరావు, కోటేశ్వరరావు,రామారావు,రవి,కమిటీ మెంబర్లుగా ఉండి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుతున్నారన్నారు.ఫాదర్ రాయప్ప,వైవల్ మర్రెడ్డి,ఫాదర్ థామస్‌రెడ్డి,భాస్కర్ రెడ్డి,జాన్సన్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారం

గుంటూరు నగరపాలక సంస్థ,డిసెంబర్ 3,ప్రభాతవార్త : కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 10న విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో జరిగే మహాసభకు సంబంధించి సన్నాహక సమావేశం జరిగింది.సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సమస్యలు ఐక్యతతో సాధించుకోవచ్చని పేర్కొన్నారు.మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏపి జేఏసి అమరావతి గుంటూరు జిల్లా చైర్మన్ కనుపర్తి సంగీతరావు,ప్రధానకార్యదర్శి పిఏ కిరణ్,అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.ఏపి జేఏసి అమరావతి జిల్లా అధ్యక్షులు సంగీతరావు మాట్లాడుతూ చిరు ఉద్యోగులకు ఏపిజేఏసి అమరావతి అండగా ఉంటుందని సమస్యల పట్ల కూడా సానుకూలంగా స్పందిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ఏపి జేఏసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తీసుకొని వెళుతున్నారని తెలిపారు.కార్యక్రమంలో ఏపి జేఏసి అమరావతి రాష్ట్ర మహిళా విభాగం చైర్‌పర్సన్ లక్ష్మీ,మున్సిపల్ ఇంజనీరింగ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మధుబాబు,జిల్లా అధ్యక్షుడు శ్యాంప్రసాద్,ప్రధాన కార్యదర్శి నీరజ,ఏపి ఆర్ఎస్ఎ,ఏపిజేఏసి అమరావతి సభ్య సంఘాల నాయకులు,ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## జెఎల్ఆర్ ఇండియా హాలిడే సర్వీస్ శిబిరం

విజయవాడ, డిసెంబర్ 3, ప్రభాతవార్త : జెఎల్ఆర్ ఇండియా వార్షిక హాలిడే సర్వీస్ క్యాంప్ 4 నుండి 9 తేదీ వరకు నిర్వహించనున్నట్లు భారతదేశంలోని అన్ని అధీకృత రిటైలర్లలో నిర్వహించబడుతుందని ప్రకటించింది. క్యాంపులో క్లయింట్లు సమగ్ర వాహన తనిఖీ మరియు బ్రాండెడ్ వస్తువులు, ఉపకరణాలు మరియు విలువ ఆధారిత సేవలపై ప్రత్యేక ఆఫర్ల నుండి ప్రయోజనం పొందుతూ సర్వీస్ క్యాంపుల్లో డ్రైవింగ్ మరియు వెహికల్ మెయిన్‌టెనెన్స్‌కు సంబంధించిన అన్ని అంశాలను కవర్ చేసే ప్రత్యేక నిర్వాహక డ్రైవర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కూడా ఉంటుందని తెలిపారు.

## 'కేంద్రం నిర్లక్ష్యం కారణంగానే జలవివాదాలు '

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 3,ప్రభాతవార్త : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వస్తున్న జలవివాదాలను పరిష్కరించాల్సిన కేంద్రం నిర్లక్ష్యదోరణివల్లే రెండు రాష్ట్రాల మధ్య ఘర్షణలు తలెత్తుతున్నాయని అవగాహన సంస్థ సభ్యులు విమర్శించారు.. .కృష్ణాజలాలు ప్రధానంగా నాగార్జునసాగర్ ఆనకట్ట ద్వారా వెళ్ళే నీటికోసం జల జగడం తిరిగి ప్రారంభమైందని రైతులు ఆందోళన దృష్టిలో ఉంచుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణా పోలింగ్ జరిగే ముందురోజు రాత్రి హఠాత్తుగా నాగార్జునసాగర్ ఆనకట్టపై దండయాత్ర చేసిందని అవగాహన సంస్థ ప్రకటించింది.ఈ విషయంలో రెండు రాష్ట్రాల పోలీసుల మధ్య ఘర్షణ జరగటం అత్యంత దారుణమని రెండు రాష్ట్రాల పెద్దలు మాట్లాడుకోవాల్సిన సమస్యను బలవంతాన నీటి విడుదల దాకా తీసుకెళ్ళడం ఆశ్చర్యకరం,అనాగరికమని అవగాహన సంస్థ సభ్యులు పేర్కొన్నారు

### 'సంకేత భాషలో 2వే వీడియో'

విజయవాడ, డిసెంబర్ 3, ప్రభాతవార్త : డిజిటల్ చెల్లింపుల రంగంలో అగ్రగామిగా ఉన్న అమెజాన్ పే, అందరిని కలుపుకుని వెళ్లే ప్రయత్నంలో వినికిడి మరియు మాట లోపం ఉన్న భారతీయ వినియోగదారుల కోసం ఒక వీడియో సంకేత భాషలో కెవైసి సేవను ప్రారంభించింది. ఇందులో కమ్యూనికేషన్ సైన్ లాంగ్వేజ్‌ల ద్వారా ఉంటుంది. ఉద్యోగులు మరియు వినియోగదారుల మధ్య సంకేత భాషలో 2వే వీడియో కమ్యూనికేషన్‌ను ప్రారంభించే ప్రయత్నాన్ని రూపొందించినట్టు పేర్కొంది.

అమరావతి వార్త

## జిఎంసీలో తుఫాన్ హెల్ప్ కంట్రోల్ కేంద్రం

### --కమీషనర్ కీర్తి చేకూరి

గుంటూరు నగరపాలక సంస్థ,డిసెంబర్ 3,ప్రభాతవార్త : తుఫానుకు సంబంధించి గుంటూరు నగరంలో ఏమైనా సమస్యలుంటే కంట్రోల్ రూమ్ 0863-2345103కి కాల్ చేయవచ్చని గుంటూరు నగరపాలక సంస్థ కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.లోతట్టు ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటిని బెయిల్ అవుట్ చేయడానికి ఇంజనీరింగ్,ప్రజారోగ్య అధికారులు సమన్వయం తో వ్యవహరించాలని ఈ సందర్భంగా కమీషనర్ ఆదేశించారు.ఎక్కడైనా చెట్లకొమ్మలు విరిగినా తొలగించడానికి పార్కు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఏడిహెచ్‌కి ఆదేశాలు జారీ చేశారు.మంచినీటి సరఫరాలో అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు అందాయి.విద్యుత్ అంతరాయం సమయంలో ఇబ్బంది తలెత్తకుండా జనరేటర్లు ఏర్పాట్లు చేయాలని,సచివాలయాల వారీగా కార్యదర్శులు,అధికారులు అందుబాటులో ఉండాలని స్పష్టంచేశారు.

# ముంచుకొస్తున్న మిచాంగ్ తుఫాన్

యడ్లపాడు, డిసెంబర్ 3, ప్రభాతవార్త : అరుగాలం కష్టపడి పండించే పంట రైతు చేతులలోకి వచ్చేసరికి వారికిఏదోరకమైన ఇబ్బందులు వెంటాడుతూనే ఉన్నాయి గత అరేడు సంవత్సరాల నుండి ఇదే తంతు. అన్నింటిని జయించి పండించిన చివరికి వారికి సకాలంలో సరిఅయిన గిట్టుబాటు ధరలు లేక అప్పుడూ ఇబ్బందులు తప్పటంలేదని అంటున్నారు రైతులు. మిచాంగ్ తుఫాన్ బంగాళాఖాతంలో తీవ్రవాయుగుండంగా మారటం వల్ల రాబోవు రెండు, మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఏపి విపత్తుల శాఖ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించుతుంది. కొన్ని జిల్లాలలో కుండపోత వర్షాలు కూడా నమోదు కావచ్చని తెలుపుతుంది. ఈ తుఫాన్ డిసెంబర్ 5వ తేదినాటికి తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. అదీనూ నెల్లూరు మరియు మచిలీపట్నం మధ్య ఎక్కడైనా ఈ తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది. దీని





కారణంగా జిల్లాల రైతులకు కంటి మీద కునుకు పట్టే పరిస్తితులు లేకుండా పోయాయి. కొన్ని ప్రాంతాలలో వరి కోతకు వచ్చి స్దిదంగా ఉంటూ మరి కొన్ని ప్రాంతాలలో పత్తి తీతలు మిగిలి ఉన్నాయి. గత సంవత్సరం నవంబర్ మాసంలో పడిన తుఫాన్ కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూడవల్సి వచ్చింది. అదే మరలా ఈ యేడాది డిసెంబర్ మాసంలో ముంచుకొస్తున్న తుఫాన్ కారణంగా రైతులు అందోళనకు గురవుతున్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోని రైతుల పరిస్తితి ఇంచు మించు ఒకే విధంగా ఉంది. ఇప్పటి వరకు నానా తంటాలు పడి పంటలను కాపాడుకున్నామని, అదికాస్తా పూర్తిగా తుడిచిపెట్టుకు పోయే ప్రమాదం పొంచి ఉందని అంటున్నారు. మిచాంగ్ తుఫాన్ తీరం దాటే సమయంలో గంటకు 80నుండి100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ తెలియజేస్తుంది. అందువల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు. ఈదురు గాలులు తీవ్రత ఉంటే మాత్రం ఇటు వరి, ప్రత్తి, అరటి, మొక్కజొన్న, పూలతోటలు, మునగ వంటి పైర్లకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం అధికంగా ఉందని అంటున్నారు. దీని కారణంగా రైతులు తీవ్రంగా నష్టం చవిచూడవల్సి వస్తుందని, గత సంవత్సం జ్ఞాపకాలు మరలా పునరావృత్తం కాకుండా ఉండాలని వారు కోరు కుంటున్నారు. గడచిన రెండు రోజుల నుండి ఒక మోస్తరు ఈదురు గాలుల ప్రభావం ఉందని, రానున్న 2రోజులు ఏవిధంగా ఉండ బోతుందోనన్న అందోళన రైతులలో కనపడుతోంది-

## తెదేపా నేతలకు ఘనస్వాగతం

ఎ కొండూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం వామకుంట్ల గ్రామంలో మందా కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ గౌతులచ్చన్న, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణకు తిరువూరు వెళుతున్న విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) కృష్ణాజిల్లా మచిలీపట్నం మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ గౌతు లచ్చన్న మనుమరాలు గౌతు



శిరీషలకు ఎ కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి గ్రామ అధ్యక్షుడు బెజవాడ శంకర్ చీమలపాడు జంక్షన్‌లో ఆదివారం ఉదయం ఎదురేగి ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు, మైనార్టీ నాయకుడు షేక్ కరీముల్లా బి.భీమా, పి.గిరిబాబు, తిరువూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మనుబ్రోలు శ్రీనివాసరావు, పి.శ్రీను, ములగపాటి బాబు, పాగాల నాగులు, సింహాద్రి పరశురామయ్య, సింహాద్రి, వెంకటరావు, మరీదు నాగరాజు, మరీదు కృష్ణబాబు, పర్సా సాయిదుర్గ, జనసేన కార్యకర్త పర్సా పవన్ కుమార్ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎంపిఎఫ్‌సి గోదాము ప్రారంభానికి నోచుకునేనా?'


ఎ కొండూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త : ఎ కొండూరు మండలం కంభంపాడు గ్రామంలో రైతుల సౌకర్యార్థం నిర్మించిన బహుళ ప్రయోజన సౌకర్యం గోదాము (ఎంపిఎఫ్‌సి) నిర్మాణం పూర్తయి నెలలు కావస్తున్నా నేటివరకు ఈ గోడౌన్‌ను ప్రారంభించక పోవడం పట్ల ఈ ప్రాంత రైతులు తీవ్రంగా



ఆక్షేపించారు. రైతులు తాము పండించిన ధాన్యం, పత్తి, ఇంకా ఇతర పంటలను ఈ గోడౌన్‌లో ప్రభుత్వ మద్దతు దర వచ్చే వరకు, దళారి చేతిలో నష్టపోకుండా రైతు సంక్షేమం కొరకు నిర్మించిన ఈ గోదామును సదరు గుత్తేదార్ నిర్లక్ష్యం కారణంగా ప్రారంభానికి ఆలస్యం జరుగుతుందని ఈ ప్రాంత రైతులు ఆరోపించారు. రూ.38లక్షల వ్యయంతో నిర్మించిన ఈ గోడౌన్‌ను వెంటనే ప్రారంభించి అందుబాటులోకి తేవాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

### 'అజ్మీర ప్రసాద్ నాయక్ మృతి పార్టీకి తీరని లోటు'

ఎ కొండూరు, డిసెంబర్ 3, ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ఎన్‌టిఆర్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు అజ్మీరాప్రసాద్ ఇటీవల అకాలమృతి చెందడం చాలా బాధాకరం, పార్టీకి తీరని లోటు అని విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. తిరువూరు నియోజకవర్గ పర్యటనకు వెళుతూ జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ మంత్రి నెట్టెం రఘురామ్‌తో కలిసి అజ్మీర ప్రసాద్ ఇంటికివెళ్ళి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఉన్నత చదువుకున్న ప్రసాద్ అకాల మృతి పార్టీతో పాటు ఎస్టీ సామాజిక వర్గానికి తీరని నష్టమని



వీరు పేర్కొన్నారు. ప్రసాద్ కుటుంబానికి తాను తెలుగుదేశం పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ గడ్డి కృష్ణారెడ్డి మాజీ ఎంపిపి వాసం మునియ్య, ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు, పి.నాగ ముదిరాజ్, పిట్టా చైతన్య, మాజీ ఎంపిటిసి మెంబర్ సిపాయి, బి.పీక్లా నాయక్, భీమా నాయక్, ఒర్సు బుజ్జిబాబు, భూక్యా రాంబాబు, చిరంజీవి పోలిశెట్టిపాడు సర్పంచ్ బొల్లిపోగు చిట్టిబాబు, తుమ్మూరు శ్రీనివాసరెడ్డి, మల్లెల శ్రీనివాసరావు, జమ్లా నాయక్, ఆంజనేయులు పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భరతమాత పూజా దినోత్సవం

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 3,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీ పద్మావతి కళ్యాణమండపం వేదికగా జనవరి 26గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతి ఆదివారం సంస్కార భారతి అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్ బాబు వారి కార్యవర్గం



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భతరమాత పూజా దినోత్సవాల్లో మూడవ ఆదివారం 3-12-2023 విద్యార్థిని విద్యార్థులకు 1 నుండి 10వ తరగతి వరకు సబ్ జూనియర్స్,జూనియర్స్,సీనియర్స్ విద్యార్థులకు గుండ్రని చేతిరాత,ఇంద్రజాలం,దేశభక్తి బృంద గీతాల పోటీలను నిర్వహించారు.తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తూ సాంప్రదాయ కళలను అనేక రంగాల్లో స్ఫూర్తి,దేశభక్తి కలిగించే పోటీలను నిస్వార్థంగా నిర్వహిస్తున్న సంస్థ అధ్యక్షులు వారి కార్యవర్గాన్ని అభినందించారు.విద్యార్థిని విద్యార్థులు వందేమాతరం ప్రార్థనా గీతంతో పోటీలను ప్రారంభించారు.సభా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి సందేశాలను అందించారు.ఆలయ పాలకమండలి ప్రసాదాలను,దాతలు బిస్కెట్లు విద్యార్థులకు అందించి విద్యార్థులను ఉత్సాహపరిచారు.

### ఆయుర్వేదం,నేచురోపతి వైద్యవిధానంపై అవగాహన

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 3,ప్రభాతవార్త : ఆయుర్వేదం వంటి సశాస్త్రీయ సంప్రదాయ వైద్యవిధానాలు వ్యాధిని నివారించటంతోపాటు రోగ నిరోధక వ్యవస్థను పెంచడానికి అధిక ప్రాధాన్యత



నిస్తున్నాయని అవగాహన సంస్థ ఆరోగ్యసభలో సీనియర్ వైద్యులు డాక్టర్ నల్లబోతు మురళీచంద్ అన్నారు. సాంప్రదాయ వైద్యవిధానాలు ఇప్పటికే వన్నె తరగక ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నాయన్నారు. కోవిడ్ సమయంలో ఆయుర్వేదం గొప్పదనం అందరికీ తెలిసి వచ్చిందని కేంద్రం కూడా సాంప్రదాయ వైద్యవిధానాలకు మరింత ఆదరణ కల్పిస్తుందన్నారు.ఆరోగ్యసభానంతరం డాక్టర్ మురళీచంద్,రవికుమార్‌లను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు.సభలో ప్రకృతి వైద్యప్రచారకులు శంకరరెడ్డి,డాక్టర్ రాఘవి తదితరులు ప్రసంగించారు.

### 'గృహాల్లో విశ్వాసం స్వచ్ఛత చిహ్నం'

విజయవాడ, డిసెంబర్ 3, ప్రభాతవార్త : నాలుగు దశాబ్దాలుగా భారతీయ గృహాల్లో విశ్వాసం స్వచ్ఛతకు చిహ్నంగా టాటా సాల్ట్ ఉంది. ఇప్పుడు మరింత గొప్ప నమ్మకంతో ప్రతి వ్యక్తి శ్రేయస్సు కోసం అధిక నాణ్యత, అయోడైజ్డ్ ఉప్పును అందించడానికి కట్టుబడి ఉంది. దేశమంతటా శుద్ధీకరణ, నాణ్యతకు బెంచ్‌మార్క్‌గా ప్రయోగశాల పరీక్షతో ధృవీకరించబడి అయోడిన్ లోపంపై పోరాటంలో కీలక పాత్ర పోషించడంలో నిబద్ధతకు గర్విస్తోందని టాటా కన్స్యూమర్ ప్రోడక్ట్స్ ప్యాకేజ్డ్ ఫుడ్స్ ఇండియా ప్రెసిడెంట్ దీపికా భాన్ పేర్కొన్నారు.

## ఐస్ స్కేటింగ్ పోటీలకు విశేష స్పందన

గుంటూరు స్పోర్ట్స్,డిసెంబర్ 3,ప్రభాతవార్త : ప్రపంచ ఐస్ స్కేటింగ్ దినోత్సవం సందర్భంగా స్థానిక బిఆర్ స్టేడియంలోని స్కేటింగ్ రింక్‌లో నిర్వహించిన ఐస్ స్కేటింగ్ పోటీలకు విశేష స్పందన లభించిందని రాష్ట్ర ఐస్ స్కేటింగ్ సంఘం కార్యదర్శి ఎస్‌కె ఖాజా తెలిపారు.పోటీలను డిఎస్‌డిఓ జి.వేంకటేశ్వరరావు ప్రారంభించారు.ఐస్‌స్కేటింగ్ సంఘం దినోత్సవం సందర్భంగా ఈ పోటీలను నిర్వహించడం ఆనందదాయకమన్నారు.రాష్ట్ర సంఘం కార్యదర్శి ఎస్‌కె ఖాజా మాట్లాడుతూ ప్రపంచ ఐస్ స్కేటింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోటీలను నిర్వహించామని,దాదాపు 200మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు.రాబోయే రోజుల్లో తమ సంఘం ఆధ్వర్యంలో పలు పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.ఆనంతరం విజేతలకు సంఘ కార్యదర్శి షేక్ ఖాజా అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మురళీ,ఆర్గనైజేషన్ చైర్మన్ అబ్దుల్,చీఫ్ కోచ్ సలాం పాల్గొన్నారు.

## తాతపూడిలో 'వికసిత భారత్' సంకల్ప యాత్ర

చిలకలూరిపేట,డిసెంబర్3,ప్రభాతవార్త: మండలంలోని తాతపూడి గ్రామంలో ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి




నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానమంత్రి జనని సురక్ష యోజన, మాతృవందనం, ఆవాస యోజన, గ్యాస్, భూసార పరీక్షలు తదితర అంశాలపై మరియు అనేక కేంద్ర ప్రభుత్వ పథకాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలు గురించి ప్రజలకు జయరామిరెడ్డి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోరంట్ల పిచ్చయ్య, టి సాయికిరణ్‌రెడ్డి, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నరసరావుపేట సెంటర్లో భాజపా విజయోత్సవం

చిలకలూరిపేట,డిసెంబర్3,ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో విజయభేరి మ్రోగించడంతో స్థానిక బిజెపి నాయకులు పట్టణంలోని నరసరావుపేట



సెంటర్‌లో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రాష్ట్రాలలో బిజెపి పార్టీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, కో కన్వీనర్ నాగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి శ్రీనినవాసరావు, జిల్లా కార్యదర్శి కస్తూరి వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షుడు పొత్తూరి బ్రహ్మానందం రూరల్ మండలం అధ్యక్షుడు గోరంట్ల పిచ్చయ్య, బి అంజిరాజు, పులుగుజ్జు మహేష్, పోట్రు పూర్ణచంద్రరావు, ఆదిమూలం గురుస్వామి, జాన్‌ముత్తయ్య, జె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెదనందిపాడు రోడ్‌పై గుంతలను పూడ్చాలని స్థానికుల వినతి

చిలకలూరిపేటటౌన్,డిసెంబర్3,ప్రభాతవార్త: పట్టణంలో కళామందిర్ సెంటర్ నుండి పెదనందిపాడు వెళ్లే రహదారిపై ఏర్పడిన గుంట వల్ల స్థానికులు, టూ వీలర్స్ వాహనదారులతో పాటు, భారీ



వాహనదారులు అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారు. ముఖ్యంగా నాలుగు కూడళ్ల సెంటర్ కావడంతో భారీ వాహనాలు ఆ గుంటలో పడి పైకి రావడానికి మొరాయిస్తున్నాయి. అదేవిధంగా రద్దీ సమయాలలో ట్రాఫిక్ జామ్ అవడం తదితర సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ గుంటను తక్షణమే పూడ్చి సమస్యలు పరిష్కరించ వలసినదిగా సంబందిత అధికారులను స్ధానికులు, వాహనచోదకులు, ప్రయా ణికులు కోరుతున్నారు.

## 'ఎండిఎం వాహనాలపై మోడీ ఫొటో ముద్రించాలి'

అమరావతి, డిసెంబర్ 3 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం నుంచి అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లుగా డప్పు కొట్టుకుంటూ ఎండిఎం వాహనంపై తమ బొమ్మ వేసుకున్నారని



మండల బిజెపి అధ్యక్షులు మేకల వెంకటేశ్వరరావు మండిపడ్డారు. ఉచిత బియ్యం అందిస్తుంది మోదీ అని ఎండిఎం వాహనం మీద మోడీ బొమ్మ ప్రచురించాలని వెంకటేశ్వరరావు కోరారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేలా ప్రజల్లోకి తీసుకెళ్ళేలా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఆయన కోరారు.

## తెలంగాణలో కాంగ్రెస్ గెలుపుతో యువజన కాంగ్రెస్ సంబరాలు

పెదకూరపాడు, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రియ హోటల్ సెంటర్‌లో కాంగ్రెస్



యువజన అధ్యక్షులు గంటా గోపి ఆధ్వర్యంలో పటాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపుతో రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పాలనను ప్రజలు కోరుకున్నారని గోపి అన్నారు. ప్రజల్లో పెనుమార్పులు వస్తున్నాయని తల్లి కాంగ్రెస్‌ను బిడ్డలు గుర్తించి తమ పార్టీని గెలిపించుకున్నారని గోపి అన్నారు. రేవంత్‌రెడ్డి కృషి ఫలించిందని గోపి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్.సుభాని, సీనియర్ కాంగ్రెస్ నేత జానీ, పలువురు కాంగ్రెస్ నేతలు, టిడిపి నేతలు మల్లాట్ రఫీ పాల్గొన్నారు.

## యుటిఎఫ్ సీనియర్ నేత దత్తు మృతి తీరనిలోటు

అమరావతి, డిసెంబర్ 3 ప్రభాతవార్త : యుటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు ముదునూరు దత్తు



మృతి తీరని లోటని అమరావతి సిపిఎం పార్టీ కార్యదర్శి బి.సూరిబాబు అన్నారు. దత్తు మృతికి సిపిఎం పార్టీ ప్రజా సంఘాలు సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢమైన సానుభూతి తెలియజేశాయి. అమరావతిలో రామకృష్ణ హిందూ హైస్కూల్లో ప్రధాన ఉపాధ్యాయులుగా పని చేశారన్నారు. ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించిన గొప్ప ఉపాధ్యాయ నాయకులని అన్నారు. సంఘ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని, అమరావతిలో వారి కుటుంబం అనేక మందికి ఆదర్శంగా ఉన్నారని అనేక మందికి విద్య బోధనల్ని బోధించే వారిని మాలాంటి వారికి వామపక్ష భావాల్ని నేర్పి కమ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలుగా తీర్చిదిద్దారన్నారు. వారు అమరావతిలో ఉన్నప్పుడు సిపిఎం పార్టీకి అమరావతి ప్రాంత ప్రజా ఉద్యమాలకు అనేక సలహాలు, సూచనలు చేసేవారని సూరిబాబు అన్నారు. ఎంఏకే దత్తు కి సిపిఎం పార్టీ విప్లవ జోహార్లు అర్పించింది.

## 'ప్రతిఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరం'

పెదకూరపాడు, డిసెంబర్ 3 ప్రభాతవార్త : మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో అవధూత అయోధ్యస్వామి ఆశ్రమంలో ఆదివారం నరసరావుపేట, వినుకొండ, గుంటూరు ఆధ్యాత్మిక గురువులచే సాయి సన్నిధి ప్రవచనాలు సత్సంగం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు పాల్గొని మాట్లాడుతూ చిన్ననాటి నుండి ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో కలిగి





ఉండాలన్నారు. సాయి సత్సంగం ప్రవచనంలో తెలుసుకోవడం పాల్గొనడం పూర్వజన్మ శుక్రుతమన్నారు. అవధూత అయోధ్యస్వామి ఆశ్రమంలో సాయి ప్రవచనాలు జరుపుకోవడం శుభ పరిణామం అన్నారు. అనంతరం భక్తులచే సాయి చరిత్ర అయోధ్యస్వామి అంటూ భజన వలి భక్తులచే కార్యక్రమాలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం, ఆధ్యాత్మిక పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అయోధ్యస్వామి ఆశ్రమం కమిటీ నిర్వాహకులు తాటి కోటేశ్వరమ్మ, రామకృష్ణ, స్వతంత్ర భారతి జగదీష్, సాయి వెంకయ్యస్వామి, శ్రీనివాసరెడ్డి, పానయ్య, మునుగోటి శ్రీనివాసరావు, నాగిరెడ్డి, సాయి హనుమంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త : ఆర్యవైశ్య సోదరులు అన్ని రంగాలలో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. వారికి అన్ని విధాలా తాము అండగా నిలుస్తామని పేర్కొన్నారు. ఆదివారం ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య ప్రముఖులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఆర్యవైశ్యులను ఉద్దేశించి మాట్లాడారు. కార్తీకమాసం ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఏడాది



ఘనంగా నిర్వహించుకోవడం సంతోషమన్నారు. ఐకమత్యంగా ముందుకు వెళ్ళాలన్నారు. సామాజిక అభివృద్ధికి ఆర్యవైశ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉత్సాహపూరితంగా కార్తీకమాసంలో ఈ కార్యక్రమం జరగడం సాంప్రదాయంగా వస్తుందన్నారు. ఆత్మీయులందరూ ఒక చోట చేరడం కొత్త శోభను తీసుకువస్తుందన్నారు. బంధాలు, బంధుత్వాలు ఇటువంటి కార్యక్రమాల ద్వారా బలపడతాయన్నారు. సమాజ అభివృద్ధిలోనూ, సేవా కార్యక్రమాల్లోనూ ఆర్యవైశ్యులు తమవంతు పాత్ర పోషిస్తారని తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాజకీయంగా ఆర్యవైశ్యుల అభివృద్ధికి అండగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆర్యవైశ్యులకు డిప్యూటీ స్పీకర్ పదవిని ఇచ్చి వారిని గౌరవించారని తెలిపారు. నియోజకవర్గంలోనూ ఆర్యవైశ్యులకు అనేక పదవులను ఇచ్చి గౌరవించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భాజపా విజయం పట్ల హర్షం

నరసరావుపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త : నాలుగు రాష్ట్రాల ఎన్నికల్లో బిజెపి మూడు రాష్ట్రాలలో ఘన విజయం సాధించడం పట్ల ఆ పార్టీ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడారు. మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్, రాజస్థాన్ రాష్ట్రాలలో బిజెపి మెజార్టీ అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుందన్నారు. ఈ గెలుపు ప్రధానమంత్రి మోడీ పాలనకు అద్దం పడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనూ కీలకమైన స్థానాలలో బిజెపి విజయాన్ని అందుకుందని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ పాలనపై ప్రజలు పూర్తి నమ్మకాన్ని ప్రకటించారని తెలిపారు. 2024 పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇదే విజయం పరంపరను కొనసాగిస్తామని ఆయన తెలిపారు. భారతీయ జనతాపార్టీకి అండగా నిలిచిన ఆయా రాష్ట్రాల ప్రజలకు ఈ సందర్భంగా రంగిశెట్టి రామకృష్ణ అభినందనలు తెలిపారు. అదే విధంగా విజయం సాధించిన బిజెపి అభ్యర్థులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

నరసరావుపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త : పట్టణంలోని పట్టాభిరామస్వామి వారి దేవస్థానంలో అయ్యప్ప మహా పడిపూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. హనుమాన్ అయ్యప్ప యువజన భక్త బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిర్వాహక కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వందలాది మంది అయ్యప్పస్వాములు భజనలు,



అర్చనలు నిర్వహించడం సంతోషమన్నారు. కనుల పండగగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. 41 రోజుల కఠోర దీక్షతో స్వాములు అయ్యప్పస్వామిని పూజించడం సంతోషమని తెలిపారు. తమ కుటుంబాలతో పాటు తమ గ్రామం, దేశం బాగుండాలని పూజా కార్యక్రమాలను నిర్వహించడం సంతోషమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్వాములు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక పాలనను ప్రజలు సహించరు : డాక్టర్ 'కడియాల'

నరసరావుపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త : ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు సహించబోరని తెలంగాణ ఎన్నికల ఫలితాలు రుజువు చేశాయని టిడిపి రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అత్యధిక



స్థానాలు కైవసం చేసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రిగా నిలిచిన ఎనుముల రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా తెలుగుదేశంపార్టీ పరోక్షంగా తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహదం చేసిందని తెలిపారు. ఏపిలోనూ అధికారంలో ఉన్న వైకాపా విధానాలు అన్నివర్గాలను నిరాశపరిచాయన్నారు. ప్రజలకు ఉత్తుత్తి హామీలు ఇచ్చి వాటిని కనీసం అమలు చేయలేదన్నారు. అన్నివర్గాల ప్రజలతో పాటు ఉద్యోగులను సైతం వైకాపా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. బలహీన వర్గాల వారికి మేలు చేయకపోగా వారిపై రాష్ట్రంలో ప్రతి నిత్యం ఎక్కడో ఒక చోట దాడులు జరుగుతున్నాయన్నారు. సంక్షేమం పేరుతో ఒక రూపాయిని ఇచ్చి పన్నుల పేరుతో వంద రూపాయలు దోచుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కరెంట్ బిల్లులు, నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించక, సాగునీరు అందక ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అదే విధంగా భవన నిర్మాణ కార్మికులు సైతంలిసుక పాలసీతో ఎంతో నష్టపోయారని తెలిపారు. రాష్ట్రానికి, ప్రజలకు భవిష్యత్తును చూపే ఏకైక నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు అన్నారు.

## కార్తీక వనసమారాధనలో డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, డిసెంబర్ 3 ప్రభాతవార్త : కార్తీక వనసమారాధన కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆదివారం పాల్గొన్నారు. స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఆర్యవైశ్యుల కార్తీక వనసమారాధనకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఆర్యవైశ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఆర్యవైశ్యులను ఉద్దేశించి ఈ సందర్భంగా డాక్టర్



అరవింద్‌బాబు మాట్లాడారు. ఆర్యవైశ్యులు సమాజ సేవలో ఎంతో ముందుంటారని తెలిపారు. తాను ఎల్లప్పుడు వారికి అండగా నిలుస్తానని పేర్కొన్నారు. ఆర్యవైశ్యులకు తనకు ఎన్నో ఏళ్ళుగా మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. తాను రాజకీయాలలోకి వచ్చినప్పటి నుండి వారు చూపుతున్న అభిమానం ఎంతో విలువైందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వారి అభిమానం తనకు లభిస్తుందనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ అరవింద్‌బాబును కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.

## ఘనంగా రెడ్డి కార్తీక వనసమారాధన

వినుకొండ,డిసెంబర్3,ప్రభాతవార్త: యోగి వేమారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక వెల్లటూరు రోడ్డులోని యోగి వేమారెడ్డి సేవాసమితి భవన్ నందు రెడ్డి కార్తీక వనసమారాధన కార్యక్రమం ఆదివారం ఆహ్లాదభరితంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అఖిలభారత రెడ్ల సంక్షేమ సమైఖ్య గౌరవ అధ్యక్షులు గోలమారు తాతిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ర రెడ్ల సంక్షేమ సమైఖ్య గౌరవ



అధ్యక్షులు పొలిమేర వెంకటరెడ్డి మరికొందరు పెద్దలు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా తొలుత యోగివేమారెడ్డి, వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కోలాటం నిర్వహించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు. తిరుమల నర్సింగ్ హోమ్ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఆరే. శివారెడ్డి, మూలే వెంకటేశ్వరరెడ్డి, అనుమల నాసర్‌రెడ్డి, పగడాల వెంకటరామిరెడ్డి, ఎంపిపి మేడం జయరామిరెడ్డి, కన్వీనర్ చెన్నకేశవరెడ్డి, ట్రెజరర్ రామిరెడ్డి, సెక్రటరీ పెద్దిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ గంధం బాలిరెడ్డి, కొత్త కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థి విజయం పట్ల హర్షం



వినుకొండ,డిసెంబర్3,ప్రభాతవార్త: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబ శివరావు ఘన విజయం సాధించడం పట్ల సిపిఐ పల్నాడు జిల్లా సమితి, జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రజ ాస్వామ్య, లౌకిక వాదుల ఐక్య విజయంగా అభివర్ణించారు. విజయం సాధించిన కాంగ్రెస్ పార్టీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే 'బొల్లా' విఫలం: తెదేపా ఆరోపణ

వినుకొండ,డిసెంబర్3,ప్రభాతవార్త: వినుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పూర్తిగా విఫలమయ్యారని తెదేపా నాయకులు ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని 16వ వార్డు నందు బాబు షూరిటి-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తెదేపా నాయకులు



యూనిట్ ఇంచార్జి ఎస్.కె జానీ తదితర నేతలు వార్డులోని ఇంటింటికి వెళ్లి తెదేపా మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా అధికారం అడ్డుపెట్టుకొని దోపిడి చేశారే తప్ప వినుకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. వైకాపా పాలన పూర్తిగా ప్రజా విశ్వాసం కోల్పోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో తెదేపా,జనసేన ఉమ్మడి కూటమి ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే యువతకు భవిష్యత్తు: జీవీ

వినుకొండ,డిసెంబర్3,ప్రభాతవార్త: చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని యువతకు భవిష్యత్ ఉంటుందని జిల్లా తెదేపా అధ్యక్షులు, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. ఆదివారం పట్టణంలోని 29వ వార్డు పరిధిలో బాబు షూరిటి-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జీ.వీ ఆంజనేయులు, జనసేన సమన్వయకర్త కొంజేటి నాగశ్రీనురాయల్ పాల్గొని ఇంటింటికి వెళ్లి తెదేపా మ్యానిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో నకిలీ మద్య వ్యాపారం సాగుతుందన్నారు. నిరుదోగ్య యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి గద్దెనెక్కిన జగన్‌రెడ్డి



యువతకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. మద్యం, గంజాయికి యువతను బానిస చేశారన్నారు. అడ్డమైన పన్నులు వేసి ప్రజలను దోపిడి చేశారని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లా అధికారం అడ్డుపెట్టుకొని దోపిడి చేశారే తప్ప వినుకొండ ప్రాంతాన్ని అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. వైకాపా పాలన పూర్తిగా ప్రజా విశ్వాసం కోల్పోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో తెదేపా,జనసేన ఉమ్మడి కూటమి ఘన విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు సౌదాగర్ జానీ, షమీం, గంధం సుబ్బారావు, గంధం కోటి, కాళింగరాజు, నక్కా రమణరావు, పఠాన్ యూసఫ్, కిషోర్, లక్ష్మీనారాయణ, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 'కొల్లా' విష ప్రచారం: మీడియాతో బాధితులు

నరసరావుపేట, డిసెంబర్ 3 ప్రభాత్‌వార్త : సిఎం క్యాంప్ కార్యాల యం వద్ద శనివారం హడావుడి చేసిన కొల్లా సాంబశివరావు విష ప్రచారం చేస్తున్నారని, బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు గుంజడం అతనికి అల వాటుగా మారిందని బాధితులు రవికిషోర్, ప్రసాద్, సైదా తదితరులు తెలిపారు. ఆదివారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు



మాట్లాడుతూ తన అవసరాలకు డబ్బులు తీసుకొని గత కొన్ని సంవత్సరాలుగా సాంబశివరావు అనే వ్యక్తి తన కుటుంబం ఆత్మహత్య చేసుకోబోతుందంటూ, తాను రివాల్వర్ కొన్నానంటూ బెదిరించడం చేస్తుంటారని తెలిపారు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తిని ప్రస్తుతం ఎన్నికల సమయంలో ఆరోపణలు చేసి మీడియాలో ఇబ్బంది పెడితే తనకు డబ్బులువస్తాయనే దురాలోచన ఆయనిది అన్నారు. తన సొంత గ్రామంలో ఎంత మంది బంధువులకు, తెలిసినవారికి అతను అప్పుఉన్నాడో విచారించాలన్నారు. కావాలనే కొందరు నియోజకవర్గంలో ఆయన వెనుక నుండి స్థానిక ఎమ్మెల్యేపై అసత్యాలను ప్రచారం చేస్తున్నారని సదరు సాంబశివరావు చెప్తున్న ఆరు ఎకరాలు గుంటూరుకు చెందిన డాక్టర్ అనీల్‌కుమార్‌కు చెందినదని వారు తెలిపారు. మధ్యవర్తిగా ఉన్న ప్రసాద్ అనే వ్యక్తి వద్ద సదరు ఆరు ఎకరాల పొలాన్ని తాను కొనుగోలు చేస్తానని రూ.5 లక్షలు సాంబశివరావు అడ్వాన్స్‌గా ఇవ్వడం జరిగిందన్నారు. కనీసం అడ్వాన్స్‌గా రూ.5 లక్షలు సాంబశివరావు ఇచ్చాడని సదరు స్థల యజమాని డాక్టర్ అనీల్‌కుమార్‌కు తెలియదన్నారు. ఆ పొలాన్ని చల్లగుండ్ల గ్రామానికి చెందిన రవికిషోర్ 2021లో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ సమాచారం తెలుసుకొని సాంబశివరావు పొలం కొనుగోలు చేసిన రవికిషోర్ వద్దకు వచ్చి తాను అడ్వాన్స్‌గా రూ.5 లక్షలు ఇచ్చానని చెప్పారని, దీంతో ఆ మొత్తాన్ని రిజిస్ట్రేషన్ సమయంలో అతనికి తిరిగి ఇచ్చి వేయడం జరిగిందన్నారు. రూ.5 లక్షలు తీసుకున్న సాంబశివరావు తనకు ఎటువంటి సంబంధం సదరు పొలంతో లేదని అఫిడవిట్ వ్రాసి ఇచ్చారని, అంతేగాక రిజిస్ట్రేషన్ సమయంలో తానే సాక్షి సంతకం సైతం చేశారని రవికిషోర్ వివరించారు. ఈ నేపథ్యంలో పదేపదే తమను సాంబశివరావు బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని, తానే కాక ఏకంగా ఎమ్మెల్యేపై సైతం ఆరోపణలు చేస్తున్నారని వివరించారు.సిఎం క్యాంప్ కార్యాలయం వద్ద హంగామా చేసి లబ్ది పొందాలని కుట్ర చేశారని రవికిషోర్, సైదా, ప్రసాద్ పేర్కొన్నారు.

## సమగ్రాభివృద్దే సీఎం జగన్ ధ్యేయం: -భజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అంబటి మురళీకృష్ణ

పొన్నూరు, డిసెంబరు 3,ప్రభాతవార్త: మట్టి వాసన ఉట్టిపడే పల్లెలే దేశానికి వెన్నెముకలని, పల్లెలు, గ్రామాల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ముందుకు సాగుతున్నారని, ఆయనను ఆదర్శంగా తీసుకున్న భజరంగ్ కూడా అదే రీతిలో ముందుకెళుతుందని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు, మాచవరం గ్రామాలకు సంబంధించి ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటి



మురళీకృష్ణ మాట్లాడుతూ ఆస్తి పాస్తుల కంటే ఆరోగ్యం మిన్న అనే భావన అందరిలో పెరగాలని, తద్వారా ప్రతి ఒక్కరూ నాణ్యమైన ఆరోగ్య వంతమైన జీవితాన్ని అనుభ వించగలుగుతారని చెప్పారు. ముందస్తు వైద్య పరీక్షలు, కొద్దిపాటి జాగ్రత్తలతోనే నేత్ర సమస్యలను సునాయాసంగా అధిగమించగలు గుతామని, కానీ ఈ విషయంలో చొరవ లోపించడంతో అధికశాతం మంది పరీక్షలకు దూరంగానే ఉంటున్నారన్నారు. పల్లె ప్రజలకు నేత్ర సమస్యల పరిష్కారానికి, వెలుగులు విరజిమ్మే భవిష్యత్తును అందించడానికి గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక శ్రద్ధతో బజరంగ్ నేత్ర జ్యోతి వైద్య శిబిరాలను పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు చెప్పారు. ఈ శిబిరానికి 1034మందికిపైగా హాజరయ్యారన్నారు. వీరందరికీ వైద్య పరీక్షలను నిర్వహించినట్లు చెప్పారు. ఏడు రోజుల్లో నాణ్యమైన వ్యక్తిగత కళ్ళజోళ్ళను తయారు చేయించి ఇదే గ్రామంలో పంపిణీ చేయనున్నట్లు మురళీకృష్ణ చెప్పారు. ట్రైకాన్ క్లినిక్స్ సహకారంతో 135మంది గ్రామస్థులకు ఫిజిఓథెరఫీ సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, వైద్యులు, సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ప్రజాసేవే జనసేన ధ్యేయం: 'వద్రాణం'

పొన్నూరు, డిసెంబరు 3,ప్రభాతవార్త: అధికారం వున్నా, లేకున్నా ప్రజా సేవే లక్ష్యంగా జనసేన పార్టీ ముందుకు సాగుతుందని, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వద్రాణం మార్కండేయబాబు అన్నారు. చేబ్రోలు మండలం, కొత్తరెడ్డి పాలెంలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంటిని కోల్పోయిన



దోనేపూడి సునీల్, ఝాన్సీ రాణిలకు నగదును అందజేశారు. బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. బాధితులకు జనసేన ఎప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ ఘటనలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు చందు శ్రీరాములు, ఉపాధ్యక్షుడు నారిశెట్టి కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి మేకల రామయ్య, సునీల్, తాళ్ళూరి మరియదాసు, తాళ్ళూరి సుబ్బయ్య, ప్రతాప్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎం విశ్వకర్మ యోజనపై అవగాహన పెంచుకోవాలి:రామకృష్ణ

పొన్నూరు, డిసెంబరు 3,ప్రభాతవార్త: ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని, పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి ఓబీసి జిల్లా అధ్యక్షుడు తుల్లిమిల్లి రామకృష్ణ సూచించారు. స్థానిక సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై అవగాహనా సదస్సు జరిగింది. సదస్సులో రామకృష్ణ



మాట్లాడుతూ ఈ పథకం ద్వారా 18రకాల చేతి వృత్తుల వారికి లబ్ది చేకూరుతుందన్నారు. పథకానికి ఏ విధంగా నమోదు చేసుకోవాలో వివరించారు. పథకం యొక్క ఉపయోగాలను విపులీకరిం చారు. 74మంది వివిధ రకాల చేతి వృత్తుల వారు పాల్గొన్నారు. ఈ పథకాన్ని ఉపయోగించు కోవాలను కునేవారు 9396777099, 7386070878నెంబర్లను సంప్రదించాలన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన బిజెపి పట్టణాధ్యక్షుడు మొగిలిపువ్వు సాంబశివ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిసిల అభివృద్ధికి ఎంతో సహకరిస్తుందన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన దిశగా ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలోని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రమేష్, గోపిరాజు, శేషగిరిరావు మకుటం శివ తదితరులు పాల్గొన్నారు.

## 799 క్లైయిమ్‌లు స్వీకరణ: తహాశీల్దార్ శ్రీకాంత్ కేదార్‌నాథ్

పొన్నూరు, డిసెంబరు 3,ప్రభాతవార్త: ప్రత్యేక శిబిరాల ద్వారా నియోజకవర్గంలో 799వివిధ రకాల క్లైయిములను ఆదివారం స్వీకరించడం జరిగిందని తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ తెలిపారు.



అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు ఎన్నికల కమిషన్ ఈ ప్రత్యేక శిబిరాలను రెండు రోజులపాటు నిర్వహించిందన్నారు. ఇందులో నియోజవకర్గంలో ఫారం-6లు (276), ఫారం-7లు(196), ఫారం-8లు (332) స్వీకరించినట్లు చెప్పారు. వీటిలో పురుషులకు సంబంధించి 442, మహిళలకు సంబంధించి 357ఉన్నట్లు చెప్పారు. వీటిని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. అర్హులకు సంబంధించిన జాబితాలను తయారు చేయడం జరుగుతుం దన్నారు. ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొన్న ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన రాజకీయ పార్టీల నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఇదే సహకారం రానున్న రోజుల్లో కూడా ఉండే విధంగా ఆలోచించాలని కోరారు.

## నరేంద్రకు వడ్లమూడి గ్రామస్తుల కృతజ్ఞతలు

పొన్నూరు, డిసెంబరు 3,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి గ్రామానికి చెందిన చెట్టా




చంద్రకాంత్ కుమార్తె బేబి కౌషిక(ఏడు నెలల పాప) శ్వాసకోశ సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. చిన్నారికి చికిత్స చేయించడం ఖరీదు కావడంతో దిక్కుతోచని స్థితిలో చిన్నారి తల్లిదండ్రులు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేం ద్రకు మార్‌ను ఆశ్రయించారు. స్పందించిన నరేంద్ర గుం టూరులోని రామచంద్ర పిల్లల వైద్యశాలలో చికిత్స చేయిం చారు. అందుకు సంబం ధించిన మొత్తం బిల్లును నరేంద్ర కుమార్ చెల్లించారు. చిన్నారి తల్లిదండ్రులతోపాటు గ్రామస్తులు, బంధువులు నరేంద్రకుమార్ స్వగ్రా మం చింతలపూడి వచ్చి కృజ్ఞతలు తెలిపారు. మీ మేలు మరిచిపోలేమని చెప్పారు. రానున్న కాలంలో మీరు మంచి పదవులు అలంకరించాలని ఆశీర్వదించారు.

## సీనియర్ కార్యకర్తకు నరేంద్ర పరామర్శ



పొన్నూరు, డిసెంబరు 3,ప్రభాత వార్త: మండల పరిధిలోని నందూరు గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త కట్టబో యిన సాంబ శివరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ నందూ రు వెళ్ళి సాంబశివరావును పరామ ర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసు కొన్నారు. నరేంద్రకుమార్ వెంట మాజీ ఎంపిటిసి యన్నం వేణు, మాజీ సర్పంచి బుడ్డా బీరయ్య, టిడిపి గ్రామ అధ్యక్షుడు మిండల శ్రీని వాసరావు తదితరులున్నారు.

## భాజపాకే ప్రజామద్దతు : 'దానబోయిన'



పొన్నూరు, డిసెంబరు 3,ప్రభాతవార్త: దేశానికి సుపరిపాలన అందించే సత్తా ఒక్క భారతీయ జనతాపార్టీకి మాత్రమే ఉందని దేశ ప్రజలు నమ్ముతున్నారని, అందుకే ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో బిజెపికి పెద్ద ఎత్తున పట్టం కట్టారని బిజెపి జిల్లా కార్యదర్శి దానబోయిన శివయ్య అన్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో బిజెపి విజయదుందుభి మోగించిందన్నారు. రాబోయే 2024సార్వత్రిక ఎన్నికల్లో 350సీట్లకుపైగా గెలిచి మూడోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బాపట్ల జిల్లా వార్త



## 4,5 తేదీల్లో అన్ని పాఠశాలలకు సెలవు

బాపట్ల,డిసెంబర్3,ప్రభాతవార్త : మిచౌంగ్ తుఫాను సందర్భంగా ఈనెల 4,5 తేదిలల్లో జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి పివిజే రామారావు తెలిపారు.స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అదివారం ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను వలన జిల్లాలో ఎటువంటి ప్రాణ ,ఆస్తీ నష్టం జరగకుండా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష చర్యలు తీసుకుంటున్నారన్నారు. దానిలో బాగంగా అన్ని పాఠశాలలకు రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించడం జరిగిందన్నారు.4 నుంచి 5వ తేది వరకు విద్యార్థులు ఎవ్వరూ ఇళ్ళనుంచి బయటకు రావద్దని ఆయన సూచించారు.

## 2024 ఎన్నికల్లో బాపట్లలో తెదేపా గెలుపు ఖాయం: 'వేగేశన'

బాపట్ల,డిసెంబర్3,ప్రభాతవార్త : బాపట్ల నియోజకవర్గంలో రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ జెండా అత్యదిక మెజార్టీతో గెలుస్తుందని బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండల పరిదిలోని కొండుబోట్లవారిపాలెంలో అదివారం మా మాట నా బాట కార్యక్రమాన్ని జనసేనపార్టీ నాయకులతో కలిసి నిర్వహించారు.ఈ



సందర్బంగా వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ 2024 లో తెలుగుదేశం జనసేన సంకిర్ణ ప్రభుత్వం వచ్చాక టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అదే విధంగా పవన్ కళ్యాణ్ ఇప్పుడు భవిష్యత్ గ్యారంటీ పేరుతో ఇస్తున్న వాగ్ధానాలు కచ్చితంగా అమలు చేస్తారన్నారు.రాష్ట్రంలో కచ్చితంగా టిడిపి.జనసేన సంకీర్ణప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. పేదలు రైతులు,నిరుద్యోగుల కష్టాలు తొలగిపోతాయన్నారు. జనసేన పార్టీ కో ఆర్డినేటర్ నామన వెంకట శివనా న్రాయణ మాట్లాడుతూ మహాశక్తి పథకంతో ప్రతి ఆడబిడ్డ జీవితంలో వెలుగులు నింపాలని,యువగళం పదకంతో నిరుద్యోగులకు చేయూతనివ్వాలని ,ప్రతి పేదవాడి అదాయం కూడా రెట్టింపు కావాలనేదే చంద్రబాబు నాయుడు,పవన్‌కళ్యాణ ల అశయమన్నారు. అనంతరం ఇంటింటికి తిరిగి మహిళలకు తెలుగుదేశం,జనసేన సంకీర్ణప్రభుత్వంలో లబ్ధిచేకూరె పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో టిడిపి.,జనసేనపార్టీ నాయకులు మొద్దుల ఏడుకొండలు,ఉమ్మారెడ్డి వెంకటేష్,మార్పుప్రతాప్, బాల కోటేశ్వరరావు,జీవన్,సరోజిని,కందుల శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి: -అథ్లెటిక్స్ కోచ్ సత్యనారాయణ


మంగళగిరి,డిసెంబర్ 3,ప్రభాతవార్త : చినకాకాని ఎన్నారై జంక్షన్‌లోని లక్ష్మీ ఫంక్షన్‌హాల్లో ఆదివారం మంగళగిరి విజేత స్పోర్ట్ స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం జరిగింది.సమావేశానికి అసోసియేషన్ వ్యవసా ్థపక అధ్యక్షులు,అథ్లెటిక్స్ కోచ్ పివిఎస్‌బి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.సమావేశాని ్ని ఉద్దేశించి సత్యనారాయణ మాట్లాడుతూ యువత క్రీడల్లో ఆసక్తి పెంపొందించుకొని మంచి క్రీడాకా రులుగా రాణించాల న్నారు




.అసోసియేషన్ ప్రతిఏడాది మూడు మెడికల్ క్యాంపు లు,రెండు స్పోర్ట్స్ మీట్‌లు,విజేత రన్ నిర్వహించడం జరుగు తుందన్నారు.నగరంలో మంచి గ్రౌండ్ పరిశీలించి ఆ గ్రౌండ్‌లో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆసక్తి గల వారికి వ్యాయామంలో శిక్షణ ఇవ్వడం జరగుతుం దన్నారు. రానున్న రోజుల్లో మంగళగిరి నియోజక వర్గంలో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించేలా ప్రణాళి కలు సిద్ధం చేస్తున్నామని నియోజకవర్గంలో క్రీడాభివృద్ధి చేయడమే లక్ష్యంగా దాతలను కలుపుకొని క్రీడాభివృద్ధికి తోడ్పాటు అందించేందుకు తమ అసోసియేషన్ సిద్దంగా ఉంటుం దని స్పష్టంచేశారు.అనంతరం అసోసియేషన్ అభివృద్ధికి తోడ్పా టు అందిస్తున్న నలుగురు క్రీడాకారులు,క్రీడాకారులుగా ఉండి తమ కుమారులను జాతీయస్థాయి క్రీడాకారులగా తీర్చిదిద్దుతున్న మరో నలుగురు క్రీడాకారులను ఈ సందర్బంగా సన్మానించారు.కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి షేక్ ఖలీల్,అసోసియేషన్ కార్యదర్శి ఐ వెంకట్రావు,ప్రతినిధులు ఎం.శ్రీనివాసరావు,బాపూజీ,గద్దెశ్రీను,షేక్ అక బ్బర్, సునీల్,బాజీఖాన్,షేక్ ఖాజావలి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో విజయంపై కాంగ్రెస్ సంబరాలు

మంగళగిరి,డిసెంబర్ 3,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ దుంధుభి మోగించిన సందర్భంగా మంగళగిరి కాం గ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ



సమన్వయకర్త,కన్వీనర్ షేక్ సలీం ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా షేక్ సలీం మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు దేశప్రగతికి మలుపు ప్రతి పేదవాడి ఆశాదీపమై కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటుందని చెపా ్పరు.కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్ర పున్నారావు,గోలి సాంబశివరావు,శివసామిరెడ్డి,ఆర్ల వెంకటస్వామి దర్శనపు శామ్యూల్,వెదురుపల్లి ఆదిమ్మ,రాధిక,హేమసుందర్,చిలకా కార్తీక్,కార్యకర్తలు మరియు అభిమానుల సమక్షంలో మిఠాయిలు,కేకులు కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు.

## రేవంత్‌రెడ్డి తెలంగాణ సీఎం కావడం పట్ల హర్షం

పొన్నూరు, డిసెంబరు 3,ప్రభాతవార్త: తెలంగాణా ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో పట్టణంలో ఆయన ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



నరేంద్రకుమార్ స్నేహితుడు రేవంత్‌రెడ్డి కావడం పట్ల, గతంలో రేవంత్ టిడిపిలో ఉండడం వంటి కారణాలతో రేవంత్ అభిమానులు పట్టణంలో పలు చోట్ల ప్లెక్సీలు ఏర్పాటు చేసి హర్షం ప్రకటించారు. ఐదేళ్ళపాటు సుపరిపాలన అందించి ప్రజల మన్ననలు పొందాలని పలువురు ఆకాంక్షించారు. ప్లెక్సీ ఏర్పాటు చేసినవారిలో మాజీ కౌన్సిలర్ ఎద్దు సోంబాబు తదితరులున్నారు.

## గంగానమ్మా..దండాలమ్మా..

కొల్లిపర,డిసెంబరు 3 ప్రభాతవార్త: ఒక వైపు భజంత్రీలు...మేళతాళాల మధ్యలో గంగానమ్మకు ప్రతి రూపమైన ఘటంకుండ ఊరేగింపు...మరోవైపు ప్రతి ఇంటికీ బంధువులు రాకతో ఇంటిళ్ళపాదీ సందడే..సందండి..ఏ వీధి చూసిన జనం..జనం..ప్రభంజనం..గ్రామమంతా పండుగ వాతావరణం...ఇంకో వైపున కళాకారుల ఆటలు..పాటలు..మధ్యలో ఎడ్ల జతలు..కొన్ని సెంటర్లలలో మోటార్ బైక్ విన్యాసాలు...మరో వైపున రాజకీయ పార్టీలకు సంబంధించిన పాటలతో మైకులహోరు...ఇంకో వైపున శ్రీగంగానమ్మతల్లికి మొక్కుబడులు తీర్చుకునే భక్త జనసందోహం..వారంతా అడుగు మడు గులు...నెత్తిమీద మొలకలు పెట్టుకుని ఆలయం వరకు కాలినడకతో వెళ్ళటం..కొందరు మెడల్లో గారెల బూరెలు దండలు వేసుకుని గుంపులు..గుంపులుగా







కలసి వెళుతుంటే అంతా సందడే..సందడిగా ఉంది..చూడటానికి కనులపండువగా ఉంది..ఇదంతా మండల కేంద్రం కొల్లిపరలో శ్రీగంగానమ్మ కొలుపులు పురస్కరిం చుకుని చోటు చేసుకున్న దృశ్యాలు...వివరాల్లోకి వెళితే కొల్లిపరలో శ్రీగంగానమ్మ కొలుపులు రెండేళ్ళకు ఒకసారి ఘనంగా నిర్వహిస్తారు.గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతలకు మొక్కుకుని,ఆ మొక్కులను కొలుపులు నిర్వహించేటప్పుడు తీర్చుకుంటారు. శ్రీగంగాన మ్మతల్లి క్షుద్రశక్తుల నుంచి గ్రామాన్ని కాపాడుతుందనేది గ్రామస్తుల నమ్మకం..దీనిలో భాగంగా కొల్లిపరలో నవంబరు 19 వ తేదీన ప్రారంభమయిన కొలుపులు అప్పటి నుండి 15 రోజుల పాటు నిత్యం ఘటం కుండ గ్రామంలో తిరగటంతో ప్రతి ఇంటిలో వండిన అన్నంలో తొలిముద్దను తీసి శ్రీగంగానమ్మకు ప్రతి రూపమైన ఘటంకుండలో పెడుతున్నారు.డిసెంబరు 3 వ తేదీన శ్రీగంగానమ్మ చెట్టు వద్ద ఏర్పాటు చేసిన పురం వద్ద నుండి అమ్మవారి ప్రతి రూపంమైన ఘటంకుండను నెత్తిన ఎత్తుకుని గ్రామంలో అన్ని ముఠాలు,గ్రామస్తులు కలసి ఊరేగింపుగా మేళతాళాలతో శ్రీగంగానమ్మతల్లి దేవాలయంకు చేరుకున్నారు.ఆ తల్లిని దేవాలయం చుట్టూ తిప్పి ఆలయంలో ఉంచారు..మొక్కులు ఉన్న వారితో పాటు గ్రామస్తులు అందరూ ఆలయం చుట్టూ గారెలు బూరెల దండలు మెడలో వేసుకుని..మొలకలు నెత్తిన పెట్టుకుని తిరిగారు.కొందరు భక్తులు నెత్తిమీద వేయినోళ్ళ కుండను పెట్టుకుని నడిచారు.ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పుష్ప దంపతులు జాలాది కుదురుతో అడుగు మడుగులు నిర్వహించి భక్తులతో కలసి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.అదేవిధంగా మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్,మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ శ్రీగంగానమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి అన్ని వీధులు సందడిగా మారాయి.ఎటువంటి సంఘటనలు జరగకుండా డీఎస్పీ ఆదేశాల మేరకు గ్రామంలో సీఐ శ్రీనివాసరెడ్డి,ఎస్ఐ రవీంద్రరెడ్డి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసారు.

## 'సీనియర్ సిటిజన్స్ ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి'



తెనాలి, డిసెంబర్ 3, ప్రభాత వార్త : వివిధ వృత్తులు, ఉద్యోగాలతో జీవితాన్ని అనుకూ లంగా మల్చుకోవడానికి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొవడం సహజమని వృద్దాప్యానికి చేరుకునే సమయంలో ఆరోగ్య పరిరక్షణకు కూడా తగు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం సీనియర్ సిటిజన్స్‌పై ఉందని రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీకృష్ణ అన్నారు. పెదరావూరులో ఆదివారం నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశంలో మురళీకృష్ణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సమావేశానికి ఖాదర్ బాషా అధ్యక్షత వహించగా కార్యదర్శి మల్లిఖార్జునరావు అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈనెలలో 75వసంతాలు పూర్తి చేసుకున్న సీనియర్ సిటిజన్స్ మల్లిపెద్ది హనుమంతరావు, ఎస్.వెంకటేశ్వరరావు, కె.చంద్రమౌళి, వై.సుభాష్‌చంద్రబోస్, యార్లగడ్డ హనుమంతరావు, నరసింహారావులను మారౌతు సీతారామయ్య, కన్నెగంటి మురళీలు సత్కరించారు. కార్యక్రమంలో గుత్తా వెంకటరత్నం, తదితర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## 2వవార్డులో 'బాబు ష్యూరిటీ' బాండ్లు పంపిణీ

తెనాలి, డిసెంబర్ 3, ప్రభాత వార్త : తెలుగుదేశం, జనసేన పార్టీలు ఉమ్మడి అజెండాగా చేపట్టిన ప్రచారంలో భాగంగా ఆదివారం పట్టణ ఐతానగర్‌లోని 2వ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా



వాణిజ్య విబాగం అద్యక్షులు ఈదర వెంకట పూర్ణచంద్, కన్నెగంటి మురళీకృష్ణల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్ళి కార్యకర్తలు, నాయకులు బాబు షూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ ఉమ్మడి అజెండా అంశాలను ప్రజలకు వివరిస్తూ బాండ్లు పంపిణీ చేశారు. ప్రధానంగా మహానాడులో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మ్యానిపెస్టో 6 సూపర్ పదకాలు ప్రాధాన్యత ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు పార్టీ బాధ్యులు వేమూరి గౌతమ్, తాడిబోయిన చంద్రశేఖర్, వంపుగళ్ళ రమేష్, సుమంత్, మహేష్, కన్నెగంటి కార్తీక్, యోహాను, చరణ్, దత్తు, నాగభైరవ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాస వనసమారాధనల కోలాహలం

తెనాలి, డిసెంబర్ 3, ప్రభాత వార్త : కార్తీక మాసంలో విశేషంగా నిర్వహించుకునే ఆధ్యాత్మిక, సామాజిక సేవ వనసమారాధన కార్యక్రమం ఆదివారం పట్టణ, పరిసర ప్రాంతాల్లో కార్తీక వనసమారాధన కార్యక్రమాలు కులాల వారీగా ఆ కుల సంఘాలతో ఘనంగా నిర్వహించారు. తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డులో యాదవ సమాజం వారి వనసమారాధన కార్యక్రమంలో మాజీ



మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని యాదవ సంఘీయులకు, నాయకులకు కార్తీక వనసమారాధన కార్యక్రమ ప్రాధాన్యతను వివరిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన యాదవ సంఘ నాయకులు పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ గడవర్తి సుబ్బయ్య, మేడిబోయిన గంగాయాదవ్, పలువురు యాదవ సంఘం నాయకులు, యువత మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను




సముచిత రీతిలో సత్కరించారు. ఇదే కార్యక్రమానికి జనసేన పార్టీ పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ హాజరై యాదవ సంఘీయులకు అభినందనలు తెలిపారు. అనంతరం ఈ క్రమంలో జనసేన పార్టీకి చెందిన యాదవ సంఘ నాయకులు టిడిపి నాయకులు మనోహర్‌కు ఆత్మీయ స్వాగతం పలికి సముచిత రీతిన సత్కరించారు. కాగా నాదెండ్ల మనోహర్ వైకుంఠపురంలో పద్మశాలీయ బహుమత్తమ సంఘం ఏర్పాటు చేసిన కార్తీక వనసమారాధనలో పాల్గొని ఆ సంఘీయులకు అభినందనలు తెలిపారు. హోల్‌సేల్స్ వస్త్ర వ్యాపారుల సంఘం చెంచుపేట నవోదయ రైస్‌మిల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్తీక వనసమారాధనకు నాదెండ్ల మనోహర్ ఆత్మీయ అతిధిగా హాజరయ్యారు. అనంతరం అగ్నికుల క్షత్రియుల వనసమారాదన కార్యక్రమాన్ని చినరావూరు సమీపంలో గల నూకల రామకోటేశ్వరరావు కళ్యాణ మండపంలో నిర్వహించగా జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, టిడిపి నాయకులు మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, మాజీ మంత్రి కొల్లు రవీంధ్ర తదితర రాజకీయ ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

# ‘గుంటూరు కారం’ సెకండ్ సాంగ్‌పై థమన్ ట్వీట్



సూపర్‌స్టార్ మహేష్‌బాబు ‘గుంటూరు కారం’ మూవీ తాజాగా హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది.. దీన్ని హారికా హాసిని క్రియేషన్స్ సంస్థ గ్రాండ్ లెవల్‌లో నిర్మిస్తోంది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు.. శ్రీలీల, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఈ మూవీకి థమన్ సంగీతం అందిస్తున్నారు. రమ్యకృష్ణ, ప్రకాష్‌రాజ్, జగపతిబాబు , సునీల్, బ్రహ్మానందం, రఘుబాబు జయరామ్ వంటి వారు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవల ఈచిత్రం నుంచి రిలీజ్‌అయిన ఫస్ట్‌సాంగ్ థమ్ మసాలా.. అందరి నుంచి సూపర్‌గా రెస్పాన్స్‌ను అందుకుంది. తాజాగా యూట్యూబ్‌లో 30 మిలియన్ వ్యూస్ కూడ అందుకుంది.. ఈసందర్భంగా సంగీత సంస్థ ఆదిత్య మ్యూజిక్ పెట్టి ట్విట్టర్ పోస్ట్ రీ ట్వీట్ చేసిన థమన్,, నెక్స్ట్‌సాంగ్ స్వీట్ స్పైస్ మాదిరిగా ఇన్‌స్టెంట్‌గా మరింత అదిరిపోనుందని పోస్ట్‌చేశారు.. ప్రస్తుతం ఆయన ట్వీట్ వైరల్ అవుతోంది... త్వరలో గుంటూరు కారం నుంచి సెకండ్ సింగిల్ సాంగ్‌ను మేకర్స్ రిలీజ్ చేయనున్నట్టు తెలుస్తోంది.. ఈ చిత్రం వచ్చే ఏడాది జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మురుగన్ తదుపరి ప్రాజెక్టుపై అప్‌డేట్



కోలీవుడ్ స్టార్ దర్శకుల్లో మురుగదాస్ ఒకరు.. తెలుగు ఆడియెన్స్‌కు కూడ ఆయన బాగా సుపరిచితులు.. ఆయన సినిమాలకు తెలుగులో కూడ మంచి మార్కెట్ ఉందనే సంగతి తెలిసందే.. అయితే ఆయన తన తదుపరి ప్రాజక్టుకు మాత్రం తాను బాగా టైంతీసుకోవవటంతో ఆ ప్రాజెక్టు కోసం మూవీ లవర్స్ ఎంతో ఎదురుచూస్తున్నారు.. ఇపుడు మురుగదాస్ కోలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో శివకార్తికేయన్‌తో ఓసినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంపై మురుగదాస్ ఫైనల్‌గా ఓ అప్‌డేట్‌ఇవ్వటంతో ఫ్యాన్స్‌లో వైరల్‌గా మారింది.. ఈసినిమా నుంచి వచ్చే ఏడాది జనవరి నుంచి స్టార్ట్‌చేయనున్నట్టుగా మురుగదాస్ కన్ఫర్మ్ చేశారు. దీంతో ఈ అప్‌డేట్ విషయంలో ఆయన ఫ్యాన్స్ సహా శివకార్తికేయన్ అభిమానులు కూడ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడికానున్నాయి.

# ‘హాయ్ నాన్న’ బ్లాక్‌బస్టర్ అవుతుంది

నాచురల్ స్టార్ నాని తాజా చిత్రం హాయ్ నాన్న. వైరా ఎంటర్‌టైన్‌మెంట్ తొలి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈచిత్రంతో శౌర్యున్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. మృణాల్ ఠాగూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రుతిహాసన్ కీలకపాత్రలో కన్పించనున్నారు. మోహన్‌చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డితీగల భారీ ఎత్తున నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్,, పాటలకు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రం డిసెంబర్ 7న విడుదల కానుందఇ.. యూనిట్ తాజాగా మ్యూజికల్ నైట్ ఈవెంట్ నిర్వహించింది. హీరో నాని కమ్మని.. ఈ ప్రేమలేఖనే ..పాటను పాడి అభిమానులను అలరించారు. నాని మాట్లాడుతూ, అందరూ ప్రాణం పెట్టి సొంత సినిమాలా




పనిచేశారు. వాందరికీ పేరపేరునా థాంక్స్ అన్నారు.. గురువారం విడుదల చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి అద్భుతమైన కథలు పెద్దపెద్ద బ్లాక్ బస్టర్స్ కావాలన్నారు. ఇలాంటి మంచి కథలు రావాలని, నటులని, దర్శకులను మోటివేట్ చేయాలని, అది హాయ్ నాన్న చేస్తుందనే నమ్మకం ఉందన్నారు.. డిసెంబర్ 7న థియేటర్‌లో కలిసి హాయ్ నాన్న ఎంజాయ్ చేద్దామన్నారు. కార్యక్రమంలో మృణాల్ ఠాకూర్, దర్శకుడు శౌర్యున్, ప్రియదర్శి, విరాజ్ అశ్విన్ మాట్లాడారు.




లేటెస్ట్ ఫోటో షూట్: రష్మిక మందన్న

# ‘అఖండ’కు రెండేళ్లు పూర్తి



‘నటసింహ’ నందమూరి బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన బ్లాక్ బస్టర్ మూవీ ‘అఖండ’.. ఈ మూవీలో బాలయ్య రైతుగా , అఘోరాగా రెండు పాత్రలో మెప్పించారు.. తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.. ఈయాక్షన్ ఎమోషనల్ ఫ్యామిలీ మాస్ ఎంటర్‌టైనర్‌లో ప్రగ్యజైస్వాల్ హీరోయిన్‌గా నటించి మెప్పించింది.. నెగెటివ్ పాత్రల్లో శ్రీకాంత్, నితిన్ మెహతా నటించారు.. ఈచిత్రానికి థమన్ సంగీతం అందించారు.. ఈచిత్రానికి సంబంధించి బిజీఎం ప్రధాన హైలెట్‌గా నిలిచింది.. ఈ చిత్రాన్ని అన్నివర్గాల ప్రేక్షకులను అలరించేలా అద్భుతంగా బోయపాటి తెరకెక్కించారు.. ద్వారక క్రియేషన్స్ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్మించింది.. అఖండ మూవీ బ్లాక్ బస్టర్ సక్సెస్‌ను సొంతం చేసుకుని నిర్మాతలు, బయ్యర్లకు కాసుల వర్షం కురిపించింది.. ఈ మూవీ ఆదివారంతో సక్సెస్‌ఫుల్‌గా రెండేళ్లు పూర్తిచేసుకోవటంతో బాలయ్య అభిమానులు, ప్రేక్షకులు యూనిట్‌కు తమ సోషల్ మీడియా ప్రొఫైల్స్ ద్వారా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ‘గేమ్ ఛేంజర్’ బ్యాలెన్స్ వర్క్



గ్లోబల్ మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ హీరోగా కియారా అద్వానీ హీరోయిన్‌గా తెరకెక్కుతున్న భారీ పాన్‌ఇండియా మూవీ గేమ్ చేంజర్.. ప్రముఖ దర్శకుడు శంకర్ దర్శకత్వంలో తెరకెక్కు తోంది.. ఈచిత్రం కోసం మెగా ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈచిత్రం షూటింగ్ ఇపుడు కొనసాగుతూ ఉండగా, ఈసినిమాఎపుడు కంప్లీట్ అవుతుందా? ఎపుడు రిలీజ్ అవుతుందా? అనేది ఎప్పటి నుంచో సస్పెన్స్‌గా ఆసక్తి రేపుతోంది. తాజాగా నిర్మాత దిల్‌రాజు ఫైనల్‌గా ఓ క్లారిటీ ఇవ్వటం ఫ్యాన్స్‌కి కాస్త ఊరట నిచ్చింది. సినిమా షూటింగ్ ప్రస్తుతం 80శాతం కంప్లీట్ అయ్యిందని ఆయన కన్ఫర్మ్ చేశారు. దీంతో ఇంకా మిగిలిన 20శాతం కంప్లీట్ అయితే సినిమా పూర్తవుతుందనేది తెలిసిందే.. రిలీజ్ ఎపుడు అనేది షూట్ కంప్లీట్ అయిన తర్వాత వెల్లడిస్తామని దిల్‌రాజు ఒకింత కన్ఫర్మ్ చేసేశారు.

# అభిరామ్ దగ్గుబాటి పెళ్లి ముచ్చట్లు!

టాలీవుడ్ సీనియర్‌నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు చిన్నకుమారుడు, నటుడు రానా దగ్గుబాటి సోదరుడు అభిరామ్ దగ్గుబాటి.. ఈ డిసెంబర్‌లో ఇవాహం చేసుకోబోతున్నట్టు వార్త వైరల్ అవుతోంది.. కాగా తాజా సమాచారం ప్రకారం డిసెంబర్ 6న రాత్రి 8.50 గంటలకు శ్రీలంకలోని సుందరమైన ఫైవ్‌స్టార్ రిసార్ట్స్ అనంత కలుతారాలో ప్రత్యూష చపరాలతో అభిరామ్ వివాహం



గ్రాండ్‌గా జరగనుంది.. దాదాపు 200 మంది వారి సన్నిహితుల, కుటుంబ సభ్యులు, సెలబ్రిటీల ఈ వివాహ వేడుకకు హాజరుకానున్నారు.. అయితే వివాహవేడుకలో పాలొనగనేందుకు అతిథులు సోమవారం శ్రీలంకలో అడుగు పెట్టనున్నారని తెలిసింది. మూడు రోజుల వివాహ వేడుకలు సోమ వారం రాత్రి 8.30 గంటలకు గ్రాండ్ డిన్నర్ పార్టీతో ప్రారంభం కానున్నాయి.. మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు మెహందీ వేడుక, అనంతరం విందు ఏర్పాటు జరగనుంది. బుధవారం ఉదయం 10.30 గంటలకు పెళ్లికూతురు వేడుక జరిపి సాయంత్రం 7 గంటలకు వివాహ వేడుకలు ప్రారంభం అవుతాయని తెలిసింది.. రాత్రి 8.50 గంటలకు సుముహూర్తం, వివాహం అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వచ్చి దగ్గుబాటి ఫ్యామిలీ రిసెప్షన్‌ను ఘనంగా నిర్వహించనుంది. దీనికి పలువురు సినీ, వ్యాపార, రాజకీయవర్గాలవారు, అభిమానులు హాజరుకానున్నారని దగ్గుబాటి కుటుంబ సన్నిహితుల సమాచారం.

# ‘విక్టరీ’ వెంకటేష్‌తో ‘నాచురల్’ స్టార్

సీనియర్ స్టార్ హీరోల్లో ‘విక్టరీ’ వెంకటేష్ ఒకరు.. ప్రస్తుతం ఆయన యువ దర్శకుడు శైలేష్ కొలను దర్శకత్వంలో సైంధవ్ అనే చిత్రంలో నటిస్తున్నారు. ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ వచ్చే ఏడాది జనవరి 13న రిలీజ్ కానుంది.. మరోవైపు యువ నటుడు నాచురల్‌స్టార్‌నాని హీరోగా శౌర్యున్ తెరకెక్కిస్తున్న తాజా చిత్రం హాయ్‌నాన్న అనే సంగతి తెలిసిందే.. ఈ మూవీలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా కన్పించనుంది.. ఈచిత్రం డిసెంబర్ 7న విడుదల చేయటానికి ప్లాన్ చేస్తు న్నారు. విషయం ఏంటంటే. ప్రస్తుతం హాయ్ నాన్న మూవీ ప్రమోషన్స్‌లో హీరో నాని బిజీగా పాల్గొం టున్నారు. అందులో భాగంగా వెంకటేష్‌తో కలిసి సరదాగా ఒక స్పెషల్ ఇంటర్వ్యూ నిర్వహిం చారు. ఈ ఇద్దరు హీరోలు కలిసి తమ తమ సినిమాల గురించిమాట్లాడారు.



సరదాగా ఇంటర్వ్యూ, తాలూకూ ఫొటో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.. పూర్తి ఇంటర్వ్యూ అతి త్వరలో రిలీజ్ కానుందని తెలిసింది..

# రవితేజ ‘ఈగిల్’ ఆడియో హక్కులు

మాస్ మహారాజా రవితేజ హీరోగా యువ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తెరకెక్కు తున్న తాజా థ్రిల్లింగ్ యాక్షన్ మూవీ ఈగిల్.. ఈ మూవీని పీపుల్స్‌మీడియా ఫ్యాక్టరీ సంస్థపై ప్రముఖ నిర్మాత టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిభొట్ల గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో అనుపమ పరమశ్వరన్, కావ్యాథాపర్ హీరోయిన్లుగా నటిస్తునాననరు. ఈచిత్రానికి దవ్ జంద్ సంగీతం అందిస్తునాననరు. ఇప్పటికే పోస్టర్లు, ఫస్ట్‌లుక్ టీజర్‌తో అందరినీ ఆకట్టుకున్న ‘ఈగిల్’ మూవీ ఆడియో రైట్స్‌ను ప్రముఖ మ్యూజిక్ సంస్థ ఐకాన్ మ్యూజిక్ భారీ ధరకు సొంతం





చేసుకుంది.. అతి త్వరలో ఈగల్ ఫస్ట్‌సాంగ్ రిలీజ్‌కానుంది.. అన్ని కార్యక్రమాలు ముగించుకుని ఈచిత్రం వచ్చేఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదల కానుంది..రవితేజ పవర్‌ఫుల్ రోల్‌లో కన్పించనున్నారు. ఈ మూవీలో మధుబాల, అవసరాల శ్రీనివాస్,నవదీప్ కీలకపాత్రల్లో కన్పించనున్నారు.

# రోషన్ కనకాల ‘బబుల్ గమ్’ విశేషాలు

రవి కాంత్ పేరేపు దర్శకత్వంలో రోషన్‌కనకాల తొలి చిత్రం బబుల్ గమ్. ఇప్పటికే హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది.. మేకర్స్ ఇప్పటి వరకు విడుదల చేసిన టీజర్, పాటలకు అద్భుతమైన స్పందన వచ్చింది. శ్రీచరణ్ పాకాల సంగీతం అందించారు. తాజాగా ఈచిత్రం నుంచి థర్డ్‌సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు.. ఈచిత్రం నుంచి మూడో పాట జాను.. డిసెంబర్6న విడుదల చేయనున్నారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో లీడ్‌పెయిర్ కెమిస్ట్రీ చాలా ఎట్రాక్టివ్‌ఆ ఉంది.. జాను పాట మనసుని



కదిలించే మెలోడీగా ఉండబోతోంది.. మనసుని హత్తుకునే జెన్జీ ప్రేమకథతో ప్రేక్షకులను కట్టిపడేసేలా బబుల్‌గమ్‌ను దర్శకుడు అద్భుతంగా తెరకెక్కించారు. మానస చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. సరికొత్త రొమాంటిక్ జర్నీతో ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. పీపుల్‌మీడియా ఫ్యాక్టరీతో కలిసి మహేశ్వరి మూవీస్ నిర్మిస్తోంది. ఈచిత్రం డిసెంబర్ 29న విడుదల కానుంది.

# ‘అధర్వ’ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్: యూనిట్


క్రైమ్,సస్పెన్స్, థ్రిల్లర్ జానర్ సినిమాలోక్లూస్ టీం ప్రాధాన్యతను చూపిస్తూ తెరకెక్కినచిత్రం అధర్వ.. కార్తీక్‌రాజు, సిమ్రన్‌చౌదరి, ఐరాబు హీరోహీరోయిన్లుగా నటించారు.. మహేష్‌రెడ్డి తెరకెక్కించారు.. ఈ మూవీని నూతలపాటి నరసింహం,అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై సుభాష్ నూతలపాటి నిర్మించారు.. ఈచిత్రం డిసెంబర్ 1న



విడుదలై ప్రశంసలు అందుకుంది. సక్సెస్‌మీట్‌ను ఘనంగా నిర్వహించారు. హీరోకార్తీక్ రాజు మాట్లాడుతూ, అధర్వ చిత్రానికి ఫుల్ పాజిటివ్ రిపోర్టులు వచ్చాయన్నారు.. మొదటిరోజే ఇంత మంచి ఆదరణ రావటం ఆనందంగా ఉందన్నారు. మేం పడ్డ కష్టాన్ని మర్చిపోయామని తెలిపారు. నిర్మాత సుభాష్ మాట్లాడుత,సినిమాకు ఇంత పెద్ద స్పందన వస్తుందని అనుకోలేదన్నారు. ఇంతపెద్ద విజయం అందిస్తున్న ప్రేక్షకులకు థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో గగన్ విహారి,దర్శకుడు మహేష్ రెడ్డి, సిమ్రన్‌చౌదరి, కల్పికా గణేష్, విజయరామరాజు తదితరులు మాట్లాడారు.

# 100 మిలియన్‌కు పైగా...వ్యూస్

పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్‌తాజా చిత్రం ‘సలార్’.. ఈచిత్రంపై తొలి నుంచి అందరిలో భారీ అంచనాలు ఏర్పడిన సంగతి తెలిసిందే. తాజాగా రిలీజ్ అయిన థియేట్రికల్ ట్రైలర్ ఒక్కసారిగా వాటిని మరింతగా పెంచేసింది.. ఈమూవీలో దేవా అనే పవర్‌ఫుల్ రోల్‌లోప్రభాస్ నటిస్తున్నారు.. ఈమేరకు ట్రైలర్‌ను బట్టి తెలుస్తోంది. ట్రైలర్‌లో ప్రభాస్‌లుక్స్, డైలాగులు సూపర్‌గా ఉన్నాయి.. పృధ్వీరాజ్ సుకుమారన్, జగపతి బాబు, రామచంద్రరాజు , ప్రియారెడ్డి, ఈశ్వరరావు, వంటివారు ట్రైలర్‌లో కన్పించారు. శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈమూవీ ట్రైలర్‌లోమాస్ యాక్షన్ సన్నివేశాలతో పాటు విజువల్స్ బ్యాగ్రౌండ్ స్కోర్ కూడా అదిరిపోయాయి... మొత్తంగా ఐదు భాషల ఆడియెన్స్ ముందుకు వచ్చిన సలార్ ట్రైలర్ ప్రస్తుతం 100 మిలియన్ వ్యూస్‌తో యూట్యూబ్‌లో దూసుకుపోతోంది.. సలార్ మూవీని హోంబలే ఫిల్మ్స్ నిర్మిస్తోంది... ఈచిత్రం డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా పలు భాషల్లో ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.



# 12 రాష్ట్రాల్లో బిజెపి, మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్



## బలం పెంచుకుంటున్న కాషాయదళం

## అంతఃకలహాలతో కాంగ్రెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఓట్లలెక్కింపు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో మూడింట బిజెపి జెండా ఎగురవేసింది. దీనితో పార్టీ ఇపుడు దేశంలోని 12 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నట్లు తేలింది. అలాగే కాంగ్రెస్ రెండో అతిపెద్ద జాతీయ పార్టీ ఇపుడు కేవలం మూడురాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉన్నట్లయింది. రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్ ఓటమి తర్వాత పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల సంఖ్య మూడుకు పడిపోయింది ఇక ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ,పంజాబ్ రాష్ట్రాల్లో మాత్రమే అధికారంలో ఉంది. జాతీయ పార్టీల్లో ఇపుడు ఆమ్ ఆద్మీపార్టీ మూడో పార్టీ అనే చెప్పాలి. బిజెపి కేంద్రంతోపాటు ఉత్తరాఖండ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, గుజరాత్, గోవా, అస్సాం, త్రిపుర, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. ఇపుడు మధ్య ప్రదేశ్,రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్‌లలో కూడా అధికారానికి వస్తోంది. దీనితో మొత్తం 12 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉన్నట్లయింది. బిజెపి సొంతంగా 12 రాష్ట్రాల్లో ఉంటే కొన్ని ప్రభుత్వాల్లో మిత్రపక్షంగా కూడా ఉంది. మహారాష్ట్ర, మేఘాలయ, నాగాలాండ్, సిక్కిం రాష్ట్రాల్లో అధికారంలో మిత్రపక్షంగా వ్యవహరిస్తోంది.

ఇపుడు కాంగ్రెస్ పార్టీపరంగా చూస్తే కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణల్లో అధికార పగ్గాలు చేపట్టింది. తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్‌ను ఓడించి అధికారం చేపట్టింది. అలాగే బీహార్, జార్ఖండ్, తమిళనాడులోని డిఎంకె ప్రభుత్వాల్లో అధికార మిత్రపక్షంగాకూడా వనయవహరిస్తోంది. అయితే ప్రభుత్వంలో చేరలేదు. ఆమ్ ఆదీనమపార్టీపరంగాచూస్తే రెండు రానరష్టాల్లో అధికారంలో ఉండటంతో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా వచ్చింది. కాంగ్రెస్ వాటా క్షీణించింది. ఉత్తర భారతంలో అతిపెద్దప్రతిపక్ష పార్టీగా వస్తోందని ఆప్ నేత జాస్మిన్‌షా ప్రకటించారు. భారత్‌లో ప్రస్తుతం ఆరుజాతీయ పార్టీలున్నాయి. బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీ, సిపిఐఎం, ఎనపిపి, ఆప్ పార్టీలుమాత్రమే ఉన్నాయి. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో సిక్కిం, అరుణాచల్‌ప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లు ఎన్నికలకు వస్తాయి.

జమ్ముకాశ్మీర్‌కు సైతం ఎన్నికలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈసారి ఎన్నికల్లో అనేక మంది లోక్‌సభ ఎంపిలు కూడా పోటీచేయడంతో ఇపుడు లోక్‌సభా పరంగా వారి స్థానాలుకూడా ఖాళీ అవుతాయి. అయితే వచ్చే ఏడాదే సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉండదని రాజకీయ పార్టీలు భావిస్తున్నాయి.



## హిందీబెల్ట్‌లో ఓటమి
## ఇండియా కూటమిపై ప్రభావం

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** దేశంలోని హిందీబెల్ట్‌లో కాంగ్రెస్‌పార్టీ ఓటమి ఇండియాకూటమిపై ప్రభావం చూపిస్తుందని పరిశీలకుల అంచనా. దీనితో కూటమిలో పార్టీ స్థితిగతులను పార్టీహోదాను మరోసారి ప్రభావితంచేస్తుంది. చివరినిమిషం వరకూ ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్‌లు చేజిక్కించుకోగలమని భావించింది. మధ్యప్రదేశ్‌లో కూడా ఈసారి ఎలాగైనా గెలుస్తామని భావించింది. అయితే బిజెపిని వెన్నంటినడిచింది. ఫలితాల్లో మూడింట్లోను బిజెపి దూసుకుపోయింది. కేవలం తెలంగాణలో మాత్రమే పార్టీ విజయం సాధించి కొంత పేరునిలబెట్టింది. కూటమిలోని బెంగాల్ టిఎంసి అప్పుడే కాంగ్రెస్‌పై విమర్శలు ఎక్కుపెట్టింది.

టిఎంసి ప్రతినిధి కునాల్‌ఘోష్ మాట్లాడుతూ ఇది బిజెపి విజయం అనడానికి వీలులేదని, కాంగ్రెస్ పార్టీ వైఫల్యమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ జమీందారి మనస్తత్వంనుంచి బయటకు రావాలని ఇతర సీనియర్ నాయకులు మమతా బెనర్జీ వంటి వారి అభిప్రాయాలు గౌరవించాల్సి ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ ఓటమి, ఇండియా కూటమి ఓటమి కానేకాదని జనతాదళ్ సీనియర్ నాయకుడు కెసి త్యాగిఅన్నారు. కాంగ్రెస్ పార్టీ బిజెపికి పోటీ కాదన్నారు. పార్టీ తనకున్న సమస్యలనుంచి ముందు బైటపడాలన్నారు. ఈనెల 6వ తేదీ నిర్వహించనున్న సమావేశంలోనే పార్టీ వైఫల్యాలపై చర్చించాల్సి ఉంటుందన్నారు. పంటలన్నీ ఎండిపోయిన తర్వాత వర్షాలు వచ్చి ఉపయోగం ఏముంటుందని త్యాగిఅన్నారు.

ఎన్సీపి నేత శరద్ పవార్ మాట్లాడుతూ ఈ తీర్పు ఇండియా కూట మిపై ఎలాంటి ప్రభావం ఉండదని అన్నారు. పార్టీ అధ్యక్షుడు ఖర్గేను కలుసుకుంటున్నామని, క్షేత్ర స్థాయి వాస్తవాలపై చర్చిస్తామని అన్నారు. సమావేశం తర్వాతనే మాట్లాడతామన్నారు. రాహుల్ నిర్వహించిన భారత్‌జోడో యాత్రకు తెలంగాణలో మంచి ఫలితాలు వచ్చాయన్నారు.

హిందీ బెల్ట్‌లో ఓటమిపైపార్టీ పునరాలోచన చేసుకోవాల్సి ఉంటుంది. కులగణన నిర్వహించాలన్న కూటమి డిమాండ్ కొంతమేర దెబ్బతీసిందనే చెప్పాలి. దీనివల్ల ఈపార్టీలు దళిత, గిరిజన వ్యతిరేకులన్న భావనను తీసుకువచ్చేందుకు బిజెపి కృషిచేసిందన్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘర్‌లలోని ఫలితాలు ఇందుకు నిదర్శనం అన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్న మధ్యప్రదేశ్‌లో బిజెపి తన స్థానాన్ని మెరుగుపరుచుకుందని కాంగ్రెస్ సీనియర్లు చెపుతున్నారు.

## ఓటమి తాత్కాలికమే!
### అన్నీ పరిష్కరిస్తాం.. మళ్లీ పగ్గాలుచేపడతాం: ఖర్గే

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** ఓట్లలెక్కింపు జరిగిన నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఒక రాష్ట్రంలో అధికార పగ్గాలుచేపడుతుంటే ఇప్పటికే అధికారంలో ఉన్న రెండు రాష్ట్రాలను చేజార్చుకుంది. రాజస్థాన్ పరంగా సిఎం అశోక్‌గెహ్లోత్ ఆధ్వర్యంలోని కాంగ్రెస్‌పార్టీ ఓటమికి అంతర్గత కుమ్ములాటలేనని చెప్పాలి. అదేవిధంగా ఛత్తీస్‌ఘర్ కూడ అదేపరిస్థితి రాష్ట్రంలో భూపేష్ భాగెల్‌కు డిప్యూటిసిఎం సింగ్‌దేవ్‌నుంచి ఎప్పుడూ తలనొప్పులే ఎదురయ్యాయి. ఇక మధ్యప్రదేశ్ పరంగా చూస్తే బిజెపి ఐదోసారి పాలనపగ్గాలు చేపడుతోంది. కాంగ్రెస్‌నుంచే అధికారాన్ని కైవసం చేసుకున్న మధ్యప్రదేశ్‌లో ఈసారి కష్టపడినా హస్తం పార్టీకి అవకాశం రాలేదు. ఇక తెలంగాణలో అయితే పదేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ పునరాగమనం చేసింది. పార్టీ ఓటమి ఫలితాలపై రాహుల్ గాంధీ స్పందించారు. ఈమూడు రాష్ట్రాల్లో మా పార్టీ పనితీరు నిరాశకలిగించిందని, అయితే అన్ని సమస్యలను పరిష్కరించుకుని పార్టీని మరోసారి పటిష్టంచేసుకుంటూ ఈమూడు రాష్ట్రాల్లో మళ్లీ అధికారంలోకి రాగలమని ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే తన సోషల్‌మీడియా ఖాతాలో ట్వీట్‌చేసారు.

## ఇప్పటికైనా మారండి.. లేదంటే
# ప్రజలే బుద్ధిచెబుతారు



**బిజెపి కేడర్‌తో జరిగిన సమావేశంలోప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,డిసెంబరు 3:** ఇప్పటికయినా మీ పద్ధతులు మార్చుకోండి లేదంటే ప్రజలు మీకు బుద్ధిచెపుతారు అని మోడీ విపక్షాలకు వార్నింగ్ ఇచ్చారు. మూడు రాష్ట్రాల్లో బిజెపి గణనీయమైన విజయం సాధించిన అనంతరం బిజెపి కేంద్రకార్యాలయంలో పార్టీకేడర్‌ను ఉద్దేశించి మోడీ మాట్లాడుతూ విజయానికి కారకులైన ప్రతి ఒక్కరినీ అభినందించారు. అంతేకాకుండా ఇదే వేదికపైనుంచి విపక్షాలను హెచ్చరించారు. నేటి విజయం ఒక చరిత్రాత్మకమైనదని, అనూహ్యమైనదని సబ్‌కా సాథ్, సబ్‌కావికాస్ భావన అందరిలోను వచ్చిందని అన్నారు. భారత్ అభివృద్ధి నినాదం ప్రజల్లోకి వెళ్లిందని అన్నారు. నేటి మూడు రాష్ట్రాల విజయం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయానికి పునాదులు వేసిందని మోడీ అన్నారు. అణగారిన వర్గాల వాణి ఇపుడు స్వేచ్ఛగా వినిపిస్తుందని, నిజాయితీ, సుపరిపాలన గెలిచిందని మోడీ అన్నారు. నేటి విజయంతోనే ప్రజలు అవినీతి, బుజ్జగింపు, వంశపారంపర్య రాజకీయాలపట్ల ఏహ్యాభావంతో ఉన్నట్లు రుజువుచేసా యన్నారు. ఆదివారంనాటిఫలితాలు కాంగ్రెస్ పార్టీకి, కూటమికి ఒక గుణపాఠం వంటివని అవినీతి వ్యతిరేక ప్రచారానికి భారీ మద్దతు లభించిందని, అవినీతి నేతలతో జతకట్టి ఎవరైతే వెళుతున్నారో వారందరికీ ఓటర్లు స్పష్టమైన హెచ్చరికలు జారీచేసారని ఎద్దేవాచేసారు. అలాగే దేశవ్యాప్త కులగణనపైనా మోడీ మండిపడ్డారు. 2024 ఎన్నికలకోసం మాత్రమే ఈ నినాదంతెచ్చారని, కులం ప్రాతిపదికన దేశాన్ని చీల్చేకుట్రలు చేసారన్నారు. నాకు కేవలం నాలుగే కులాలున్నాయని, మహిళ, యువత, రైతులు, నిరుపేదలు ఇవే తనముందున్న కులాలని చెపుతూ వచ్చానని ఇప్పటికీ కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. మధ్యప్రదేశ్, రాజస్థాన్; ఛత్తీస్‌ఘర్ ప్రజలు బిజెపిపట్ల అభిమానం చూపించారని, తెలంగాణలో కూడా ప్రజలు బిజెపికి మరింతగా మద్దతు పలికారని అన్నారు. అలాగే తెలంగాణతో పార్టీకి తనకు ఉన్న అనుబంధం పటిష్టమైనదని, ఎవ్వరూ విడదీయరానిదని అన్నారు. బిజెపి ఈ రాష్ట్రంలో ప్రజలకోసం మరింతగా పనిచేస్తుందని అన్నారు. తెలంగాణ సోదర సోదరీమణులు బిజెపికి గడచిన కొంతకాలంగా మద్దతునిస్తున్నారని, ఈ ఎన్నికల్లో ఆ మద్దతు మరింత పెరిగిందని ఇలాగే కొనసాగుతుందని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలకోసం మరింతగా కృషిచేస్తామని ఆయన సోషల్‌మీడియాలో సందేశం ఇచ్చారు.

## నా ఎత్తుపై వ్యాఖ్యలుచేసిన వారికి
# ప్రజలే జవాబు చెప్పారు
### ప్రియాంక వ్యాఖ్యలపై జ్యోతిరాదిత్య సింధియా



**భోపాల్, డిసెంబరు 3:** మధ్యప్రదేశ్‌లో బిజెపి ఐదోసారి పాలనపగ్గాలుచేపడుతుండటంపై పార్టీ శ్రేణులు సంబరాలుచేసుకుంటున్నాయి. ఈసందర్భంగా కాంగ్రెస్‌పై తిరుగుబాటుచేసి బిజెపిలోకి వచ్చికేంద్రమంత్రి అయిన గ్వాలియర్ యువరాజు జ్యోతిరాదిత్య సింధియాపై ప్రియాంక గాంధీచేసిన వ్యాఖ్యలకు సింధియా గట్టి కౌంటర్ ఇచ్చారు. సింధియాపై ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ పొట్టివాడయిన సింధియాతో ఉత్తరప్రదేశ్‌లోకలిసి పనిచేసానని, పొట్టివాడే కానీ మరింతఅహంకారమని వాభాయ్ వాఅని వ్యాఖ్యలు చేసారు. కార్యకర్తలు ఎవరయినా ఆయనవద్దకువెళ్లాలంటే ముందు మహరాజ్ అని సంభోదించాలని లేదంటే వారి సమస్యలను అసలు పట్టించుకోరని, పరిష్కారం కానేకావన్నారు.

రాజరిక సాంప్రదాయాలనే సింధియా కొనసాగిస్తున్నారని, బ్రిటిష్ పాలనలో 1857 తిరుగుబాటులో ఇదే కుటుంబం బ్రిటిష్ వారి పంచన చేరిందని ఆమె విమర్శలుచేసారు. తిరిగి అదేవిధంగా సింధియా 2020లో కమల్‌నాథ్ ప్రభుత్వంపై తిరుగుబాటుచేసి ప్రభుత్వాన్ని కూల్చారని, పార్టీకి ద్రోహంచేసారని ఆమె అన్నారు. అందుకుగాను ఆయనకు ఆపార్టీ కేంద్ర మంత్రిపదవి, రాజ్యసభ సభ్యత్వం ఇచ్చాయని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై సింధియా స్పందించారు. ముందునుంచి కూడా తాను బిజెపి గెలుస్తుందని చెపుతూనే ఉన్నానని, గ్వాలియర్ మాల్వాప్రాంతంలో ప్రజలు బిజెపికే పట్టం కట్టారని, కొందరు నా ఎత్తుపై వ్యాఖ్యలు చేసారని, ఇపుడు తమ ప్రాంతప్రజలు ఇచ్చిన తీర్పుతో గ్వాలియర్ మాల్వాప్రజలు ఎంత ఎత్తయిన వారో తెలుస్తుందని ఎద్దేవాచేసారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలువల్లనే రాష్ట్రంలో ఐదోసారి ప్రజలు శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు పట్టం కట్టారని గుర్తుచేసారు. గడచిన మూడేళ్లుగా తనను వెంటాడుతున్న అడ్డంకులన్నింటినీ అధిగమించానని ఇక రాష్ట్రంలో బిజెపి జనరంజక పాలన అందించగలదని అన్నారు.

## 6న ఇండియా కూటమి
# కీలక భేటీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌సహా మూడు రాష్ట్రాల్లో బిజెపి ఆధిక్యంలో ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 6న ఇండియా కూటమి భాగస్వాములతో అత్యవసరంగా సమావేశాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చింది. ద్రవిడ మున్నేట్ర కజగం, తృణమూల్ కాంగ్రెస్‌తో సహా కూటమి భాగస్వాములకు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమాచారాన్ని అందజేశారు. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి పెద్ద రాష్ట్రాల్లో బిజెపి ఘనవిజయం సాధించడంతో ఇండియా కూటమి తదుపరి కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల గురించి చర్చించనున్నట్లు సమాచారం. దేశంలో బిజెపిని ఓడించడమే ధ్యేయంగా కాంగ్రెస్ నేతృత్వంలో ఇండియా కూటమి పేరుతో ప్రతి పక్షాలన్నీ ఏకమైన విషయం విదితమే. బీహార్ సిఎం నితీష్‌కుమార్ అధ్యక్షతన పాట్నాలో మొదట భేటీ అయ్యారు. తర్వాత బెంగళూరులో జరిగిన సమావేశంలో ఇండియా కూటమిగా నామకరణం చేశారు.

# ఆ శాపమే కాంగ్రెస్‌ను ముంచేసింది
## కాంగ్రెస్ ఎంపి సంచలన వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, డిసెంబర్ 3:** ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికల ఫలితాల తొలి ట్రెండ్ ప్రకారం బిజెపి ఆధిక్యం కొనసాగుతోంది. మూడు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ వెనుకంజలో ఉన్న నేపథ్యంలో ఆ పార్టీ ఎంపి, ప్రియాంకగాంధీ వాద్రా రాజకీయ సలహాదారు ఆచార్య ప్రమోద్ కృష్ణం కీలక వ్యాఖ్యలు చేశారు. సనాతన్‌ను వ్యతిరేకించడమే కాంగ్రెస్ పార్టీని ముంచేసిందన్నారు. గతంలో మహాత్మాగాంధీ బోధనలకు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీని కార్ల్ మార్క్స్ సిద్ధాంతానికి మద్దతివ్వడం, సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడమే శాపమంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది కాంగ్రెస్ పార్టీ ఓటమి కాదు. కూల్చివేస్తామని ప్రకటించిన వారికి కాంగ్రెస్ మద్దతిస్తోంది. సెక్యులరిస్ట్ మహాత్మా గాంధీని అనుకరించే కాంగ్రెస్ పార్టీ, సనాతన్‌ని వ్యతిరేకించడం శాపం అని పేర్కొన్నారు. హిందూ వ్యతిరేక మనస్తత్వం ఫలితమే ఇదని ప్రమోద్ కృష్ణం పేర్కొన్నారు. కాంగ్రెస్ మతాన్ని అగౌరవపరిచింది. సనాతన్ శాపం కారణంగా తాము ఓడిపోయాం అంటూ ట్వీట్‌లో ఇదే అభిప్రాయాన్ని ప్రకటించారు. భావాన్ని తెలియజేశాడు. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మెజారిటీ మార్క్ దాటేసిన బిజెపి ప్రభుత్వ ఏర్పాటు ఖాయమంటూ బిజెపి సంబరాలు చేసుకుంటోంది.

దీంతో దశాబ్దాలుగా కొనసాగుతున్న ట్రెండ్ ఈసారి కూడా రిపీట్ అయింది. ఇప్పటిదాకా అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను కాదని బిజెపికి ప్రజలు పట్టం కట్టినట్లు కనిపిస్తోంది. 2018లో రాష్ట్రంలో కాంగ్రెస్ భారీ మెజారిటీతో విజయం సాధించి వసంధరా రాజే ప్రభుత్వాన్ని ప్రతిపక్షంలోకి నెట్టింది. అశోక్ గెహ్లాత్ సిఎంగా ప్రభుత్వం ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఇప్పుడు కాంగ్రెస్‌ను ఓడించి, అధికారాన్ని తిరిగి చేజిక్కించుకోవాలని బిజెపి చూస్తోంది. బిజెపి నేత, మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజే ఝల్రాపటన్ అసెంబ్లీ స్థానంలో భారీ మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థికంటే 53,193 ఓట్ల ఆధిక్యంలో విజయం సాధించారు. దీంతో తమ నేత మళ్లీ రాజస్థాన్ ముఖ్యమంత్రి కుర్చీని అధిరోహించాలని ఆమె విధేయులు కోరుకుంటున్నారు. బిజెపి ఎంపి దియా కుమారి విద్యాధర్ నగర్‌లో 71,368 ఓట్ల తేడాతో కాంగ్రెస్ సీతారాం అగర్వాల్‌పై విజయం సాధించారు. రాజకుటుంబానికి చెందిన కుమారి కూడా సిఎం రేసులో ఉన్న సంగతి తెలిసిందే. తన విజయం సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆమె దేశవ్యాప్తంగా మోడీ సునామీ వస్తోందని వ్యాఖ్యానించారు.

## యుద్ధం అనంతరం సరిహద్దుల్లో
## భద్రతా చర్యలకు ఇజ్రాయెల్ ప్రతిపాదనలు



**జెరూసలేం, డిసెంబరు 3:** భవిష్యత్తులో ఉగ్రవాదుల నుంచి తమ ప్రజలకు ఎలాంటి హాని కలుగకుండా ఉండాలని ఇజ్రాయెల్ కోరుకుంటోంది. ఇందుకోసం సరిహద్దు వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లపై తమ ప్రతిపాదనను అరబ్ దేశాలకు ఇజ్రాయెల్ తెలియజేసింది. కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. యుద్ధం ముగిసిన తర్వాత ఉగ్రవాదుల నుంచి మళ్లీ తమ ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా దాడులను నిరోధించేందుకు ఇజ్రాయెల్ ప్రణాళికలు రచిస్తోంది. అందుకోసం గాజా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లపై తమ ప్రతిపాదనను అరబ్ దేశాలకు తెలియజేసినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సీనియర్ సలహాదారుడు మార్క్ రెగెవ్ మీడియాకు వెల్లడించారు.

అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు సరిహద్దును దాటుకుని ఇజ్రాయెల్‌లో ప్రవేశించి ప్రజలపై మారణహోమం జరిపిన విషయం తెలిసిందే. 'సరిహద్దులను దాటుకుని హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్‌లోకి చొరబడి ప్రజలను చంపారు. యుద్ధం ముగిసిన తర్వాత భవిష్యత్తులో ఉగ్రవాదులనుంచి మా ప్రజలకు ఎలాంటి ముప్పు కలగకుండా ఉండాలని కోరుకుంటున్నాం. అందుకోసం యుద్ధం ముగియగానే గాజా సరిహద్దుల నుంచి హమాస్‌ను తొలగించి.. దాడులను నిరోధించేలా ఆ ప్రాంతంలో పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలి. గాజా సరిహద్దులో పాలస్తీనా వైపుగా కట్టుదిట్టమైన భద్రతా బఫర్‌జోన్లను ఏర్పాటు చేయాలని ఇజ్రాయెల్ కోరుకుంటోంది. ఈ విషయంలో అరబ్ దేశాలతో భాగస్వామ్య పంచుకుంటాం' అని మార్క్ రెగెవ్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. కాల్పుల విరమణ ఒప్పందం ముగియడంతో గాజాపై మళ్లీ ఇజ్రాయెల్ దాడులను కొనసాగిస్తోంది.

## సిఎం పదవికి
## గెహ్లాట్ రాజీనామా



**జైపూర్, డిసెంబరు 3:** రాజస్థాన్‌లో ఫలితాలు తారుమారుకావడం, అధికారపగ్గాలుచేపట్టే మెజార్టీ స్థానాలు బిజెపి పరం కావడంతో ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ తనపదవికి రాజీనామాచేసారు. తన రాజీనామాలేఖను గవర్నర్ కల్‌రాజ్‌మిశ్రాను కలిసి అందచేసారు. మూడొంతులమెజార్టీతో బిజెపి అధికారపగ్గాలు చేపట్టేందుకు సిద్ధం అవుతోంది. పార్టీ ఘోరపరాజయానికి రాజస్థాన్ పార్టీలో ఉన్న అంతఃకలహాలేనని చెప్పకతప్పదు. ఇప్పటివరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగిన అశోక్ గెహ్లోత్ తన రాజీనామాలేఖను గవర్నర్ మిశ్రాకు అందచేసారు. మొత్తం 199 స్థానాలకు గాను జరిగిన ఎన్నికల్లో బిజెపి 114 స్థానాలు గెలుచుకోగా కాంగ్రెస్ పార్టీ 70 స్థానాలకు మాత్రమే పరిమితం అయింది. ఇతరులు ఏకంగా 14 స్థానాల్లో గెలిచి తమ సత్తా చూపించారు.

# లోక్‌సభ ఎన్నికలపై బిజెపి ఫోకస్



**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** హిందీ బెల్ట్‌లో మూడు రాష్ట్రాలను కైవసం చేసుకోవడం ద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికలకు పార్టీ మరింత బలోపేతం అవుతున్నదన్న సంకేతాలు బిజెపి కేడర్‌లోకి బలంగా పోయాయి. నాలుగు రాష్ట్రాల్లో మూడింటిని బిజెపి గెలుచుకోగా తెలంగాణ మాత్రం కాంగ్రెస్ కైవసంచేసుకుంది. బిజెపి విజయానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాపులారిటీ, ఆయన చరిష్మాయే కీలకం అని చెప్పాలి. హిందీ హార్ట్‌లాండ్ రాష్ట్రాల్లో పార్టీకి బలమైన స్థానిక నాయకులు లేదా సిఎం అభ్యర్థులు లేరు. అయినా బిజెపి గెలిచింది. అది కేవలం మోడీ వల్లనే అని చెప్పాల్సిందే. 2019లో 225 లోక్‌సభ స్థానాలకు గాను 177 స్థానాలను బిజెపి గెలిచిన హిందీ బెల్ట్‌లో బిజెపి ఆధిపత్యం సవాలుచేయడంలో కాంగ్రెస్ విఫలం అయింది. ఈ రాష్ట్రాల్లో అధికార వ్యతిరేక సెంటిమెంట్ లేదా రైతుల నిరసనలను కాంగ్రెస్ వినియోగించుకోలేకపోయింది. ఓటర్లను సమీకరించడంలోను, అంతర్గత సమస్యలను అధిగమించడంలో బిజెపి సంస్థాగత బలం కేడర్‌బేస్ స్పష్టంగా ఉంది. ఎంపిలో జాతీయ స్థాయి నేతలను నిలపడం, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో సీఎంలను మారనచడం వంటి వ్యూహాత్మక ఎత్తుగడలను కూడా పార్టీ చేపట్టింది. రెండు దశాబ్దాలుగా పార్టీ అధికారంలో ఉన్న మధ్యప్రదేశ బిజెపికి కంచుకోటగా మారింది. 2022లో కర్ణాటక ఓటమి తర్వాత మధ్యప్రదేశ్‌లో బిజెపిపనితీరు మరింతగా మెరుగుపడి విజయం వైపు పరుగులు తీసింది. ఇపుడు అసెంబ్లీ ఎన్నికలను పరిగణనలోనికి తీసుకుంటే రాహుల్ గాంధీ దేశవ్యాప్త కులగణన పిలుపు ఇవ్వడం వల్ల ఒరిగిందేమీలేదు. ఆయన పిలుపు ఓటర్లను బిజెపి పార్టీనుంచి ప్రజలను దూరం చేయలేకపోయింది. బిజెపి తన ఒబిసిస్థావరం కాపాడుకోగలిగింది. ఎంపి, రాజస్థాన్, ఛత్తీస్‌గడ్‌లలో ఒబిసి ఆధిక్యత ఉన్న చాలా స్థానాలను గెలుచుకుంది. బిజెపి గిరిజన ప్రజల ఓట్లను కూడా పొందింది. ఈ రాష్ట్రాల్లో రిజర్వు అయిన ఎస్టీ స్థానాలను గెలుచుకుంది. రెండుదశాబ్దాల అధికారవ్యతిరేకత ఉన్నా కాంగ్రెస్ మధ్యప్రదేశ్ రాష్ట్రాన్ని తిరిగిపొందలేకపోయింది. ఛత్తీస్‌గఢ్‌లో ఒకకీలకముఖ్యమంత్రిని కోల్పోయింది..కర్ణాటక, తెలంగాణల్లో గెలవడంద్వారా కాంగ్రెస్ దక్షిణాదిలో పుంజుకుంది. దక్షిణభారతదేశంలో కాంగ్రెస్‌కు బలమైన పునాది ఉంది. అయితే ఉత్తర భారతావనిలో బిజెపి తన సత్తా చాటుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత జరిగే పునర్విభజనవంటి అంశాలపై జాతీయ చర్చలనుప్రభావితం చేయవచ్చు. మధ్యప్రదేశ్ ఎన్నికల్లో పురుషులకంటే 18.3 లక్షల ఓట్లతో మహిళా ఓటర్లు కీలకపాత్ర పోషించారు. ప్రత్యక్ష నగదు బదలీని అందించే లాడ్లీ బెహనా వంటి పథకాలకు వారు ఆకర్షితులయ్యారు. ఉత్తరభారతంలో 2014నుంచి మహిళా ఓటర్లు బిజెపికి విధేయత చూపించారు. దీనితో సాంప్రదాయ రాజకీయాల దిశను మార్చింది. కొత్త తరగతి లబ్దిదారులను సృష్టించింది. కొన్ని రాష్ట్రాల్లో ఓడినప్పటికీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి బలమైన పార్టీగా మిగిలిపోయింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ విజయంతో సంబరాలు చేసుకుంటున్నా సవాళ్లు ఎదుర్కొనక తప్పదు.



# ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పునరుద్ధరణ

### దళితులను అణగదొక్కుతున్న జగన్ ప్రభుత్వం

### కొత్తమూలపేట దళితగళం సమావేశంలో లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , డిసెంబర్ 3, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ 2024లో అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్సార్‌సిపి ప్రభుత్వం దళితులకు నిలిపి వేసిన 27 ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాను పథకాలు, నిధులను యదావిధిగా అమలు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం కొత్తమూలపేటలో లోకేష్ నిర్వహిస్తున్న యువగళం కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం దళితగళం కార్యక్రమం నిర్వహించారు. దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా వారితోనే చర్చించారు. ప్రభుత్వం దళితులకు చేస్తున్న అన్యాయం చేస్తున్నట్లు ఆరోపించారు. రాష్ట్రంలో పలు జిల్లాల నుంచి వచ్చిన దళిత బాధితులు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తమ సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దళితులపై అక్రమంగా పోలీస్ కేసులు బనాయిస్తున్నారని ఆయన ఎదుట వాపోయారు. విశాఖ ఎయిర్‌పోర్టులో జరిగిన కోడికత్తి దాడికి సంబంధించి శ్రీనివాస్, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ హత్య చేశాడంటూ వీధి సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు తమకు జరిగిన అన్యాయాన్ని ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం కేసులకు సంబంధించిన సిబిఐ విచారణ చేయించి దోషులను కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దళితులకు టిడిపి ప్రభుత్వం సమున్నత స్థానం కల్పించిందన్నారు. అందులో భాగంగానే లోక్ సభ స్పీకర్‌గా జిఎంసి బాలయోగికి, అసెంబ్లీ స్పీకర్‌గా ప్రతిభా భారతికి అత్యున్నత పదవులు ఇచ్చి గౌరవించింది తెలుగుదేశం పార్టీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జి తంగెళ్ల ఉదయ భాస్కర్, మహాసేన రాజేష్, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పలువురు టిడిపి నేతలు, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.



# మిచాంగ్ తుఫాన్‌తో కొండపై భారీ వర్షం

**తిరుమల,డిసెంబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఏడుకొండలపై బలమైన వర్షం కురుస్తోంది. కురుస్తున్న వర్షాలకు కొండల్లోంచి వరదనీరు తిరుమల ఘాట్‌రోడ్లపై, జలాశయాలకు చేరుతున్నాయి. భారీ వర్షాలతో తిరుమలలో ఆలయం పరిసరాలతోబాటు మాఢవీధులు, నడకమార్గాల్లోని దుకాణాలు, షాపింగ్‌కాంప్లెక్స్ వెలుపల పుట్‌పాత్ దుకాణాలు పూర్తిగా ఆదివారం ఉదయం నుండి మూతబడ్డాయి. శేషాచలంఅడవిలోంచి ప్రవహిస్తున్న భారీ వరదనీరు పావవినాశనం, గోగర్భ వ్రం, ఆకాశగంగ, కుమారధార,పసుపుధార ప్రాజెక్టులకు చేరుతోంది. దీంతో జలాశయాల్లో నీటి మట్టం అమాంతం పెరుగుతోంది. మరోరోజు వరదప్రవాహం ఇలానే ఉంటే పాపవినాశనం గేట్లు తెరిచే పరిస్థితి కనిపిస్తోంది. వరదనీరు తిరుమల ఘాట్‌రోడ్లపై ఉధృతంగా ప్రవహిస్తోంది. మాల్వాడిగుండం నుండి కపిలతీర్థంకు జలప్రవాహం చేరుతోంది. అవ్వాచారికోన వద్ద కొండల్లోంచి దుముకుతున్న వరదనీరు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఉదయం నుండి పూర్తిగా పొగమంచుతో కొండను కమ్మేయడంతో విపరీతమైన చలివాతావరణం నెలకొంది. ఆలయంలోపలకు భక్తులు తడుస్తూనే వెళుతున్నారు. గదుల నుండి బయటకు రావాలంటే భక్తులు వణికిపోతున్నారు. తిరుపతి జిల్లాలోనూ భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. తిరుపతి జిల్లాలోని అన్ని మండలాల,గ్రామీణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పునరావాసకేంద్రాలు ఏర్పాటుచేసి సహాయకచర్యలు చేపడుతున్నారు. చంద్రగిరి, ఏర్పేడు, కరకంబాడి, శ్రీకాళహస్తి పరిసరాల్లోని నదుల వద్ద, జలాశయాలు వద్ద వరదనీరు ఉధృతంగా ఉండటంతో వాహనాల రాకపోకలను నియంత్రిస్తున్నారు. తిరుపతి జిల్లాలో జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పి.పరమేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ నిరంతరం జిల్లా అధికారులతోసమీక్షిస్తున్నారు. తిరుపతి జిల్లాలో తుఫాన్ సహాయకకేంద్రాలకు ,తక్షణ సహాయానికి కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేశారు. 24గంటలూ అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు. తిరుపతి డివిజన్‌కు సంబంధించి 9491077012, శ్రీకాళహస్తి డివిజన్‌లో 97041 61120, గూడూరు డివిజన్ 08624252807, సూళ్ళూరుపేట డివిజన్ 9490739223 నంబర్లను ఏర్పాటుచేశారు. ఆదివారం సాయంత్రం వరకు జిల్లాలో ఎక్కడా అవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

# చింతూరులో అర్ధరాత్రి దారుణ హత్యలు

## హత్యలకు దారితీసిన అక్రమ సంబంధం

## ఘటన స్థలాన్ని సందర్శించిన ఒయస్‌డి

**చింతూరు డిశంబర్ 01 ప్రభాతవార్త ,** చింతూరులో శనివారం అర్ధరాత్రి రాయల శ్రీకాంత్(35),ప్రియాంక(30) అనే ఇద్దరు వివాహితుల హత్య అత్యంత ధారుణంగా జరిగింది.ఈ ఇద్దరిని ప్రియాంక భర్తే హతమార్చినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ హత్యలకు అక్రమ సంబంధమే దారితీసినట్టు స్పష్టం అవుతుంది. శనివారం మారేడుమిల్లి పనిమీద వెళ్ళి వచ్చిన శ్రీకాంత్ రాత్రి 10గంటల ప్రాంతంలో ఎర్రంపేటలోని ఇంటికి చేరుకోని మరో పనిమీద బయటకు వెళ్తున్నట్టు భార్యకు చెప్పివచ్చినట్టు తెలిసింది.అయితే అక్కడి నుండి నేరుగా పండు ఇంటికి వెళ్ళి,పండు భార్య ప్రియాంకను కారులో ఎక్కించుకోని ఎర్రంపేటలో శ్రీకాంత్‌తో చనువుగా ఉండే మరో యువకుడి ఇంటికి వెళ్ళి ఆ ఇంట్లో తన ఏకాంత కార్యక్రమాన్ని కొనసాగిస్తుండగా ప్రియాంక భర్త అది పసిగట్టి బలమైన ఆయుధంతో దాడిచేయగా శ్రీకాంత్ ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా ,కొన ఊపిరితో ఉన్న ప్రియాంకను పోలీసులు చింతూరు ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రాణాలు కోల్పోయింది.కోపంతో రగిలిపోతున్న పండు శ్రీకాంత్ కారును ధ్వసం చేయటంతో పాటు శ్రీకాంత్ ఇంటికి వెళ్ళి భీభత్సం సృష్టించాడు. అయితె శ్రీకాంత్ ఇంటికి హత్యకు ముందు వెళ్ళి భీభత్సం సృష్టించాడా లేక హత్య తరువాత సృష్టించాడో తెలియరాలేదు.ఈ ఘటన మొత్తం రాత్రి 12 నుండి 1గం॥ మధ్య చోటు చేసుకుంది. ఆదివారం ఉదయం

ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి ఘటన స్థలాన్ని సందర్శించారు.అక్కడ నుండి ప్రియాంక ఇంటికి చేరుకోని అక్కడ ప్రియాంక అమ్మమ్మతో మాట్లాడి నేరుగా శ్రీకాంత్ ఇంటికి చేరుకోని అక్కడ పండు సృష్టించిన భీభత్సన్ని

చూడటంతో పాటు శ్రీకాంత్ భార్య వద్ద వివరాలు సేకంరించారు.పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యప్తు చేస్తున్నారు.నిందితుడు పరారిలో ఉన్నటు చింతూరు సిఐ గజేంద్రకుమార్,యస్.ఐ.శ్రీనివాస్ తెలిపారు.

# నేటి నుండి బ్యాంకుల సమ్మె

## బ్యాంకులవారీగా 9 తేదీ వరకూ స్ట్రైక్

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకులు సమ్మె తలపెట్టాయి. ఇందుకుగాను ఈ నెలలో 6 రోజుల పాటు సమ్మె చేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో నెల 4వ తేదీన దేశ వ్యాప్తంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ ఉద్యోగులు సమ్మె చేయనున్నారు. అలాగే ఇదే నెల 5వ తేదీన దేశ వ్యాప్తంగా బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు, డిసెంబరు 6వ తేదీన కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు, డిసెంబరు 7వ తేదీన యూనియన్ బ్యాంక్, యూకో బ్యాంక్ ఉద్యోగులు, డిసెంబరు 8వ తేదీన బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉద్యోగులు, డిసెంబరు 9వ తేదీన దేశంలోని అన్ని ప్రైవేటు రంగ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు, ఆల్ ఇండియా స్థాయిలో బ్యాంక్‌ల్లో సమ్మె చేయనున్నారు. బ్యాంకుల్లో అవసరాలకు అనుగుణంగా తగినంత మందిని ఉద్యోగులను నియమించాలని, అలాగే రెగ్యులర్ ఉద్యోగులకు బదులుగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను నియమించడాన్ని వ్యతిరేకిస్తూ ఈ సమ్మె నిర్ణయాన్ని తలపెట్టాయి. ఈ మేరకు దీనికి సంబంధించి ఆల్ ఇండియా బ్యాంకర్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐబిఇఎ) నాయకులు ఒక ప్రకటన చేశారు. 2019 నుండి 2023 మధ్య కాలంలో బ్యాంకింగ్ రిక్రూట్ మెంట్ చాలా తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే బ్యాంకింగ్ అవసరాలకు అనుగుణంగా, ఖాతాదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఉద్యోగుల నియమాకం చేపట్టాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా శాశ్వత ఉద్యోగాలు భర్తీ చేయకుండా, అవుట్ సోర్సింగ్ విధానంలో తాత్కాలికంగా నియామకాలను చేపట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

# 8 సెగ్మెంట్లలో బిజెపి గెలుపు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఈసారి అనూహ్యంగా పుంజుకుంది. ఫలితాలు సింగిల్ డిజిట్‌కే పరిమితమైనప్పటికీ గతంలో కంటే ఈ సారి ఎక్కువ సీట్లను గెలుచుకోవడంతో పాటు ఓటు బ్యాంకు పెంచుకోగలిగింది. 2014లో ఐదు సీట్లు, 2018లో ఒక్కసీటుకే పరిమితమైన బిజెపి ఈ సారి ఏకంగా ఎనిమిది సీట్లను గెలుచుకుంది. పలు ప్రాంతాలలో బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు గట్టిపోటీ ఇచ్చింది. కీలకమైన నేతలను ఓడించడంలో బిజెపి అభ్యర్థులు కీలక పాత్ర పోషించారు. కామారెడ్డి అభ్యర్థి వెంకట రమణారెడ్డి ప్రత్యేకతను చాటుకున్నారు. కామారెడ్డి నియోజకవర్గం నుంచి సిఎం కెసిఆర్‌తో పాటు, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పోటీలో ఉన్నారు. వీరిద్దరిని ఓడించి గెలుపొందారు. ప్రజలు స్థానికత ఖధారంగానే వెంకటరమణారెడ్డి గెలిపించి, కీలక నేతలకు షాక్ ఇచ్చారు. అయితే రాష్ట్ర నాయకత్వం ఖశించిన స్థాయిలో సీట్లు రాలేఉ. కాకపోతే కొంత మేర మెరుగైన ఫలితాలను సాధించారని చెప్పొచ్చు. బిజెపిలో కీలక నేతలు ఓటమి పాలయ్యారు.

# తెలంగాణతో మా బంధం విడదీయరానిది

### ప్రధానమంత్రి నరేంద్రమోడీ

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి మద్దతు పలికిన ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్రమోడి దన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని ట్వీట్ చేశారు. నా ప్రియమైన తెలంగాణ సోదర సోదరీమణులారా, మీరు బిజెపికి ఇచ్చిన మద్దతుకు దన్యవాదాలు. గత కొన్ని సంవత్సరాలుగా మీ మద్దతు పెరుగుతూనే ఉంది. ఈ సరళి రాబోయే కాలంలో కొనసాగుతోంది. తెలంగాణతో మా బంధం విడదీయరానిదని, ప్రజల కోసం మేము పనిచేస్తూనే ఉంటాం. ప్రతి బిజెపి కార్యకర్త చేసిన అపారకృషిని నేను అభినందిస్తున్నాను అంటూ ట్వీట్ చేశారు.

# తెలంగాణలో జనసేనకు ఘోర పరాజయం

### ఒక్కచోట కూడా దక్కని డిపాజిట్లు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో తొలిసారి పోటీ చేసిన పవన్‌కల్యాణ్ నేతృత్వంలోని జనసేనకు ఘోర పరాజయం పాలైంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ పత్తా లేకుండా పోయింది. రాష్ట్ర ఎన్నికల్లో బిజెపితో జతకట్టిన జనసేన పార్టీ ఓటర్లపై పెద్దగా ప్రభావం చూప లేదు. రాష్ట్రంలో పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ గ్లాస్ పార్టీ డిపాజిట్లు కోల్పోయింది. రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై జనసేన పార్టీ దృష్టి సారించి, ఆదిశగా బిజెపితో ఎన్నికల సీట్ల పొత్తును కుదుర్చుకుంది. ఇందులో భాగంగా కూకట్‌పల్లి తాండూరు, కొత్తగూడెం నియోజక వర్గాల్లో జనసేన అధినేత పవన్‌కల్యాణ్ స్వయంగా ప్రచారం చేశారు. అంతేకాకుండా బిజెపి, జనసేన కూటమి తరపున రెండుపార్టీల అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేశారు. వరంగల్, సూర్యపేట, కొత్తగూడెంలోలో నిర్వహించిన సభలతో పాటు, హైదరాబాద్ కూకట్‌పల్లిలో రోడ్‌షో నిర్వహించారు. అయినప్పటికీ ఆ పార్టీ కనీసం పోటీలో నిల్వలేకపోయింది. బిజెపితో పొట్టు పెట్టుకున్న జనసేన 8 స్థానాల్లో పోటీ చేసింది. ఈ అన్ని స్థానాల్లో పార్టీ అభ్య ర్థులు కనీసం డిపాజిట్లు కూడా దక్కించుకోలేక పోయారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లితోపాటు, రాష్ట్రంలోని ఖమ్మం, కొత్తగూడెం, వైరా, అశ్వారావుపేట్, కోదాడ, తాండూరు, నాగర్ కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన పోటీలోకి దిగింది. ముఖ్యంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో తమ అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ గెలుస్తారని జనసైనికులు నమ్మకం పెట్టుకున్నారు. అలాగే తాండూరులో శంకర్‌గౌడ్, నాగర్‌కర్నూల్‌లో లక్ష్మణ్‌గైడ్, కోదాడలో మేకల సతీష్‌రెడ్డి, ఖమ్మంలో రామకృష్ణ, వైరాలో సంపత్‌నాయక్, కొత్తగూడెంలో సురేందరరావు, అశ్వారావుపేట్‌లో ఉమాదేవి డిపాజిట్లు కోల్పోయారు.

# ఎంపిలపై తెలంగాణ ఓటర్ల విలక్షణ తీర్పు

### కాంగ్రెస్ ఎంపిలకు జై.. బిజెపి ఎంపిలకు నై

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. ఈ ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసిన ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు విజయం సాధించగా, బీజేపీ నుంచి పోటీ చేసిన ముగ్గురు ఎంపీలు ఓటమి పాలవడం విశేషం . కాంగ్రెస్ హవా నడచిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీలు రేవంత్ రెడ్డి కొడంగల్ నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ నుంచి, ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ నుంచి ఘన విజయం సాధించారు. అలాగే, కరీంనగర్ నుంచి బీజేపీ ఎంపీ బండి సంజయ్, కోరుట్లలో ధర్మపురి అర్వింద్, బోథ్ నుంచి సోయం బాబూరావు ఓటమి చవి చూశారు, కాగా దుబ్బాక నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన మెదక్ ఎంపి కొత్త ప్రభాకరరెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్ రావు పై విజయం సాధించారు.

# గాంధీభవన్ వద్ద అంబరాన్నంటిన సంబురాలు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ విజయ దుందుభి మోగించడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందం వెల్లి విరుస్తున్నది. కాంగ్రెస్‌కు ఓటరుల తీర్పు అనుకూలంగా రావడంతో గాంధీభవన్‌కు భారీగా కార్యకర్తలు చేరుకొని సంబురాల్లో మునిగి తేలుతున్నారు. మొదటి రౌండ్ నుంచి కార్యకర్తలు గాంధీభవన్ వద్ద బాజాభజంత్రిలతో టపాకాయలు పేల్చుతూ హడావిడి చేశారు. రౌండ్‌రౌండ్‌కు 62కి పైగా స్థానాలలో స్పష్టమైన ఆధిక్యత కనబరుస్తుండటంతో గాంధీభవన్‌కు కాంగ్రెస్ నాయకులు కూడా ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు. గాంధీభవన్‌లో కార్యకర్తల సందడి అంబరాన్ని అంటడంతో పోలీసులు గట్టి బందోబస్తూ ఏర్పాటు చేశారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గస్తీ నిర్వహించారు. మరోవైపు రేవంత్‌రెడ్డి ఇంటి వద్ద కాంగ్రెస్ శ్రేణుల నుంచి ఉత్సాహం పెల్లు బికింది. భారీ సంఖ్యలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇంటికి భారీగా కార్య కర్తలు అభిమానులు చేరుకున్నారు. రౌండ్ రౌండ్‌కు బాణసంచా పేల్చి అక్కడ సందడి నెలకొల్పినారు. తెలంగాణ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ గెలుపొందడంతో రేవంత్‌రెడ్డికి కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె శివకుమార్ స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం రాత్రి డికె శివకుమార్ హైదరాబాద్ చేరుకున్నారు.

# ఏడు స్థానాలను కైవసం చేసుకున్న ఎంఐఎం

### ఆరోసారి శాసనసభ్యుడుగా ఎన్నికైన అక్బరుద్దీన్ ఒవైసి



ఎన్నికల్లో విజయం సాధించిన ఎంఐఎం ఎమ్మెల్యేలు పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసిని కలిసిన దృశ్యం

**హైదరాబాద్ (చార్మినార్), డిసెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ ఏడు స్థానాలను కైవసం చేసుకుంది.తొమ్మిది స్థానాలలో పోటీ చేసిన ఎంఐఎం ఏడు స్థానాలలో విజయం సాధించింది. చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి అక్బరుద్దీన్ ఓవైసీ ఆరవ సారి,మలక్‌పేట్ నియోజకవర్గం నుంచి అహ్మద్ బిన్ బలాల నాలుగువ సారి, కార్వాన్ నియోజకవర్గం నుంచి కౌసర్ మొహియుద్దీన్ మూడవ సారి ఎన్నికల్లో గెలుపొందారు. మాజీ మేయర్ మీర్‌జుల్ఫికర్ అలీ చార్మినార్ నియోజకవర్గం నుంచి మొదటి సారి,శాస్త్రిపురం డివిజన్ కార్పొరేటర్ ముబీన్ బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి మొదటి సారి అదేవిధంగా మరో మాజీ మేయర్ మాజిద్ హుస్సేన్ నాంపల్లి నియోజకవర్గం నుంచి మొదటిసారి ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు.

రెండుసార్లు నాంపల్లి నుంచి విజయం సాధించిన మెహరాజ్ హుస్సేన్ ఈ సారి జరిగిన ఎన్నికల్లో ఎంబిటి అభ్యర్థిపై యాకుత్‌పుర నియోజకవర్గం నుంచి కేవలం 810 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.చాంద్రాయణగుట్ట నియోజకవర్గం నుంచి ఆరవ సారి ఎన్నికల్లో అక్బరుద్దీన్ ఓవైసీ తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి ముప్పిడి సీతారాంరెడ్డిపై 81467 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు.చార్మినార్ నుంచి మాజీ మేయర్ మీర్‌జుల్ఫికర్ అలీ తన సమీప బిజెపి అభ్యర్థి మెఘూరాణిపై 22458 ఓట్ల తేడాతో గెలు పొందారు.అదే విధంగా బహదూర్‌పుర నియోజకవర్గం నుంచి మహ్మద్ ముబీన్ తన సమీప బిఆర్ఎస్ అభ్యర్థి మీర్ ఇనాయత్ అలీ బాక్రీపై 67025 ఓట్లతో ఘన విజయం సాధించారు.2018 ఎన్నికల్లో ఎంఐఎం ఏడు స్థానాలను గెలుసుకున్న విషయం విదితమే.

కాగా పాతబస్తీలోని యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంఐఎం, ఎంబిటిల మధ్య ఓట్ల లెక్కింపు సమయంలో హోరాహోరీగా కొనసాగింది.

చివరకు ఎంబిటి అభ్యర్థిపై 810 ఓట్ల మెజార్టీతో ఎంఐఎం అభ్యర్థి మెహరాజ్ హుస్సేన్ విజయం సాధించారు.నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కూడ కాంగ్రెస్,ఎంఐఎం మధ్య హోరాహోరీ జరిగినప్పటికి ఎంఐఎం అభ్యర్థి మాజీద్ హుస్సేన్ కాంగ్రెస్ అభ్యర్థి ఫిరోజ్ ఖాన్‌పై 2540 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం మీద ఎంఐఎం తిరిగి ఏడు స్థానాలలో విజయం సాధించటంతో పాతబస్తీలోని ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాతబస్తీలో పెద్ద ఎత్తున సంబురాలు జరుపుకున్నారు.

### తెలంగాణ ప్రజలకు

## ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించిన మూడుకోట్లకు పైగా ఉన్న ఓటర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నా అని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జుఖర్గే తెలిపారు. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు ఓటువేసిన ప్రతి ఒక్కరికి థాంక్స్ చెబుతూ 'ఎక్స్' వేదికగా ట్వీట్‌చేశారు. తెలంగాణ మినహా మిగితా మూడు రాష్ట్రల్లో తమపార్టీకి వచ్చిన ఫలితాలు నిస్సందేహంగా నిరుత్సాహనికి గురిచేశాయన్నారు. మరింత ధృడ నిశ్చ యంతో ఈ మూడు రాష్ట్రాలలో పునర్నిర్మించుకొనేందుకు పని చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఖర్గే గుర్తుచేశారు. మధ్యప్రదేశ్ రాజస్థాన్ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంతో ఉత్సాహంగా పోరాడిందని ఖర్గే అన్నారు. ఈ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం లక్షలాది మంది కార్యకర్తలు చేసిన కృషిని ప్రశంసించారు. తాత్కాలికంగా ఎదురైన ఈ ఒడిదొడుకులను అధిగమించి ఇండియా కూటమి పార్టీలతో కలిసి వచ్చే వారితో లోక్‌సభ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సిద్ధమవుతాయని పేర్కొన్నారు.

## 19 చోట్ల 2వ స్థానంలో నిలిచిన బిజెపి నేతలు

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి ఈ సారి అనూహ్యంగా ఎనిమిది స్థానాలను గెలుపొందింది. గతంతో పోలిస్తే మెరుగైన పలితాలు సాధించారు. 2018లో ఏడు శాతం ఓట్లు రాగా, ప్రస్తుత ఎన్నికలలో 13శాతం ఓటింగ్ శాతం పెరిగింది. పలు నియోజకవర్గాలలో కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులకు బిజెపి మంచి పోటీ ఇచ్చింది. 19 నియోజకవర్గాలలో రెండో స్థానంలో బిజెపి నిలిచింది. అంబర్‌పేట, బోథ్, చాంద్రాయణగుట్ట, చార్మినార్, దుబ్బాక, గజ్వేల్, హుజురాబాద్, కల్వకుర్తి, కరీంనగర్, కార్వాన్, కోరుట్ల, మహేశ్వరం, మంచిర్యాల, కుత్బుల్లాపూర్, రాజేంద్రనగర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, వరంగల్ ఈస్ట్, ఎల్‌బినగర్ తదితర ప్రాంతాలలో బిజెపి రెండో స్థానంలో నిలిచింది.

## ప్రజలు గెలిచి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారు

### ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజలు అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టారని ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి అన్నారు. అంతా నేనే, ఆంతా నాకే తెలుసనే అహంకారంతో నియంత పాలన చేసిన సీఎం కేసీఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడారని పేర్కొన్నారు. ఆదివారం అసెంబ్లీ ఫలితాలు వెల్లడైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పదేళ్లలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన సీఎం కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పారన్నారు. అధికారం శాశ్వతం కాదని కేసీఆర్ ఇప్పటికైనా తెలుసుకోవాలనీ, ప్రజాధనం దుర్వినియోగం చేసిన ఎవరికైనా ప్రజాక్షేత్రంలో శిక్ష తప్పదని స్పష్టం చేశారు. తాము ఇటీవల తెలంగాణవ్యాప్తంగా నిర్వహించిన జన చైతన్య యాత్రలో భాగంగా అన్ని వర్గాల ప్రజలను కలవడం జరిగిందనీ, వారంతా బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట నిధుల దోపిడీ, ధరణి పోర్టల్ పేరుతో వేలాది ఎకరాల భూములు హస్తగతం చేసుకోవడం, లక్షలాది మంది నిరుద్యోగులను పేపర్ల లీకేజీ పేరుతో రోడ్డుకు ఈడ్చడం వంటి అప్రజాస్వామిక పాలనతో అనేక ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు.

# కాంగ్రెస్‌ను గెలుపునకు కారణాలనేకం

**హైదరాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలం గాణలో కాంగ్రెస్ 65 అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్పష్టమైన మెజార్టీతో అధికారం సంపాదించింది. ప్రభు త్వం అభివృద్ధి సంక్షేమపథకాలు అమలు చేసినా బిఆర్ఎస్ అభ్యర్థుల పట్ల ప్రజలకు ఉన్న వ్యతిరేకత, కాంగ్రెస్ ప్రకటించిన ఆరుగ్యారెంటీలు గెలుపు తీరంకు నెట్టినాయి. ఎన్నికలు ముందు తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు హామి బాగా పనిచేసింది. కాంగ్రెస్ ఆరు నెలల నుంచి క్షేత్రస్థాయిలో ఎన్నికలకు సమాయత్తం అవడానికి ప్రణాళికలు రచించింది. వరంగల్ వేదికగా రైతుడిక్లరేషన్‌తో మొదలు పెట్ట, బిసి,ముస్లింసహా తెలంగాణ సమాజంలోని పలు వర్గాల సంక్షేమం కోసం డిక్లరేషన్లు ఆవిష్కరిస్తూ అందరికి దగ్గరైనారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌తో పాటు బిఆర్ఎస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవటంలో కాంగ్రెస్ సఫలం అయింది. గ్రామీణ,మునిసిపల్ పట్టణ ప్రాంతాల్లో బిఆర్ఎస్ సాంప్రదాయక ఓటు బ్యాంకును కాంగ్రెస్ తనవైపు తిప్పుకొంది. మైనార్టీ డిక్లరేషన్ చేయడంతో పాటు బిఆర్ఎస్, ఎంఐఎం,బిజెపి ఒకే తాను ముక్కలని బలంగా ముస్లిం సమాజంలోకి తీసుకెళ్లి కాంగ్రెస్ నమ్మించింది. బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను మార్పు చేయకపోవడం కూడా కాంగ్రెస్‌కు కలిసి వచ్చింది. మరోవైపు బిజెపి పార్టీ తమ రాష్ట్ర అధ్యక్షుడిగా బండిసంజయ్ తొలగించడం కూడా కాంగ్రెస్‌కు కలిసివచ్చింది. బండిసంజయ్ బిజెపి నాయకత్వం వహించిన కాలంలో తెలంగాణలో జరిగిన ఎన్నికలలో బిజెపి ఇద్దరు ఎమ్మెల్యేలను గెలిపించుకోగా మూడు ఉప ఎన్నికలలో కాంగ్రెస్ డిపాజిట్లు గల్లంతయ్యాయి.ఇలాంటి సమయంలో బిజెపి అధ్యక్షుడిగా బండిసంజయ్‌ను పక్కకు జరిపి కిషన్‌రెడ్డి బిజెపి అధ్యక్షుడిగా చేయడంతో కాంగ్రెస్‌కు కలిసి వచ్చింది. కెసిఆర్ కారణంగానే బండిని తొలగించి కిషన్ రెడ్డిని అధ్యక్షుడుగా చేశారనే ప్రచారం ను బిఆర్ఎస్ ఎక్కడ కూడా ఆపలేదు.

బిఆర్ఎస్ ఐదేళ్ళుగా ఒక కొత్తరేషన్ కార్డులు కొత్త పించన్లు మంజూరు చేయలేక పోయింది. కాంగ్రెస్ ఇలాంటి అంశాలను బాగా ప్రజలవద్దకు తీసుకెళ్ళింది. ధరణి వెబ్‌సైట్‌పై ప్రజల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత కూడా బిఆర్ఎస్ ఓటమికి కారణమైంది.

తీర్పు 2023

# తెలంగాణ ఎన్నికల్లో విజేతలు నియోజకవర్గం, మెజార్టీ

నల్గొండ జిల్లా ... ఖమ్మం జిల్లా



దేవర కొండ, ఎన్. బాలూనాయక్ కాంగ్రెస్ 29,1154
నాగార్జునసాగర్ కె. జైవీర్‌రెడ్డి కాంగ్రెస్, 55,849,
మిర్యాలగూడ బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్. 48,782,
నల్గొండ- కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కాంగ్రెస్ 54,332
మునుగోడు, కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి కాంగ్రెస్ 40,509
నకిరేకల్ వేముల వీరేశం కాంగ్రెస్ 68,839
సూర్యాపేట జి.జగదీష్ రెడ్డి బిఆర్ఎస్ 6,225
హుజూర్‌నగర్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ 44,888
తుంగతుర్తి మందుల సమేల్ కాంగ్రెస్ 51,094
భువనగిరి అనిల్ కుమార్‌రెడ్డి కాంగ్రెస్ 26,200
ఆలేర బీర్ల ఐలయ్య కాంగ్రెస్ 44,853
ఖమ్మం టి. నాగేశ్వరరావు కాంగ్రెస్ 50,130
పాలేరు శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్, 56,460
మధిర భట్టి విక్రమార్క కాంగ్రెస్, 35,452

ఖమ్మం జిల్లా ... నిజామాబాద్ జిల్లా



వైరా మలోతు రాందాస్ కాంగ్రెస్ 33,069
సత్తుపల్లి రాగమయి, కాంగ్రెస్ 19,559
పినపాక వెంకటేశ్వర్లు, కాంగ్రెస్, 34,506
కొత్తగూడెం సాంబశివరావు సిపిఐ, 26,541
అశ్వారావుపేట ఆదినారాయణ కాంగ్రెస్, 28,905
భద్రాచలం వెంకట్రావు, బిఆర్ఎస్ , 6577
ఇల్లెందు కనకయ్య, కాంగ్రెస్ 55,617
బాల్కొండ ప్రశాంత్‌రెడ్డి బిఆర్ఎస్ 4,533
నిజామాబాద్ రూరల్ భూపతిరెడ్డి కాంగ్రెస్ 21,963
నిజామాబాద్ అర్బన్ డి.సూర్యనారాయణ, బిజెపి 15,387
బాన్సువాడ శ్రీనివాసరెడ్డి బిఆర్ఎస్ 23,464
బోధన్ సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ 3,062
ఆర్మూరు రాకేష్‌రెడ్డి బిజెపి 29,669
జుక్కల్ తోట లక్ష్మీకాంతరావు కాంగ్రెస్ 1157

నిజామాబాద్ జిల్లా ... వరంగల్ జిల్లా



ఎల్లారెడ్డి మదన్‌మోహన్ రావు, కాంగ్రెస్ 24,001
కామారెడ్డి వెంకటరమణారెడ్డి బిజెపి 5,156
వరంగల్ వెస్ట్ రాజేందర్‌రెడ్డి కాంగ్రెస్15331
వరంగల్ ఈస్ట్ , కొండా సురేఖ కాంగ్రెస్ 15,043
వర్ధన్నపేట కె ఆర్ నాగరాజు కాంగ్రెస్ 19,458
పరకాల, ప్రకాశ్‌రెడ్డి కాంగ్రెస్ 7,941
నర్సంపేట, మాధవరెడ్డి కాంగ్రెస్ 18,889
మహబూబాబాద్ మురళీనాయక్ కాంగ్రెస్50,171
డోర్నకల్ రాంచంద్రు నాయక్ కాంగ్రెస్ 53131
భూపాలపల్లి సత్యనారాయణరావు కాంగ్రెస్ 59,699
ములుగు అనసూయ (సీతక్క) కాంగ్రెస్ 33,700
పాలకుర్తి యశస్విని కాంగ్రెస్ 47,132
స్టేషన్‌ఘన్‌పూర్ కడియం శ్రీహరి, బిఆర్ఎస్ 7779
జనగామ పల్లా రాజేశ్వర్‌రెడ్డి బిఆర్ఎస్ 15,783

హైదరాబాద్ జిల్లా



ఖైరతాబాద్ దానం నాగేందర్ బిఆర్ఎస్, 22,104
అంబర్‌పేట కాలేరు వెంకటేశ్ బిఆర్ఎస్, 24,537
మలక్‌పేట్ అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల ఎంఐఎం 26,093
ముషీరాబాద్ ముఠా గోపాల్ బిఆర్ఎస్, 37,971
జూబ్లీహిల్స్ మాగంటి గోపీనాథ్ బిఆర్ఎస్16,337
సనత్‌నగర్ తలసాని శ్రీనివాసయాదవ్ బిఆర్ఎస్, 41,827
నాంపల్లి మహ్మద్ మాజిద్ హుస్సేన్ ఎంఐఎం 2,540
కార్వాన్ కౌసర్ మొహియుద్దీన్ ఎంఐఎం, 41,986
గోషామహల్ రాజాసింగ్ బిజెపి, 21,312
చార్మినార్ మీర్ జుల్ఫీకర్ అలీ ఎంఐఎం, 49,002
చాంద్రాయణగుట్ట అక్బరుద్దీన్ ఓవైసీ ఎంఐఎం, 81,467
యాకుత్‌పుర జాఫర్ హుస్సేన్ మీరాజ్ ఎంఐఎం, 810
బహదూర్‌పుం మహ్మద్ ముబీన్ ఎంఐఎం, 67,025
సికింద్రాబాద్ టి.పద్మారావు గౌడ్ బిఆర్ఎస్, 45,240

హైదరాబాద్ జిల్లా ... రంగారెడ్డి జిల్లా



కంటోన్మెంట్ లాస్య నందిత బిఆర్ఎస్, 17,169
మహేశ్వరం సబిత ఇంద్రారెడ్డి బిఆర్ఎస్ 26,187
షాద్‌నగర్ కే.శంకరయ్య కాంగ్రెస్ 7,128
కల్వకుర్తి కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ 5,410
ఇబ్రహీంపట్నం రంగారెడ్డి కాంగ్రెస్ 36,700
ఎల్‌బినగర్ సుధీర్‌రెడ్డి బిఆర్ఎస్ 22,314
చేవెళ్ల కాలె యాదయ్య బిఆర్ఎస్ 268
శేరిలింగంపల్లి అరికెపూడి గాంధీ, బిఆర్ఎస్ 46,647
రాజేంద్రనగర్ టి.ప్రకాశ్‌గౌడ్ బిఆర్ఎస్ 32,305
ఉప్పల్ బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్, 49,429
కూకట్‌పల్లి, మాధవరం కృష్ణారావు బిఆర్ఎస్, 77,387
కుత్బుల్లాపూర్ వివేకానంద గౌడ్ బిఆర్ఎస్ 85,576
మల్కాజ్‌గిరి రాజశేఖర్‌రెడ్డి బిఆర్ఎస్ 49,530
మేడ్చల్ మల్లారెడ్డి బిఆర్ఎస్ 33,419

రంగారెడ్డి జిల్లా ... కరీంనగర్ జిల్లా



కొడంగల్ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ 31,849
తాండూరు బి.మనోహర్‌రెడ్డి కాంగ్రెస్ 6,583
పరిగి టి.రామ్మోహన్‌రెడ్డి కాంగ్రెస్ 24,013
వికారాబాద్ ప్రసాద్‌కుమార్ కాంగ్రెస్ 12,893
హుజురాబాద్ పాడి కౌశిక్‌రెడ్డి బిఆర్ఎస్ 16,873
మానకొండూరు సత్యనారాయణ కాంగ్రెస్ 32,365
చొప్పదండి మేడిపల్లి సత్యం, కాంగ్రెస్ 37,439
కరీంనగర్ గంగుల కమలాకర్, బిఆర్ఎస్ 3163
జగిత్యాల సంజయ్ కుమార్ బిఆర్ఎస్ 15822
ధర్మపురి ఎ.లక్ష్మణ్‌కుమార్ కాంగ్రెస్, 22,039
కోరుట్ల సంజయ్ బిఆర్ఎస్ 10,305
సిరిసిల్ల తారకరామారావు, బిఆర్ఎస్ 29,687
వేములవాడ శ్రీనివాస్, కాంగ్రెస్, 14,518
రామగుండం రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ 56,739

ఆదిలాబాద్ జిల్లా ... మెదక్ జిల్లా



మంథని దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కాంగ్రెస్31,380
పెద్దపల్లి విజయ రామారావు కాంగ్రెస్ 55,108
బోథ్ అనిల్ జాదవ్ బిఆర్ఎస్ 22,800
ఆదిలాబాద్ పాయల్ శంకర్ బిజెపి 6692
ఆసిఫాబాద్ కోవ లక్ష్మి బిఆర్ఎస్ 22,798
సిర్పూర్ హరీష్‌బాబు బిజెపి 3,088
బెల్లంపల్లి గడ్డం వినోద్ కాంగ్రెస్ 36,878
మంచిర్యాల కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, కాంగ్రెస్ 66,116
చెన్నూరు గడ్డం వివేక్ కాంగ్రెస్ 37,515
ఖానాపూర్ వెడ్మ బొజ్జ కాంగ్రెస్4702
నిర్మల్ మహేశ్వర్‌రెడ్డి బిజెపి 50,703
ముథోల్ రామారావు పటేల్ బిజెపి23,999
గజ్వేల్ కె. చంద్రశేఖర్ రావు బిఆర్ఎస్ 45,283
సిద్దిపేట టి.హరీష్‌రావు, బిఆర్ఎస్, 82,308

మహబూబ్‌నగర్ జిల్లా



నర్సాపూర్ సునీత లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ 8,855
మెదక్ మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ 10,157
పటాన్‌చెరు గూడెం మహిపాల్‌రెడ్డి బిఆర్ఎస్ 7,428
నారాయణఖేడ్ పి.సంజీవరెడ్డి కాంగ్రెస్ 6,547
సంగారెడ్డి చింతాప్రభాకర్ బిఆర్ఎస్ 8,217
జహీరాబాద్ మాణిక్‌రావు బిఆర్ఎస్ 12,790
ఆంథోల్ రాజనర్సింహ కాంగ్రెస్ 28,193
దుబ్బాక కొత్తప్రభాకర్‌రెడ్డి. బిఆర్ఎస్, 53,513
హుస్నాబాద్ పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ , 19,344
మక్తల్ కార్తిక శ్రీహరి కాంగ్రెస్, 17,525
మహబూబ్‌నగర్ శ్రీనివాసరెడ్డి కాంగ్రెస్ 16,992
జడ్చర్ల అనిరుధ్ రెడ్డి కాంగ్రెస్ 14,630
దేవరకద్ర మధుసూదన్ రెడ్డి. కాంగ్రెస్ 541
నారాయణపేట చిట్టెం పర్నికారెడ్డి కాంగ్రెస్ 7,950



అచ్చంపేట వంశీకృష్ణ కాంగ్రెస్ 50,627
కొల్లాపూర్ జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ , 28,981
నాగర్ కర్నూల్ రాజేష్‌రెడ్డి కాంగ్రెస్ 5.004
కల్వకుర్తి నారాయణరెడ్డి కాంగ్రెస్ 5.410
వనపర్తి మేఘారెడ్డి కాంగ్రెస్ ,24,200
గద్వాల బండ్ల కృష్ణమూహన్‌రెడ్డి బిఆర్ఎస్ 7.681
అలంపూర్ విజయుడు బిఆర్ఎస్ 30,572

## ఒంటి చేత్తో పార్టీని గెలిపించిన రేవంత్

## కాంగ్రెస్‌లో చేరిన ఐదేళ్లలోనే కీలక బాధ్యతలు

### ఫోన్‌లో అభినందించిన ఖర్గే, రాహుల్

హైదరాబాద్, డిసెంబర్ 03 , ప్రభాతవార్త : శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు నడిపించిన నేతగా టిపిసిసి చీఫ్ ఎ రేవంత్ రెడ్డి పేరు అధిష్టానం నుంచి అభినందనలు అందుకున్నారు. ఎన్నికల్లో పార్టీ అఖండ విజయం తర్వాత రేవంత్ రెడ్డికి ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ అధినాయకత్వం సిఎం అభ్యర్థిగా ఎవరిని కూడా ప్రకటించనప్పటికీ రేవంత్ రెడ్డికే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. సోమవారం ఉదయం 9.30 గంటలకు సిఎల్‌పి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో సిఎం ఎవరో ప్రకటిస్తారు. తాజా సమాచారం ప్రకారం అధిష్టానం రేవంత్ రెడ్డి సిఎంగా ఉంటే బాగుంటుందని అనుకుంటున్నట్లు సమాచారం. పార్టీని ఒంటి చేత్తో నడిపించడంతో పాటు ప్రచారంలో అన్నీ తానై వ్యవహరించారని పార్టీ ఇప్పటికే గుర్తించింది. అంతేగాక ఎన్నికైన సభ్యుల్లో రేవంత్‌కే మద్దతు పలికే అవకాశాలు ఉన్నాయి.

**జడ్‌పిటిసి నుంచి సిఎం వరకు..**

పూర్వ మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని కొండారెడ్డి పల్లి రేవంత్ రెడ్డి స్వగ్రామం. 1969 నవంబర్ 8 న నర్సింహారెడ్డి, రామచంద్రమ్మ దంపతులకు జన్మించారు. మహబూబ్‌నగర్ ఎంవిఎస్ డిగ్రీ కళాశాల నుంచి బిఎ డిగ్రి పట్టా పొందారు. 24 వ ఏటనే కేంద్ర మాజీ మంత్రి ఎస్ జైపాల్ రెడ్డి సోదరుని కుమార్తె గీతను వివాహం చేసుకున్నారు. వారికి నైమిష అనే కుమార్తె ఉన్నారు. 2006 లో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తర్వాత మిడ్జిల్ జడ్‌పిటిసిగా ఎన్నికయ్యారు. 2007లో స్వతంత్రంగా పోటి చేసి ఎమ్మెల్సీగా గెలుపొందారు. 2009 లో టిడిపి నుంచి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచారు. 2014 లో మరోమారు కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2017 లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018 లో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. 2021 లో టిపిసిసి అధ్యక్షుడిగా నియమితులయ్యారు.

## ట్రంప్‌పై కొనసాగనున్న దావాలు

**వాషింగ్టన్, డిసెంబర్ 3:** అమెరికా పార్లమెంటు భవనం క్యాపిటల్ హిల్‌పై 2021 జనవరి 6న జరిగిన దాడికి సంబంధించి తనపై దాఖలైన దావాలను కొట్టివేయాలని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన అప్పీలును వాషింగ్టన్ డిసి ఫెడరల్ అప్పీల్స్ కోర్టు తోసిపుచ్చింది. ఈ దావాలపై విచారణ కొనసాగాలని టాన్యా చట్కన్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆ ముగ్గురు న్యాయమూర్తుల్లో ట్రంప్ గతంలో నియమించిన జడ్జి గ్రెగరీ కాట్సస్‌తో పాటు భారత సంతతికి చెందిన శ్రీనివాసన్ కూడా ఉన్నారు. దేశాధ్యక్షుడి హోదాలో తీసుకున్న నిర్ణయాలను, చేపట్టిన చర్యలను ఎవరూ సవాలు చేయకూడదని అమెరికా రాజ్యాంగానికి చేసిన ప్రథమ సవరణ నిర్దేశిస్తోంది. దాని ప్రకారం తనపై కేసులు కొట్టివేయాలని ట్రంప్ వాదిస్తున్నారు. దానికి అప్పీల్స్ కోర్టు నిరాకరించింది. కేసులపై విచారణ కొనసాగుతున్నా 2024 అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేయడానికి అడ్డేమీ లేదని తెలిపింది. అధ్యక్షుడి నిర్ణయాలన్నింటికీ రాజ్యాంగ రక్షణ ఉండదని స్పష్టీకరించింది. ట్రంప్ ప్రస్తుతం అధ్యక్షుడి హోదాలో కాకుండా అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్న అభ్యర్థి హోదాలో ఉన్నారని న్యాయమూర్తి గుర్తుచేశారు. ట్రంప్ పూర్తిస్థాయి అప్పీల్స్ కోర్టుకు కాని, సుప్రీంకోర్టుకు కానీ వెళ్లే అవకాశముంది.

## దేశంలో కరోనా తాజా కేసులు 76

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 76 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,02,179కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,437మంది కోలుకోగా 442 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,300కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది.

## ఎన్నికల నియమావళి ఉల్లంఘనలో పోలీసు ఉన్నతాధికారులు

హైదరాబాద్, డిసెంబర్ 3, ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో ఎన్నికల నియమావళి అమలు చేయడంలో పోలీసులతో పాటు పౌర విభాగాల అధికారులు కచ్చితంగా వ్యవహరించాల్సిందే. ఈ విషయంలో ఏ మాత్రం ఉల్లంఘనలు జరిగినా తేడా వచ్చినా ఎన్నికల కమిషన్ సంబంధిత అదికారులపై కఠిన చర్యలు తీసుకోవడం తెలిసిం దే. ఇందులో పౌర విభాగాల అధికారుల విషయం ఎలావున్నా భద్రతకు సంబంధించి 24 గంటు డ్యూటీలో వుండే పోలీసులపై వేటు పడడం అనేకసార్లు జరిగింది. ఈ సారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇటువంటివి జరిగాయి. ఇందులో చిన్నా చితకా అధికారుల సంగతి ఎలావున్నా పోలీసు శాఖకు బాస్‌గా వుండే డిజిపిని ఉన్న పళం గా బదిలీ చేయడం లేదా సస్పెండ్ చేయడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. కానీ ఎన్నికల సంఘం ఎన్నికల నియమావళిని అమలు చేయడంలో విఫలం అయిన ట్లు ఏమాత్రం తెలిసినా, ఉల్లంఘటనలు జరిగినట్లు తేలినా ఉపేక్షించదు. సరిగ్గా ఇలాంటి పరిస్థితుల్లోనే 2009లో ఉమ్మడి ఎపి హయాంలో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జ రుగుతున్న సమయంలో నాటి డిజిపి శ్యాంసుందర్ ప్రపసాద్ యాదవ్ అలియాస్ ఎస్ ఎస్‌పి యాదవ్ విధి నిర్వహణలో అప్పటి అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించారనే అభియోగాలపై ఎన్నికల సంఘం ఉన్న పళంగా విధుల నుంచి తప్పించింది. ఆయనకు ఎన్నికలు ముగిసే వరకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా ఆదేశా లు జారీ చేసింది. అప్పట్లో ఈ ఘటన సంచలనం రేపింది. ఉమ్మడి ఎపిలో ఎన్నికల సమయంలో డిజిపి స్థాయి అధికారిపై ఎన్నికల సంఘం కొరడా ఝళిపించడం అ దే తొలిసారి. ఆ ఘటన తరువాత ఉమ్మడి ఎపితో పాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మూడుసార్లు అసెంబ్లీకి ఎన్నికలు జరిగినా ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాలేదు. కానీ తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలు అంతా సాఫీగా సాగిపోయిన తరుణంలో ఆదివారం నాడు వెలువడిన ఫలితాలు కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్‌ను నింపాయి. సరిగ్గా ఈ సమయంలోనే ఫలితాలు ఇంకా పూర్తిగా అధికారికంగా వెలువడక ముందే డిజిపి అంజనీ కుమార్, పిసిసి చీఫ్ రే వంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన ఇం టికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఇదికాస్త వివాదం అవడం, దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఎవరో ఫిర్యాదు చేయడంతో ఎన్నికల ప్రధాన కమిషనర్ వికాస్ రాజ్ దీ నిపై విచారించి ఎన్నికల కోడ్ అమల్లో వున్న సమయంలో డిజిపి అంజనీ కుమార్, పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డిని కలవడం నిబంధనలను ఉల్లంఘించడమేనని పేర్కొంటూ ఆయనను సస్పెండ్ చేశారు. ఉమ్మడి ఎపితో పాటు తెలంగాణ ఏర్పడిన తరువాత కూడా ఎన్నికల సమయంలో డిజిపి స్థాయి అధికారిని ఎన్నికల సంఘం సస్పెండ్ చే యడం ఇదే తొలిసారి. డిజిపి అంజనీ కుమార్‌ను ఎన్నికల సంఘం సస్పెండ్ చేయడంతో కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయనున్న కొత్త సర్కారు ప్రమాణ స్వీకారోత్సవ భద్ర తా ఏర్పాట్లను మరో ఉన్నతాధికారికి అప్పగించారు. కాగా ఎన్నికల సంఘం సస్పెండ్ చేసిన డిజిపి అంజనీ కుమార్‌పై సస్పెన్షన్ ఎత్తివేసే అధికారం కేంద్ర ఎన్నికల సం ఘానికి మాత్రమే వుందని ఉన్నతాధికారులు చెబుతున్నారు. 2009లో ఎస్ఎస్‌పి యాదవ్‌ను అ ప్పటి ఎన్నికల సంఘం కేవలం విధుల నుంచి తప్పించడంతో కొత్తగా ఏర్పాటైన వైఎస్ సర్కారు ఆయనను మళ్లి విధుల్లోకి తీసుకోవడంతో పాటు డిజిపిగా నియమించింది.

## కాంగ్రెస్ ప్రభంజనంపై బిఆర్ఎస్ తర్జనభర్జన

**హైదరాబాద్, డిసెంబర్ 3 , ప్రభాతవార్త :** రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభంజనం చోటు చేసుకోవడంపై బిఆర్ఎస్ తర్జన భర్జన చేస్తుంది. ఈసారి ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేలా స్థానాలు సాధించలేకపోయింది. కేవలం 39 స్థానాలకే పరిమితమైంది. టిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన వారిలో 80 మంది అభ్యర్థులు చిత్తుగా ఓడిపోయారు. కొందరు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు. అందులో మంత్రులు కూడా ఉన్నారు. ఓడిపోయిన వారిలో వనపర్తి నుంచి పోటి చేసిన జి నిరంజన్ రెడ్డి, మహబూబ్‌నగర్ నుంచి పోటి చేసిన శ్రీనివాస్ గౌడ్, నిర్మల్ నుంచి బరిలో ఉన్న ఇంద్రకరణ్ రెడ్డి, ఖమ్మం నుంచి పోటీ చేసిన పువ్వాడ అజయ్, ధర్మపురి నుంచి పోటి చేసిన కొప్పుల ఈశ్వర్, పాలకుర్తి నుంచి నిలిచిన ఎర్రబెల్లి దయాకరరావు ఉన్నారు. 2018 ఎన్నికల్లో 53 వేల ఓట్లతో గెలిచిన దయాకరరారు ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి చేతిలో ఓడిపోయారు. అదే విధంగా మంత్రి నిరంజన్ రెడ్డి గత ఎన్నికల్లో 51వేలతో గెలిచారు. ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థి టి మేఘారెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు.గతంలో 57 వేల ఓట్లతో గెలిచిన శ్రీనివాస్ రెడ్డి యెన్నం శ్రీనివాస్ రెడ్డి చేతిలో ఓడిపోయారు. గెలిచిన మంత్రులలో కేటిఆర్, హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ ఉన్నారు. గెలిచిన మంత్రులలో సబితాఇంద్రారెడ్డి గతంలో 9 వేల మెజారిటితో గెలువగా ఈ సారి 26 వేలకు పైగా ఓట్లతో గెలిచారు. అదే విధంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ గతంలో 30వేల మెజారిటితో గెల్వగా ఈ సారి 41 వేలకు పైగా మెజారిటీతో గెలిచారు.ఇతర మంత్రులకు మెజారిటీ బాగా తగ్గింది.




## గైక్వాడ్ నయా రికార్డ్!

**బెంగళూరు:** చిన్నస్వామి స్టేడియంలో ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టి20 మ్యాచ్‌లో టీమిండియా ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ రికార్డుసాధించాడు. ఈ సిరీస్‌లో అద్భుత ఫామ్‌లో దూసుకుపోతున్న రుతురాజ్ గైక్వాడ్ ఐదో టి20లో ఒక రికార్డును బ్రేక్‌చేసాడు. 12 బాల్స్ ఆడి పది పరుగులుచేసిన రుతురాజ్ టి20ల్లో ద్వైపాక్షిక సిరీస్‌లో ఆస్ట్రేలియా మీద అత్యధిక పరుగులుసాధించిన తొలిప్లేయర్‌గా రికార్డు సాధించాడు. సిరీస్‌లో ఐదుమ్యాచ్‌లు ఆడిన రుతురాజ్ గైక్వాడ్ మొత్తం 223 పరుగులుచేసాడు. కోహ్లీపేరిట ఉన్న రికార్డుకు రుతురాజ్ గైక్వాడ్ కేవలం ఎనిమిది పరుగుల దూరంలో నిలిచిపోయాడు. టి20లకు సంబంధించయి ఒకద్వైపాక్షిక సిరీస్‌లో అత్యధిక పరుగులుసాధించిన ఇండియన్ బానయటర్‌గా కోహ్లీ ఉన్నాడు. 2021లో ఇంగ్లండ్‌లోజరిగిన టి20 సిరీస్‌లో విరాట్‌కోహ్లీ 231 పరుగులుచేసాడు. ఆసీస్‌తో ఐదో టి20లో మరో 19 పరుగులుచేసుంటేరుతురాజ్ గైక్వాడ్ కోహ్లీ రికార్డును బ్రేక్‌చేసేవాడు. కానీ పదిపరుగులకే ఔఇట్ అఅయ్యాడు. ఈజాబితాలో 224 పరుగులతో కెఎల్‌రాహుల్ రెండో ప్లేస్‌లో ఉన్నాడు. చివరి టి20 మానయచ్‌లో టీమిండియా ఒకే మార్పుతో బరిలోకి దిగింది.మొదట బానయటింగ్‌చేసిన టీమిండియా 160 పరుగులుచేసి ఆసీస్‌కు 161 టార్గెట్ విధించింది.

# వరల్డ్‌కప్ ఓటమికి పిచ్‌కూడా కారణమే



## బిసిసిఐకి వివరణ ఇచ్చుకున్న ద్రవిడ్, రోహిత్

**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్ ఫైనల్‌లో టీమిండియా ఓటమి నేపథ్యంలో కెప్టెన్ రోహిత్‌శర్మ, హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ బిసిసిఐకి వివరణ ఇచ్చారు. ఇందులోభాగంగా ద్రవిడ్ అహనమదాబాద్ పిచ్ తయారుచేసిన విదానం తమ విజయాలను దెబ్బతీసినట్లు తెలిపారు. ఫైనల్‌లో పరాజయంతో రోహిత్‌సేనతోపాటు కోట్లాది అభిమానుల హృదయాలు ముక్కలయ్యాయి.లీగ్‌దశలో తొమ్మిదికి తొమ్మిది గెలిచి సెమీస్‌లోనూ సత్తాచాటిన భారతజట్టు తుదిపోరులోమాత్రం అంచనాలు అందుకోలేకపోయింది. నరేంద్రమోడీ స్టేడియం వేదికగా ఆస్ట్రేలియా చేతిలో ఓడి టైటిల్‌కు అడుగుదూరంలో నిలిచిపోయింది. సొంతగడ్డపై పుష్కర కాలం తర్వాత ట్రోఫీ గెలుస్తుందని ధీమాగా ఉన్న రోహిత్‌సేనకు షాకిచ్చిన ఆసీస్ ఆరోసారి విజేతగా నిలిచింది. ఈనేపథ్యంలో ఓటమిపై బిసిసిఐకి వివరణ ఇస్తూ ద్రావిడ్ పిచ్‌కూడా ఒక కారణమని తెలిపారు. బిసిసిఐ కార్యదర్శి జైషా, ఉపాధనయక్షుడు రాజీవ్‌శుక్లాత, కోశాదికారి రాజీవ్‌శేఖర్ తదితరులు పాల్గొన్న సమావేశంలో టీమిండియా వైఫల్యంపై ద్రవిడ్‌రోహిత్‌లు వివరణ ఇచ్చారు.

మోడీ స్టేడియంలో తయారయిన స్లోట్రాక్ తమ అవకాశాలను దెబ్బకొట్టిందని ద్రవిడ్‌చెప్పాడు. టీమ్ మేనేజ్‌మెంగట్ ఊహించినట్లుగా పిచ్‌నుంచి సహకారం లేదని, బంతి ఎకునకవగా టర్న్‌కాకపోవడం నష్టం తెచ్చిందన్నాడు. స్పిన్‌మాయాజాలంతో ఆసీస్‌ను తిప్పలు పెట్టాలన్న వ్యూహాలు ఫలించలేదన్నాడు. అందువల్లనే ఓటమికి కారణమని తెలిపారు.




## రిషబ్‌పంత్‌కు సిఎస్కే కెప్టెన్సీ?

**చెన్నై:** ఐపిఎల్ 2024 వేలానికి ముందు టీమిండియా మాజీ వికెట్‌కీపర్ దీప్‌దాస్‌గుప్తా సంచలన వ్యాఖ్యలుచేసాడు. ఐదుసార్లు ఛాంపియన్ అయిన చెన్నై సూపర్‌కింగ్స్ భవిష్యత్‌కెప్టెన్‌గా ఎవరూ అనుకోని పేరు చెప్పాడు. మహేంద్రసింగ్‌ధోని వారసుడు అయ్యే అవకాశం టీమిండియా స్టార్ కీపర్ బానయటర్ రిషబ్‌పంత్‌కు ఉందని అన్నాడు.కాదా వచ్చే ఐపిఎల్ ధోనికి చివరిసీజన్ అంటూ వార్తలు వస్తున్నాయి. 40 ఏళ్లవయసులో అనూహ్యరీతిలో చెన్నైకి ఐదోసారి ట్రోఫీ అందించిన ధోనీ రానున్న ఎడిషన్‌లో కూడా బరిలోకి దిగాడు. అయితే ఆతడు పూర్తిస్థాయి కెప్టెన్‌గా ఉంటాడా లేదంటే గతంలోలాగా రవీంద్రజడేజాకు అప్పగించినట్లే ఈసారి కూడా వేరే వాళ్లకు పగ్గాలు ఇస్తారా అనేది ఉత్కంఠగా మారింది. టీమిండియా ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్‌కు ఈ ఛాన్స్ రావచ్చన్న అంచనాలున్నాయి. అయితే దీప్‌దాస్ గుప్తా భిన్నంగా చెప్పాడు. ఐపిఎల్ 2025 నాటికి పంత్‌ను వాళ్లు జట్టులోకి తీసుకోవచ్చన్నాడు. ధోనీ పంత్‌లు అత్యంత సన్నిహిత మిత్రులు. ధోనీని పంత్ ఆరాధిస్తాడని, ఎంఎస్‌కు కూడా పంత్ అంటే ఇష్టమేనని ఇద్దరు గతంలో చాలాకాలం కలసి ఆడారని, ఇద్దరూ ఒకే ఆలోచనా విధానంతో ఉంటారన్నాడు. గెలవాలన్న ఏకైక దృక్పథంతో ఉంటారని అందుకే 2025 ఐపిఎల్‌నాటికి పంత్ సిఎస్కే కెప్టెన్ అయినా ఆశ్చర్యం లేదన్నాడు.



## వార్నర్‌కు ఘనవీడ్కోలు ఎందుకు?

### ప్రశ్నిలు సంధించిన మిచెల్‌జాన్సన్

**న్యూఢిల్లీ:** ఆసీస్ డాషింగ్ ఓపెనర్ డేవిడ్ వార్నర్‌కు ఘన వీడ్కోలు ఎందుకు అంటూ ఆజట్టు మాజీ పేసర్ మిచెల్ జాన్సన్ ప్రశ్నించాడు. ఆతడేమీ హీరోకాదని ఘనవీడ్కోలుప పొందేందుకు అతడు అర్హుడు కాదన్నాడు. సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్ అనంతరం సుదీర్ఘ ఫారానమట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు డేవిడ్ వార్నర్‌ప్రకటించాడు. పెర్త్‌వేదికగా తొలి టెస్ట్‌కు ఆసీస్ ఎంపికచేసిన 14 మంది జట్టులో వార్నర్‌కూడా ఉన్నాడు. ఈక్రమంలోనే వార్నర్‌నుదేనదశించి మిచెల్‌జానన్సన్ ఈ వ్యాఖ్యలుచేసాడు. బాల్ ట్యాంపరింగ్‌కు ప్రయత్నించి ఆసీస్ పరువుతీసిన వార్నర్‌కు ఘనవీడ్కోలుప ఎందుకని అన్నాడబు. ఆతడికివీడ్కోలు పలికేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా సిద్ధం అవుతోంది. టెస్ట్ క్రికెట్‌లో ఓపెనర్‌గా దారుణంగా విఫలం అవుతున్న ఆతడికిరిటైర్మెంట్ డేట్‌నుప్రకటించే ఛాన్స్ ఎందుకు ఇచ్చారని అన్నాడు. ఆసీస్ చరిత్రలో పెదనద కుంభకోణంలోనిలిచిన ఆటగాడిని హీరోగా వీడ్కోలు చెప్పడానికి ఎందుకు సిద్ధం అవుతున్నారని జాన్సన్ ప్రశ్నలు కుమ్మరించాడు. కాగా పెర్త్ జట్టులో ప్యాట్‌కమిన్స్, సానకట్ బోఎలాండ్, అలెకన్స కానయరీ, కామెరూన్‌గ్రీన్,జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లబుషేన్, నాథన్ లియోన్,మిచెల్ మార్ష్, లాన్స్‌మోరిస్, స్టీవ్‌సినమత్, మిచెల్‌స్టార్క్, డేవిడ్ వార్నర్‌లు ఉన్నారు

## సెలక్షన్ ప్యానెల్‌నుంచి 24 గంటల్లోనే తొలగింపు

### సల్మాన్‌భట్‌పై విరుచుకుపడ్డ నెటిజన్లు

**కరాచి:** పాకిస్తాన్ క్రికెట్‌లో మార్పులు తీసుకురావాలన్న నిర్ణయాన్ని 24 గంటల్లోపే పిసిబి వెనకినకతీసుకుంది. మాజీ దిగ్గజం సల్మాన్‌భట్‌ను సెలక్షన్‌ప్యానెల్‌లోకి తీసుకుంటున్నట్లు పాక్‌నయా చీఫ్‌సెలక్టర్ వాహబ్ రియాజ్‌ప్రకటించిన కొన్ని గంటలకే ఉపసంహరించుకున్నాడు. బట్‌పై గతంలో మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు వచానచయి. దీనితో ఆతనిపై కొంతకాలం నిషేధం కూడా పడింది. ఇలాంటిప్లేయర్‌ను సెలక్షన్‌ప్యానెల్‌లోకి ఎలా తీసుకుంటారని నెటిజన్లు నిప్పులు చెరిగారు.దీనితోబట్‌ను ప్యానెల్ నుంచి తొలగించినట్లు రియాజ్ చెప్పాడు. ఆతనిస్థానంలో ఆసద్‌షఫీఖ్‌ను తీసుకున్నట్లు వెల్లడించాడు. బట్‌ను ప్యానెల్‌లోకి తీసుకోవడం వెనుక ఎవరి ఒత్తిడి లేదని చెప్పినరియాజ్ నాపై ఏంఒత్తిడిలేదు. భారత్‌లోకూడా మహనమద్ అజారుద్దీన్, అజయ్‌జడేజా వంటివాళ్లుకూడా పదవుల్లో ఉన్నాడు. అజహార్ క్రికెట్ ఆసోసియేషన్ అధ్యక్షుడుగాపనిచేసాడు. జడేజా తాజాగా వరల్డ్‌కప్‌లో ఆఫ్ఘన్‌కన్సలెనంట్‌గా ఉన్నాడని గుర్తుచేసాడు.



## మాలీగ్‌లో ఒక్కసారైనా కోహ్లీని ఆడిస్తా

### దక్షిణాఫ్రికాలీగ్ అంబాసిడర్ ఎబి డివిలియర్స్

**బెంగళూరు:** పొట్టిఫార్మాట్‌లోను, లీగ్‌ల్లోను మంచి ఫలితాలతో నిలిచే కోహ్లీ తమ లీగ్‌లలో కూడా ఆడాలని పలు దేశాలు కోరుకుంటాయి. కోహ్లీ మంచి మిత్రుడు దక్షిణాఫ్రికా లెజెండ్ ఎబిడివిలియర్స్‌కూడా ఇదేవిషయమై స్పందించాడు. తాజాగా ఆతడిని దక్షిణాఫ్రికా టి20 లీగ్ అంబాసిడర్‌గా నియమించారు. ఈ లీగ్‌లో కోహ్లీని ఆడించడంకోసం కచ్చితంగా ప్రయత్నిస్తానని చెప్పాడు. కచ్చితంగా కోహ్లీని ఆడించాలి, తన అంతర్జాతీయ కెరీర్ ఐపోగానే ఇక్కడకు ఎలాగైనా తీసుకువచ్చేందుకు కృషిచేస్తా. దక్షిణాఫ్రికా టి20 లీగ్‌లో ఒక్కసీజన్ ఆడినా చాలు ఆఫీలింగ్ చాలా అద్భుతంగా ఉంటుందని డివిలియర్స్ అన్నాడు. వీళ్లిద్దరూ కూడా ఐపిఎల్‌లో చాలాకాలం ఆర్సీబీకి ఆడారు. ఐపిఎల్‌లో అత్యధిక భాగస్వామ్యం తెచ్చిన జోడీగా వీరిద్దరూ ఉన్నారు. 2016లో గుజరాత్ లయన్స్‌పై ఏకంగా 229 పరుగులు సాధించారు. అంతేకాకుండా డివిలియర్స్ మాట్లాడుతూ ఆర్సీబీతోనే నా మనసంతా ఉంటుందని, అక్కడ కోచింగ్ పదవి వస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పాడు. ఆ టీమ్‌తో నేను చాలాకాలం ఆడానని, బెంగళూరు ఫానయన్స్‌తో నాకు చాలా మంచి బంధం ఉందని, ఇంతకాలం వాళ్లు అందించిన ప్రేమాభిమానాలుమరిచిపోలేనని,ఏ గ్యారంటీ ఇవ్వలేనని, ఆర్సీబీ కలర్స్‌లో మళ్లీ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉంటానని డివిలియర్స్ చెప్పాడు.

# ఎఫ్‌డిల ఉపసంహారణలో నష్టాలు తెలిస్తే షాక్..

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** కష్టపడి సంపాదించిన సొమ్ముకు నమ్మకమైన రాబడి కోసం అందరూ ఎఫ్‌డిలను మంచి ఎంపికగా చూస్తారు. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయంలో అందరినీ వేధించే ఒకే సమస్య ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తే అవసరం వచ్చినప్పుడు సొమ్ము చేతిలో ఉండదని చాలా మంది భావిస్తారు. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్లలో




వచ్చే కొన్ని లాభాలు చాలా మందికి తెలియదు. ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఉపయోగించుకుని వ్యక్తిగత రుణాన్ని పొందవచ్చు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను వేగంగా ప్రాసెస్ చేయడం వల్ల అత్యవసర సమయాల్లో చాలా బాగా ఉపయోగపడుతుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయడం అనేది ఎక్కువ సమయం తీసుకునే ప్రక్రియ. ముఖ్యంగా అనుబంధిత జరిమానాలు కాకుండా, వ్యక్తిగత రుణాలు తక్షణఎమే ఆమోదిస్తారు. ఈ తక్షణ చర్య అత్యవసరమైన వైద్య ఖర్చులు లేదా ఆకస్మిక ఆర్థిక అవసరాలు వంటి అత్యవసర ఆర్థిక పరిస్థితులలో ప్రయోజనకరంగా ఉంటుంది. ఇక్కడ సమయ సున్నితత్వం కీలకం. ముఖ్యంగా ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను విచ్ఛిన్నంచేయడం అనేది ప్రస్తుత పెట్టుబడులపై ప్రభావం చూపుతుంది. ఇది జరిమానాలు, వడ్డీ నష్టానికి దారితీయవచ్చు. దీనికి విరుద్ధంగా వ్యక్తిగతరుణాలు నిర్దిష్ట అవసరాల కోసం తీసుకున్న నిధులను ఉపయోగించుకుంటూ వ్యక్తులు తమ పెట్టుబడులను కొనసాగించేలా చేస్తాయి. వ్యక్తిగత రుణాలకు సంబంధించిన అసురక్షిత స్వభావం వాటిని వేరుచేస్తుంది. పొదుపు భద్రతలేకుండా డిపాజిట్‌ను ఆర్థిక వనరుగా మార్చే స్థిర డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయకూడదని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే వ్యక్తిగత రుణాలకు తాకట్టు అవసరం లేదు. వారి ఫిక్స్‌డ్ డిపాజిట్‌తో అనుబంధించబడిన ప్రయోజనాలను ప్రమాదంలో పడకుండా ఉండాలనుకునే వ్యక్తులకు ఈఅంశం ప్రత్యేకంగా ప్రయోజనకంగా ఉంటుంది. వ్యక్తిగత రుణాలు పొందడం వల్ల విలువైన ద్రవ్య ఆస్తులు తాకట్టు పెట్టే అవకాశం ఉండదు. అలాగే అరువు తీసుకున్న నిధులను, ఆస్తులను ప్రమాదంలో పడకుండా వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగించవచ్చు. ఫండ్‌లకు త్వరితగతిన యాక్సెస్, ఆర్థిక సౌలభ్యం అవసరమయ్యే అత్యవసర పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడు వ్యక్తిగత రుణం మరింత సరైన ఎంపికగా ఉంటుంది. కానీ ప్రతి వ్యక్తికి సంబంధించిన పరిస్థితి ప్రత్యేకంగా ఉంటుందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అత్యవసర వివరాలను జాగ్రత్తగా పరిశీలించడం అవసరం. వ్యక్తిగత రుణాలకు సంబంధించిషరతులు, వడ్డీరేట్లు, అదనపు ఖర్చులను సరిపోల్చడం, ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను రద్దు చేయడం ద్వారా విద్యావంతులైన ఎంపిక చేయడం సాధ్యపడుతుంది. ప్రత్యామ్నాయ ఎంపికలు వ్యక్తికి సంబంధించిన ఆర్థిక పరిస్థితులకు సరిగ్గా సరిపోతుందని నిర్ధారించుకోవడానికి ప్రస్తుత ఆర్థికబాధ్యతలు, క్రెడిట్ యోగ్యత, దీర్ఘకాలిక ఆర్థిక ఆకాంక్షలతో సహా అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. వ్యక్తిగత రుణం తీసుకోవాలా లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్‌ను విచ్ఛిన్నం చేయాలా అనే దానిపై అత్యవసర నిర్ణయాలు తీసుకునేటప్పుడు అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలి.

## ఎల్ఐసి నుంచి 'జీవన్ ఉత్సవ్'

**న్యూఢిల్లీ, డిసెంబరు 3:** దేశంలోని ప్రభుత్వ ఇన్సూరెన్స్ దిగ్గజం పెట్టుబడిదారుల అవసరాలకు అనుగుణంగా అనేక ఉత్పత్తులను లాంచ్ చేస్తోంది. ఇందులో భాగంగా కొత్తగా జీవన్ ఉత్సవ్ పేరుతో మరో పథకాన్ని ప్రవేశపెట్టింది. జీవన్ ఉత్సవ్ అనేది కొత్త నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్ మనీ బ్యాంక్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రొడక్ట్. ఇది పెట్టుబడిదారులకు 10 శాతం హామీతో ఆదాయ ప్రయోజనాలను అందిస్తుంది. పాలసీ కింద కనీస హామీ మొత్తం రూ.5 లక్షలుగా ఉంది. 5-16 యేళ్ల వరకు ప్రీమియం చెల్లించేందుకు వీలు ఉంటుంది. దీనికి కొనుగోలు చేసేందుకు కనీస వయస్సు 8యేళ్లు ఉండగా, గరిష్ట వయస్సు 65 యేళ్లని ఎల్ఐసి ప్రకటించింది. రెగ్యులర్ ఇన్‌కమ్ కింద పాలసీ 11వ యేడాది పాలసీ బేసిక్ సమ్ అస్యూర్డ్ కింద పాలసీ పూనేగా నేరుగా 10శాతం పెట్టుబడిదారులకు చెల్లించబడుతుంది. ఒకవేళ 10 యేళ్ల కాలాన్ని పెట్టుబడి కోసం ఎంచుకున్నట్లయితే పాలసీ 13వ యేటా ఈ మొత్తం చెల్లించబడుతుంది. అలాగే ఫ్లెక్సీ ఇన్‌కమ్ ప్లాన్ కింద నమోదైతే, పాలసీ ముగింపు




సమయంలో 10శాతం బేసిక్ సమ్ అస్యూర్డ్ మొత్తాన్ని పాలసీదారులు పొందుతారు. మీరు ఈ చెల్లింపులను వాయిదా వేయడానికి, సేకరించిన బ్యాలెన్స్‌పై వడ్డీని పొందేందుకు సౌలభ్యాన్ని కలిగి ఉంటారు. ఎల్ఐసి వాయిదాపడిన ప్రయోజనాలపై యేడాదికి 5.5శాతం చొప్పున వడ్డీని చెల్లిస్తుంది. మీరు పాలసీ సంవత్సరంలో ఒకసారి వడ్డీతో సహా సేకరించిన ప్రయోజనాలలో 75శాతం వరకు ఉపసంహరించుకోవాలని రాతపూర్వక అభ్యర్థన చేయవచ్చు. మిగిలిన మొత్తం సంవత్సరానికి 5.5శాతం వడ్డీని పొందుతూనే ఉంటుంది. అలాగే మరణం విషయంలో పాలసీదారులపై ఆధారపడిన వ్యక్తులు పాలసీ డాక్యుమెంట్‌లలో పేర్కొన్న డెత్ బెనిఫిట్‌ను అందుకుంటారు. ప్రీమియం చెల్లింపు వ్యవధిలో ప్రతి పాలసీ సంవత్సరం చివరిలో ప్రతి వెయ్యి ప్రాథమిక హామీ మొత్తంపై రూ.40 చొప్పున ఎల్ఐసి గ్యారంటీ జోడింపులను క్రెడిట్ చేస్తుంది.

## వాణిజ్యం

## చిల్డ్రన్ ఫండ్స్‌తో లాభాలెక్కువే!

**ముంబై, డిసెంబరు 3:** ప్రతి ఒక్కరూ పిల్లల భవిష్యత్తును భద్రపరచడం కోసం తగిన ఆర్థిక ఉత్పత్తుల కోసం వెతుకుతూ ఉంటారు. అయితే ఆర్థికంగా ప్రత్యేకంగా వారిని లక్ష్యంగా చేసుకునే మ్యూచువల్ ఫండ్‌ల గురించి ఎవరూ పట్టించుకోరు. మ్యూచువల్ ఫండ్స్‌లోని ఓ ప్రత్యేక వర్గం పిల్లల ఆర్థిక అవసరాలకు అనుగుణంగా పరిష్కార ఆధారిత పథకాల కింద వర్గీకరించారు. చిల్డ్రన్ ఫండ్‌లు ఎక్కువగా హైబ్రిడ్ ఫండ్స్‌గా నిర్వహిస్తూ ఉంటారు. ఇక్కడ ఫండ్ మేనేజర్ ఈక్విటీలో ఎక్కువ భాగాన్ని ఉంచుతారు. అలాగే ఈక్విటీ-సంబంధిత సెక్యూరిటీలు మిగిలిన రుణ పెట్టుబడులు పెడతారు. అయితే లాక్-ఇన్ పీరియడ్ మధ్యలో ఏదైనా ఆర్థిక ఒత్తిడి ఎదురైనప్పుడు ఫండ్‌ను రీడీమ్ చేయకుండా తల్లిదండ్రులను నిరుత్సాహపరుస్తుంది. మార్కెట్ అస్థిరత సంభవించినప్పుడు ఎమోషనల్ కోషెంట్ పెట్టుబడిదారులను రీడీమ్ చేయకుండా నిరోధిస్తుంది. ఈ నిధులను దీర్ఘకాలిక పెట్టుబడులుగా వీక్షించేలా వారిని ప్రోత్సహిస్తుంది. చిల్డ్రన్ ఫండ్‌కి కనీసం ఐదేళ్ల లాక్-ఇన్ పీరియడ్ ఉంటుంది. పిల్లవాడుపెరిగే వరకూ దీనికి కొంత సమయం వరకు పొడిగించవచ్చు. ఇది ఐదు సంవత్సరాల నుంచి ప్రారంభమయ్యే ఫ్లెక్సిబుల్ లాక్-ఇన్ పీరియడ్‌కు వెళ్లడం ద్వారా సమర్పణను అనుకూలీకరించే అవకాశాన్ని తల్లిదండ్రులకు అందిస్తుంది. ఇది దీర్ఘకాలిక పెట్టుబడి, మ్యూచువల్ ఫండ్‌ను మునుపటి తేదీలో రీడీమ్ చేయలేము. కొంతవరకు ఇది మార్కెట్‌అస్థిరత నుంచి రక్షిస్తుంది. డెట్,ఈక్విటీ రెండింటికీ నిధుల కేటాయింపు సమతుల్య మిశ్రమాన్ని అందిస్తుంది. తగ్గిననష్టాలతోపాటు అధిక రాబడి సంభావ్యతనుఅందిస్తుంది. అలాగే రిటర్న్ ప్రకారం వెళితే కేటగిరీకి చెందిన కొన్ని మ్యూచువల్ ఫండ్‌లు ఐదేళ్ల వ్యవధిలో వార్షిక ప్రాతిపదికన 16.66శాతం వరకు వార్షికరాబడిని అందించాయి. చైల్డ్ ఫండ్‌ల పనితీరు ఒకటి మినహా, ఇతర డైవర్సిఫైడ్‌ఫండ్‌లకు అనుగుణంగా లేదు. బెంచ్‌మార్క్‌లు, విభిన్నమైన సహచరులకు సంబంధించి అవి తక్కువ పనితీరు కనబరిచాయి. పెట్టుబడిదారులు ఉద్వేగభరితంగా లేకుంటే, వారి పెట్టుబడి చర్యలతో సహనం కలిగి ఉంటే వారు ప్యూర్ ఈక్విటీ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టడాన్ని పరిగణించాలి. అక్కడ ఏదైనా ప్రతికూలత ఎదురైనప్పుడు వారెంట్ ఉంటే బయటకు వెళ్లే అవకాశం ఉంటుంది. మొత్తం రిస్క్‌లను నిర్వహించడానికి తల్లిదండ్రుల స్థాయిలో ఆస్తి కేటాయింపును గుర్తుంచుకోవాలి.

## రిక్రూట్‌మెంట్‌లో రూటు మార్చిన టెక్ కంపెనీలు


**ముంబై, డిసెంబరు 3:** చాలా కాలంగా దేశంలోని ఐటి రంగంలో పెను మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ రంగంలో వస్తున్న యువత సంఖ్యకు వాస్తవంగా ఉన్న ఉద్యోగ అవకాశాలకు మధ్య వ్యత్యాసం భారీగా పెరిగిపోయింది. పైగా కంపెనీలు నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేసి నెలలు గడుస్తోంది. దేశంలోని అనేక టెక్ కంపెనీలు ప్రస్తుతం ఆదాయాలు తగ్గడంతో ఖర్చులను తగ్గించడాన్ని టార్గెట్ చేసుకున్నాయి. ఈ క్రమంలో ఐటి రంగం పూర్తి సమయం ఉద్యోగులకు బదులుగా ఎక్కువ మంది అప్రెంటీస్‌లను నియమించుకునే దిశగా కదులుతున్నట్లు అప్రెంటిస్‌ల సంఖ్య వార్షికంగా 250 శాతానికి పైగా పెరిగినట్లు తాజా నివేదిక వెల్లడించింది. ఐటి/ఐటిఇఎస్ పరిశ్రమల్లోని దాదాపు 79శాతం మంది యజమానులు రాబోయే నెలల్లో అప్రెంటిస్‌లను తీసుకోవడంలో పెరుగుదలను అంచనా వేస్తున్నారు. ప్రతిభావంతులైన పూల్‌ను సృష్టించడానికి, సిబ్బంది విధేయతను పెంపొందించడంలో భాగంగా అప్రెంటిస్‌షిప్ ఎంగేజ్‌మెంట్‌కు టెక్ కంపెనీలు ప్రాధాన్యత ఇస్తున్నాయి. గత సంవత్సరకాలంలో ఈ ట్రెండ్




మెట్రో, టైర్-2 నగరాల్లో ఈ నియామకాలు గణనీయంగా పెరిగాయి. బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో సైతం ఇదే జోరు కొనసాగుతోంది. ఈ కంపెనీలు అప్రెంటిస్ పూర్తైన వారిలో 75శాతం మందిని పూర్తిస్థాయి ఉద్యోగులుగా మార్చాయి. 2023లో కోయంబత్తూర్, హైదరాబాద్, పుణె వంటి నగరాలు అప్రెంటిస్ నియామకానికి మార్గం సుగమం చేశాయి. టైర్-2 నగరంగా ఉన్న కోయంబత్తూర్ అంతటా అప్రెంటిస్‌షిప్ అడాప్షన్ పెరగడం చాలా ప్రోత్సాహకరంగా ఉంది. బెంగళూరు, చెన్నై, ఢిల్లీ ఎన్‌సిఆర్, ముంబై, అహ్మదాబాద్ వంటి ఇతర మెట్రోలు అప్రెంటీస్ నియామకంలో గణనీయమైన పెరుగుదలను చూస్తున్నాయి. రాష్ట్రాపరంగా, గుజరాత్, మహారాష్ట్ర, హర్యానా, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ అప్రెంటిస్‌షిప్ ఎంగేజ్‌మెంట్ చార్ట్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం అప్రెంటిస్‌లుగా ఉన్న 9 లక్షల మందికిపైగా యువత 23-26 యేళ్ల మధ్య వయస్కులే. వీరికి కంపెనీలు రూ.11 నుంచి రూ.75 వేల వరకు చెల్లిస్తున్నాయి.

## భరోసా ఇస్తున్న 'పిఎల్ఐ'

**ముంబై, డిసెంబరు 3:** బీమా అనేది ప్రస్తుత రోజుల్లో అందరికీ తప్పనిసరైంది. భారతదేశంలో బీమా అంటే అందరికీ గుర్తొచ్చేది ఎల్ఐసి. అయితే పోస్టాఫీసు పథకాల్లో కూడా జీవితబీమాపథకాల్లో కూడా జీవిత జీమా సౌకర్యం ఉంది. ఇది పురాతన జీవిత బీమా పథకం అయినప్పటికీ చాలా మందికి దీని గురించి తెలియదు. ఈ పథకాన్ని పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ (పిఎల్ఐ) అంటారు. ఇది బ్రిటిష్ కాలంలో 1884 ఫిబ్రవరి 1న ప్రారంభించారు. ఈ పథకం కింద ఆరు పథకాలు అమలుచేయబడతాయి. వాటిలో ఒకటి హూల్ లైఫ్ అస్సూరెన్స్-సురక్ష. ఈ పథకంలో రూ.50లక్షల వరకు హామీ ఇవ్వబడింది. 19 యేళ్ల నుంచి 55సంవత్సరం మధ్య వయస్సు గల ఎవరైనా హూల్‌లైఫ్ అస్యూరెన్స్-సురక్షా పాలసీని కొనుగోలు చేయవచ్చు. ఈ పథకం కింద పాలసీదారు బోనస్‌తో పాటు కనిష్టంగా రూ.20వేలు, గరిష్టంగా రూ.50 లక్షల హామీ మొత్తాన్ని పొందుతారు. ఒకవేళ పాలసీదారు మరణిస్తే, ఆ మొత్తం అతని వారసుడికి లేదా నామినీకి చేరుతుంది. నాలుగు సంవత్సరాల పాటు పాలసీని నిరంతరాయంగా అమలు చేసిన తర్వాత, పాలసీదారు దానిపై రుణం తీసుకునే వెసులుబాటు కూడా ఉంటుంది. మీరు ఎక్కువ కాలం పాలసీని అమలు చేయలేకపోతే 3 సంవత్సరాల తర్వాత మీరు దానిని సరెండర్ చేయవచ్చు. ఐదు సంవత్సరాల లోపు



సరెండర్ చేస్తే దానిపై బోనస్ ప్రయోజనం పొందలేరు. 5 సంవత్సరాల తర్వాత సరెండర్ చేసినప్పుడు, హామీ ఇవ్వబడిన మొత్తంపై దామాషా బోనస్ చెల్లించబడుతుంది. పిఎల్ఐ పాలసీదారునికి పన్ను మినహాయింపు కూడా లభిస్తుంది. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో చెల్లించిన ప్రీమాయం ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సి కింద మినహాయింపుగా పొందవచ్చు. ఈ ప్లాన్‌లో ప్రీమియం చెల్లింపు కోసం మీకు నెలవారీ, త్రైమాసిక, అర్ధ-వార్షిక, వార్షిక ఎంపిక ఇస్తారు. మీరు మీ సౌలభ్యం ప్రకారం ఎంపికను ఎంచుకోవచ్చు. మీరు ఈ పాలసీని 59 సంవత్సరాల వయస్సు వరకు ఎండోమెంట్‌అష్యూరెన్స్‌పాలసీగా మార్చవచ్చు. అయితే మార్పిడి తేదీ చెల్లింపు చివరి తేదీ లేదా మెచ్యూరిటీ తేదీ నుంచి ఒక సంవత్సరం లోపు ఉండకూడదు. మీరు దేశంలోని ఏ ప్రాంతానికైనా పాలసీని బదిలీ చేసుకోవచ్చు. గతంలో ప్రభుత్వ,సెమీ-ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఈ పాలసీ ప్రయోజనాన్ని పొందేవారు. కానీ 2017తర్వాత వైద్యులు, ఇంజినీర్లు, లాయర్లు, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్‌లు, చార్టర్డ అకౌంటెంట్‌లు, ఆర్కిటెక్ట్‌లు, బ్యాంకర్లు, ఉద్యోగులు మొదలైన వారు కూడా అన్ని ప్రయోజనాలను పొందవచ్చు. పిఎల్ఐ కింద అమలవుతున్న బీమా పాలసీలు. మీరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకుంటే పోస్టల్ వెబ్‌సైట్‌లో కొనుగోలు చేయవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14